# 2. ధన్యుడు

**పాఠ్య సందర్భం**

హిరణ్యకుడు అనే మూషికరాజు, చిత్రగ్రీవుడు అనే పావురాల రాజుకు స్నేహితుడు. హిరణ్యకుడు ఒకసారి వలలో చిక్కుకున్న చిత్రగ్రీవుడినీ, అతడి అనుచరులయిన పావురాలనూ వల కొరికి రక్షించాడు. అలా రక్షించడాన్ని "లఘువతనకుడు" అనే కాకి చూచింది. ఎంతో నచ్చచెప్పి లఘుపతనకుడు హిరణ్యకుడితో స్నేహం చేశాడు. కొంత కాలానికి లఘుపతనకుడు తనకు ఆ అరణ్యంలో తిండి దొరకడం లేదనీ, దండకారణ్యంలో కర్పూరగౌరం అనే సరస్సులో తన స్నేహితుడు మంథరుడు అనే కూర్మరాజు (తాబేలు) ఉన్నాడనీ, అతడు తనకు చేపలు వగైరా ఆహారం ఇస్తాడనీ లఘుపతనకుడు హిరణ్యకుడు మంథరుడి దగ్గరకు వెళ్ళారు. మంథరుడు వారికి ఆతిథ్యమిచ్చాడు. లఘుపతనకుడు హిరణ్యకుని (ఎలుకను) గౌరవించుమని మంథరుడికి చెప్పాడు. అప్పుడు మంథరుడు, హిరణ్యకుడు నిర్జన వనంలో నివసించడానికి గల కారణాన్ని అడిగాడు. హిరణ్యకుడు మంథరునకు తన వనవాస వృత్తాంతాన్ని చెప్పడంతో మన పాఠం మొదలయ్యింది.

**ఉద్దేశం**

మంచి స్నేహితులను కలిస్తే, ఆ కలయిక మన జీవితాన్ని ఒక చక్కని దారివైపునకు తిప్పుతుంది. అందుకే ఎప్పుడూ మంచి స్నేహితులను కలిగియుండాలని మన పెద్దవాళ్లు మనకు చెపుతారు. మంచి స్నేహితులతో సాంగత్యం మనకు మేలు చేస్తుందనీ, సత్పురుషులతో కలయిక ఎప్పటికీ మంచిది అనీ చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

**పాఠ్యభాగ వివరాలు**

ఈ పాఠ్యాంశం కథా ప్రక్రియకు చెందింది. సంస్కృత భాషలో విష్ణుశర్మ రచించిన "పంచతంత్రం" ప్రపంచ ప్రసిద్ధి పొందింది. దాన్ని అనుసరించి అనేక గ్రంథాలు వచ్చాయి. వాటిలో లక్ష్మీనారాయణ పండితుడు రచించిన "హితోపదేశం" ఒకటి.

'హితోపదేశం' ఆధారంగా చిన్నయసూరి నీతిచంద్రికను తెలుగులో రచించాడు. నీతిచంద్రిక గ్రాంథిక వచనంలో రచింపబడింది.

ఈ నీతిచంద్రికలో పశువులు, పక్షులు మొదలయిన జంతువులే పాత్రలుగా ఉండి, నీతిని బోధించే కథలు ఉన్నాయి. ప్రస్తుత పాఠ్యాంశం 'నీతిచంద్రిక'లోని 'మిత్రలాభం' నుండి గ్రహింపబడింది.

**పదాలు - అర్థాలు**

| | | |
|---|---|---|
| పెక్కండ్రు | = | చాలామంది |
| వాసము | = | నివాసం |
| పరివ్రాజకుడు | = | సన్యాసి |
| చిలుక కొయ్య | = | బుట్టలు, సంచులు తగిలించుకోవడానికి గోడకు బిగించిన చిన్న కొయ్య ముక్క |
| సద్దు | = | శబ్దము |
| భక్షించు | = | తిను |
| గిలుకకఱ్ఱ | = | గిలక తగిలించి, కదిలించినప్పుడల్లా శబ్దం వచ్చే కఱ్ఱ |
| ఉపద్రవము | = | ప్రమాదం |
| పొడవు | = | ఎత్తు |
| నిమిత్తము | = | కారణము |
| తడవులబట్టి | = | చాలా కాలము నుండి |
| లాగ | = | కన్నము |
| తావు | = | స్థానము |
| చిరకాల + ఉప + ఆర్జితము | = | చాలా కాలము నుండి సంపాదించిన |
| సత్త్వ + ఉత్సాహములు | = | బలం, ఉత్సాహం |
| నానాడు | = | రోజురోజుకి |
| కృశించి | = | చిక్కిపోయి |

| | | |
|---|---|---|
| నిధానము | = | పాతర |
| మూషికము | = | ఎలుక |
| తొంటి | = | పూర్వపు |
| జవసత్త్వములు | = | వేగం, బలం |
| ఉడిగి | = | నశించి |
| సామ్యమును | = | పోలికను |
| అర్థపరిశీనునకు | = | ధనం లేని వాడికి |
| ఖేదము | = | దుఃఖం |
| నిదాఘనదీ పూరములు | = | వేసవి కాలములో నదిలోని నీటిలాగా |
| మేధాసంపత్తి | = | తెలివితేటలనే సంపద |
| లాతివాడు | = | ఇతరుడు |
| విరహితుడు | = | లేనివాడు |
| శూన్యము | = | ఖాళీ |
| దారిద్ర్యము | = | పేదరికం |
| ఆపాతయాతనావహము | = | పడిపోయేదాకా కష్టపెట్టేది |
| యావత్ + జీవము | = | బ్రతికినంతకాలం |
| వేదనాకరము | = | బాధ కలిగించేది |
| వచోధోరణి | = | మాటతీరు |
| తొంటివాడు | = | ప్రథముడు |
| ధనమును + పాసిన | = | డబ్బు పోయిన |
| లాతివాడు | = | పరాయివాడు |
| ఖిన్నుడు | = | దుఃఖించేవాడు |
| చెప్పికోలు | = | చెప్పడం |
| అర్థనాశము | = | డబ్బుపోవడం |
| మనస్తాపము | = | మనస్సులో బాధ |
| దుశ్చరితము | = | చెడు శీలం |
| వంచనము | = | మోసం |
| పరాభవము | = | అవమానం |
| ప్రకాశింపజేయ దగదు | = | వెల్లడి చేయగూడదు |
| దైవానుకూల్యము | = | దేవుడి అనుకూలత |
| పౌరుషము | = | పురుష ప్రయత్నం |
| మానవంతుడు | = | పరువు గలవాడు |
| కుసుమస్తబకము | = | పూలగుత్తి |
| మూర్ధము | = | శిరస్సుపైన |
| సమసిపోవు | = | నశించిపోవు |
| యాచన | = | బిచ్చమెత్తడం |
| గర్హితము | = | నిందింపదగినది |
| ముక్కడి | = | నీచుడు |
| తొఅగుట | = | తొలగిపోవడం |
| అనృతము | = | అబద్ధం |
| తిరియుట | = | బిచ్చమెత్తుట |
| పెట్టుపోతలు | = | ఆహారం పెట్టడం, నీరు ఇవ్వడం |
| ఉనికి | = | స్థానం |
| నింద్యము | = | హీనమైనది |

| | | |
|---|---|---|
| లోభము త్రిప్పులు | = | అధిక కాంక్షలు |
| అర్థసంగ్రహము | = | డబ్బు సంపాదించడం |
| మోహము | = | వలపు |
| ఉత్పాదించు | = | పుట్టించు |
| జ్వలనము | = | మంట |
| స్వాశ్రయము | = | తనపై తానే ఆధారపడటం |
| పాత కాపు | = | ఎంతో కాలం నుండి ఉన్నవాడు |
| చింతించు | = | ఆలోచించు |
| తత్వర్జనము | = | దాన్ని విడవడం |
| దిగనాడు | = | వదిలిపెట్టు |
| ఉదరము | = | పొట్ట |
| ప్రాప్తలాభము | = | లభించింది |
| సుఖి | = | సుఖపడేవాడు |
| తత్తత్ కర్మాను రూపము | = | వారి వారి కర్మలకు అనుగుణం |
| దేహి | = | శరీరం గల |
| ప్రయాసపాటు | = | ప్రయత్నం చేయి |
| నిరర్థకము | = | నిరుపయోగం |
| త్రావు | = | స్థానం |
| కాణాచి | = | నిలయము |
| చెడగరపు బోడకట్టెమోదులు | = | క్రూరమైనగట్టి కర్ర దెబ్బలు |
| విజన | = | జనం లేని |
| శిలాంతరాళము | = | రాతిలోపల |
| నిర్జనవనము | = | జనం లేని అడవి |
| పడియనీరు | = | కుంటలో నీరు |
| సత్సంగతి | = | మంచి వారి స్నేహం |
| అమృతతుల్యము | = | అమృతంతో సమానం |
| కవ్యామృతరసపానము | = | కావ్యం అనే అమృతాన్ని తాగడం |
| సజ్జనసంగతి | = | మంచి వారి స్నేహం |

**ఆలోచించండి - చెప్పండి**

1. ఎక్కడి ఎలుక? ఎక్కడి చిలుకకొయ్య? అనడంలో అంతరార్థం ఏమై ఉంటుంది?

జ. "ఎక్కడి ఎలుక?" అంటే, ఎలుక ఎక్కడో భూమిలో కన్నం లోపల దాగి ఉంటుంది. "ఎక్కడి చిలుక కొయ్య?" అంటే, చిలుక కొయ్య ఎంతో ఎత్తుగా గోడకు బిగించి ఉంటుంది.

భూమిలో ఎక్కడో ఉన్న ఎలుకకు, ఎత్తుగా గోడ మీద ఉన్న చిలుక కొయ్య మీదికి ఎగురగల బలం ఉండదు అని దాని అంతరార్థం.

2. "ధనము సర్వశ్రేయములకు నిదానము" మీ అభిప్రాయం చెప్పండి.

జ. ధనం అన్ని శుభాలకు మూలం. అనగా డబ్బులు ఉంటేనే, దానివల్ల అన్ని మేళ్లూ సంభవిస్తాయి. ధనం ఉంటే వ్యాపారం చేయవచ్చు. విద్య చదువుకోవచ్చు. ఉద్యోగం పొందవచ్చు. పెట్టుబడులు పెట్టి లాభాలు సంపాదించవచ్చు. పిల్లలను బాగా పెంచవచ్చు. వ్యవసాయం లాభసాటిగా చేయవచ్చు. అందుకే "ధనమూలం ఇదం జగత్" అంటారు.

2. "దారిద్ర్యము సర్వశూన్యము" అనే మాటను బట్టి మీకేమి అర్థమయ్యింది?

ఆ మాటలు విని, "ఎలుక ఏమిటి? చిలుక కొయ్య మీదికి ఎగరడం ఏమిటి? ఇంత చిన్న జంతువు అంత ఎత్తు ఎగరడానికి దానికి బలం ఎక్కడి నుండి వచ్చింది? దీని వెనుక ఏదో కారణం తప్పక ఉండి ఉంటుంది" అని వీణాకర్ణుడు అన్నాడు.

అప్పుడు "ఆ ఎలుక చాలాకాలం నుండి ఈ కన్నంలో ఉంటోంది. దీనికి కారణం తెలియదు. ఈ కన్నం త్రవ్వి చూస్తాను" అని చూడాకర్ణుడు వీణాకర్ణునితో చెప్పాడు.

**వ్యక్తీకరణ – సృజనాత్మకత**

**క్రింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.**

1. "సంసార విషవృక్షమునకు రెండు ఫలము లమృతతుల్యములు". పాఠాన్ని ఆధారంగా చేసుకొని దీని గురించి వివరించండి.

జ. "సంసార విషవృక్షమునకు రెండు ఫలములు అమృత తుల్యములు" అనగా సంసారం అనేది విషవృక్షం లాంటిది. దానికి అమృతంతో సమానాలయిన రెండు ఫలాలు ఉన్నాయి. విషవృక్షంలో విషం ఉంటుంది. అలాగే సంసారంలో ఎన్నో కష్టాలు, బాధలు, అసౌఖ్యములు ఉంటాయి. విషవృక్షం వంటి సంసారాన్ని అమృతంలా చేసే రెండు పండ్లు ఉన్నాయి.

అందులో మొదటిది కావ్యామృత రసపానము. రెండవది సజ్జన సాంగత్యము. భారత, భాగవతాల వంటి కావ్యాలలోని అమృతం వంటి రసాన్ని త్రాగడం అనగా వాటిని చదవడం, వినడం చేయాలి. రెండవది సజ్జన సంగతి. అనగా మంచివారితో సాంగత్యం చేయాలి. పైన చెప్పిన రెండింటివల్ల విషం వంటి సంసారంలో కష్టాలు పోయి, అమృత ఫలాల వంటి సుఖాలు సిద్ధిస్తాయి అని భావం.

హిరణ్యకుడికి మంథరుడి వంటి సజ్జన సాంగత్యం లభించింది. కాబట్టి మంథరుడి ఆశ్రయం హిరణ్యకుడికి స్వర్గంలా ఉందని భావం.

2. "అర్థనాశం, మనస్తాపం, గృహమందలి దుశ్చరితం, వంచన, పరాభవం" ఈ పదాల గురించి మీరు ఏ రకంగా అర్థం చేసుకున్నారో సోదాహరణంగా రాయండి.

జ. 1) 'అర్థనాశం' అంటే ధనం నశించడం. వ్యాపారం, వ్యవసాయం వంటి వాటిలో మనకు నష్టం రావడం. మనకు ఉన్న డబ్బు పోవడం వంటిది.

2) 'మనస్తాపం' అంటే మనస్సులో దుఃఖం కుటుంబంలోని వారి విషయంలోనో, స్నేహితుల, బంధువుల విషయంలోనో మనకు బాధ ఉండవచ్చు. కష్టం కలుగవచ్చు. భార్యాపుత్రులకు వ్యాధులు రావడం వంటిది.

3) 'గృహమందలి దుశ్చరితం' అనగా మన ఇంట్లోని వారు ఏదయినా తప్పు చేయవచ్చు. మన పిల్లలు తప్పులు చేయవచ్చు. వారు చెడు మార్గాలు పట్టవచ్చు. కుమార్తె పరపురుషునితో లేచిపోవడం వంటిది.

4) 'వంచన' అంటే మోసం. మనం చేసే పనులలో ఎవరైనా మనలను మోసం చేయవచ్చు. లేదా మనమే ఎవరినైనా మోసం చేయవచ్చు. అప్పు తీసుకువెళ్ళినవాడు బాకీ తీర్చానని మోసం చేయవచ్చు.

5) 'పరాభవం' అంటే అవమానం. మనకు మన శత్రువుల వల్ల అవమానం కలుగవచ్చు. మన శత్రువులు మనలను జయించి లొంగదీసుకోవచ్చు. ఆఫీసులో పై అధికారి మందలించడం వంటిది. పైన చెప్పిన ఐదింటినీ, ఎప్పుడూ మనం ఇతరులకు తెలియపరచకూడదు. వాటిని రహస్యంగా ఇతరులకు తెలియకుండా జాగ్రత్తపడాలి.

3. "వివేకహీనుడయిన ప్రభువును సేవించుటకంటె వనవాస ముత్తమం" దీని ఔచిత్యాన్ని గురించి చర్చించండి.

జ. 'వివేకహీనుడయిన ప్రభువు' అంటే ఏది మంచో, ఏది చెడ్డో గ్రహింపలేని రాజు అని అర్థం. మంచి చెడ్డలు గ్రహింపలేని రాజును సేవించి, అతని కొలువులో పనిచేయడం కంటె 'వనవాసం' అంటే అడవిలో ఉండడం మంచిది.

రాజును సేవించి ఆయన కొలువులో ఉద్యోగం చేయడం చాలా గొప్ప విషయం. అటువంటి వారికి రాజాస్థాన ఉద్యోగి అనే గౌరవంం దొరుకుతుంది. అయితే రాజులు అందరూ వివేకం గలవారై ఉండరు.

ఒక ఉద్యోగి కష్టపడి కొంచెం ఆలస్యంగానైనా రాజు చెప్పిన పని చేసుకొని రావాలి. అలా కార్యం సాధించుకు వచ్చిన సేవకుడిని పని చేయడంలో ఆలస్యం అయ్యిందని రాజు శిక్షించాడంటే, అతడు వివేకహీనుడు అనే చెప్పాలి. అటువంటి వివేకం లేని రాజు వద్ద ఉద్యోగం చేసి, ధనం, గౌరవం సంపాదించడం కన్నా, హాయిగా అడవిలో దొరికే ఏ కాయో, పండో తింటూ, అడవిలోనే బ్రతకడం అనేది మంచిపని అని చెప్పడంలో ఔచిత్యం ఉంది.

4. ఈ పాఠంలోని కథన విధానాన్ని, రచయిత రచనా విధానాన్ని ప్రశంసిస్తూ వ్రాయండి.

జ. 'ధన్యుడు' అనే ఈ పాఠాన్ని పరవస్తు చిన్నయసూరి రచించాడు. ఈ పాఠం ఆయన రచించిన నీతిచంద్రికలోని 'మిత్రలాభం' లోనిది.

చిన్నయసూరి నీతిచంద్రిక వచన రచనలో 'కావ్య భాషా శైలిని' ఆదరించాడు. చిన్నయసూరి "బాలవ్యాకరణం" రాశాడు. ఆ వ్యాకరణం అందరికీ శిరోధార్యం అయ్యింది. అందువల్ల వచనశైలి గ్రాంథికానికి మారిపోయింది. ఈ పాఠంలోని వచన రచనాశైలి "కావ్యశైలి".

ఈ పాఠంలో సూరి కథను చెప్పడంలో సమత, వేగం ఉన్నాయి. వాక్యనిర్మాణ పద్ధతిలో "పద గుంఫన శైలి" కనబడుతుంది. నానార్థపదాలు, పర్యాయ పదాలు ఎక్కువగా వాడబడ్డాయి. పదాల ఎన్నికలో సైతం అర్థం, రసం మొదలయిన వాటికి చిన్నయసూరి ప్రాధాన్యం ఇచ్చాడు. అందుకే "పద్యానికి నన్నయ, గ్యానికి చిన్నయ" అనే పేరు వచ్చింది.

చిన్నయసూరి నీతిచంద్రిక రాసినప్పటి నుండి అది విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా నిర్ణయింపబడింది. చిన్నయసూరి వచనం, ఆయన రాసిన బాలవ్యాకరణంలోని లక్షణాలకు లక్ష్యగ్రంథంగా పేరు తెచ్చుకుంది.

ఈ పాఠంలోని కథలోని పాత్రలు అన్నీ జంతువులు అయి ఉండడం ఒక ప్రత్యేకత. చిన్న పిల్లలకు ఇష్టమయిన జంతువుల కథల ద్వారా నీతులు చెప్పించడం మరో ప్రత్యేకత. సంభాషణల ద్వారా నాటకీయతగా కథను సూరి నడిపించాడు. <u>ఉదా:</u> "ఎక్కడి యెలుక? ఎక్కడ చిలుక కొయ్య". కథను చెప్పడంలో ఒక విధమైన సమత, వేగం ఉన్నాయి చూడండి. "ధనము గలవాడె బలవంతుడు. ధనము గలవాడె పండితుడు. ధనము లేనివాని జీవనమేల?" వంటివి. ఇందులో చక్కని నీతులు చెప్పబడ్డాయి. చూడండి.

1) దారిద్ర్యము కంటె మరణము మేలు.

2) ధనము గలవాడె పండితుడు

3) సత్సంగతి కంటె మేలేదియు లేదు.

4) అనృతమాడుట కంటె మౌనము మేలు.

5) ధనలోభము సర్వాపదలకు మూలము – మొ॥నవి.

ఈ కథారచనలో ప్రాతపదములు వాడబడ్డాయి.

1) పరివ్రాజకుడు (సన్యాసి) (2) చెడగరపుబోడ (చెడ్డసన్యాసి) (3) కాణాచి (చిరకాల వాసస్థానము) (4) పాతకాపు మొ॥నవి.

చిన్నయ వచన రచనా శైలి, ఆ రోజులలో పండితుల ప్రశంసలు అందుకుంది. చిన్నయసూరి తెలుగు, సంస్కృతములలో మహాపండితుడు.

**5. ఈ కథను ఓ చిన్న నాటికగా మలచండి.**

జ. నాటికలో పాత్రలు (1) హిరణ్యకుడు (ఎలుక) (2) చూడాకర్ణుడు (3) వీణాకర్ణుడు (4) మంథరుడు (తాబేలు)

**1వ రంగం (మంథరుడి నివాసంలో)**

హిరణ్యకుడు : మిత్రమా! మంథరా! నేను నిర్జనారణ్యంలో ఉండడానికి కారణం అడిగావు కదా! చెపుతా విను.

మంథరుడు : హిరణ్యకా! చెప్పు వింటా.

హిరణ్యకుడు : పూర్వం నేను చూడాకర్ణుడు అనే సన్యాసి ఇంట్లో ఉంటూ, అతడు చిలుక కొయ్యకు తగిలించిన భిక్షాపాత్రలోని అన్నాన్ని తినేవాడిని – ఒక రోజున ఏమయిందంటే!

**వెనుకటి కథ – 2వ రంగం (చూడాకర్ణుడి ఇల్లు, చూడాకర్ణుడు, వీణాకర్ణుల సంభాషణ)**

వీణాకర్ణుడు : చూడాకర్ణుడా! ఏమిటి? కఱ్ఱతో కొడుతూ, బెదిరిస్తున్నావు?

చూడాకర్ణుడు : ఇక్కడ నాకు హిరణ్యకుడు అనే ఎలుక బాధ ఎక్కువయ్యింది. చిలుక కఱ్ఱకు తగిలించిన అన్నాన్ని రోజూ అది తినేస్తోంది.

వీణాకర్ణుడు : ఎక్కడి ఎలుక? ఎక్కడి చిలుక కొయ్యి? ఎలుకకు ఇంత ఎత్తు ఎగిరే శక్తి రావడానికి ఏదో కారణం ఉండి ఉంటుంది.

చూడాకర్ణుడు : అవును. ఉండు దీని కన్నం తవ్వి చూస్తా. (కన్నం తవ్వి, హిరణ్యకుడి ధనాన్ని చూడాకర్ణుడు అపహరించాడు)

**3వ రంగం (చూడాకర్ణుడి ఇంటిలో హిరణ్యకుడు నిస్సత్తువుగా తిరుగుతూ ఉంటాడు. దానిని చూచి)**

చూడాకర్ణుడు : ఇప్పుడు ఈ ఎలుక మెల్లిగా తిరుగుతోంది. దీని పూర్వ శక్తి అంతా పోయింది. ధనం ఉన్నవాడే బలవంతుడు. ధనము లేని వాడి జీవితం వ్యర్థం.

హిరణ్యకుడు (చూడాకర్ణుడి మాటలు, విని, తనలో తాను)

: నేను ఇంక ఇక్కడ ఉండను. ధనలోభం సర్వాపదలకు మూలం. దైవానుకూల్యం లేనప్పుడు వనవాసమే మంచిది. (ఇంతలో చూడాకర్ణుడు ఎలుకపై కఱ్ఱ విసిరాడు)

హిరణ్యకుడు (కఱ్ఱదెబ్బ తప్పించుకొని తనలో తాను)

: ఈ ఇల్లు నా తాతముత్తాతలు సంపాదించిన కాణాచి కాదు. ఈ సన్న్యాసి కఱ్ఱదెబ్బలు తింటూ ఇక్కడ ఉండడం ఎందుకు? హాయిగా నిర్జనారణ్యంలో ఉంటాము. దేవుడే నన్ను కాపాడతాడు. (అడవిలోకి వెళ్ళిపోయాడు)

4వ రంగం (మంథరుని నివాస స్థానం)

హిరణ్యకుడు : నా కథ విన్నావు కదా మిత్రమా! మంథరా! నీ ఆశ్రయం నాకు స్వర్గంలా ఉంది. సత్సాంగత్యం కంటె లోకంలో మంచిది లేదు.

మంథరుడు : ధనం నిత్యం కాదు. నీవు అతిగా కూడబెట్టావు. అది మంచిది కాదు. సరే! మనందరం కలిసి ఉందాం!

హిరణ్యకుడు : నేను ధన్యుడిని నీ మాటలు నాకు అమృతంలా ఉన్నాయి.

6. మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా? ఎందుకు?

జ. మంథరుడు "ధనము, యౌవనము, నిత్యములు కావనీ, జీవితం బుడగవంటిదనీ సత్యము చెప్పాడు. ధనము ఏదో రకంగా పోవచ్చు. వయస్సు తరిగిపోయి, మరణం వస్తుంది. ప్రాణం, నీటి మీద బుడగలా ఎప్పుడయినా పోవచ్చు. ఇవన్నీ కఠోర సత్యములు.

అందువల్ల బుద్ధిమంతుడు ధనము, యౌవనము, ప్రాణము ఉన్నప్పుడే ధర్మములు చేయాలి. లేకపోతే తరువాత బాధపడవలసి వస్తుంది. కాబట్టి మంథరుని మాటలను, నేను గట్టిగా సమర్థిస్తాను.

**భాషాంశాలు**

**1. క్రింది వాక్యాలకు అర్థాన్ని మీ సొంత పదాల్లో వ్రాయండి.**

అ) బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును.

జ. అర్థం : తెలివి తక్కువతనం వల్ల అన్ని పనులూ వేసవికాలంలో నదులలోని నీరులా నశిస్తాయి.

ఆ) ధనమును బాసిన క్షణముననే లాతివాఁడగును.

జ. డబ్బు పోగానే మనిషి పరాయివాడవుతాడు.

ఇ) పరధనాపహరణము కంటె దిరియుట మంచిది.

జ. ఇతనేల డబ్బు దొంగతనం చేయడం కంటె ముష్టెత్తుకోవడం మంచిది.

ఈ) ఉదరముకయి పరుల గోజక ప్రాప్త లాభమునకు సంతోషించు వాడొక్కడు లోకమందు ధన్యుడు.

జ. పొట్టకూటికోసం పక్కవాళ్లను పీడించుకుతినక, దొరికినదానితో సంతోషపడే వాడు ఒక్కడే లోకంలో ధన్యుడు.

**2. క్రింది పదాలకు ప్రకృతి – వికృతులను పాఠం నుండి వెతికి ఆ వాక్యాలను వ్రాయండి.**

అ) బోనం

జ. బోనం (వికృతి) – భోజనము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : అతడు తాను భోజనము చేసి మిగిలిన వంటకము భిక్షాపాత్రలో పెట్టి చిలుక కొయ్యమీద నుంచి నిద్రపోవును.

ఆ) శబ్దం

జ. శబ్దం (ప్రకృతి) – సద్దు (వికృతి)

పాఠంలో వాక్యం : నేను సద్దు చేయక దానిమీద కెగిరి ప్రతి దినము ఆ వంటకము భక్షించి పోవుచుందును.

ఇ) కర్జం

జ. కర్జం (వికృతి) – కార్యము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును.

ఈ) గీము

జ. గీము (వికృతి) – గృహము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : పుత్రమిత్రవిరహితుని గృహమును, మూర్ఖుని చిత్తమును శూన్యములు.

ఉ) గారవం

జ. గారవం (వికృతి)

పాఠంలో వాక్యం : యాచనావృత్తి సమస్త గౌరవమును హరించును.

ఊ) చట్టం

జ. చట్టం (వికృతి) – శాస్త్రము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : వాడే సర్వశాస్త్రములు చదివినవాడు.

ఋ) దమ్మము

జ. దమ్మము (వికృతి) – ధర్మము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : వాడే సర్వ ధర్మము లాచరించిన వాడు.

ౠ) సంతసం

జ. సంతసం (వికృతి)

పాఠంలో వాక్యం : ఉదరముకయి పరుల గోజక ప్రాప్త లాభమునకు సంతోషించు వాడొక్కడు లోకమందు ధన్యుడు.

పాఠంలోని మరికొన్ని ప్రకృతి వికృతులు (అదనం)

| **ప్రకృతి** | **–** | **వికృతి** |
|---|---|---|
| పట్టణము | – | పట్నము |
| సన్న్యాసి | – | సన్నాసి |
| ఆహారము | – | ఓగిరము |
| శూన్యము | – | సున్న |
| పుణ్యము | – | పున్నెము |
| భాగ్యము | – | బాగెము |
| యముడు | – | జముడు |

**3. ఈ క్రింది వాక్యాలు చదవండి. వ్యుత్పత్త్యర్థాలకు తగిన పదాలు వ్రాయండి.**

అ) పున్నామ నరకము నుండి రక్షించువాడు

జ. పుత్రుడు

ఆ) దేహాన్ని ధరించినవాడు

జ. దేహి

ఇ) ఐశ్వర్యము ఉన్నవాడు

జ. ఈశ్వరుడు

**వ్యాకరణాంశాలు**

**1. ఈ క్రింది వాక్యాల్లోని సంధి పదాలను గుర్తించి, వాటిని విడదీయండి. అవి ఏ సంధులో సూత్రయుక్తంగా తెల్పండి.**

అ) అందు జూడాఁకర్ణుడను పరివ్రాజకుఁడు గలడు.

ఆ) తడవులఁబట్టి ఈ యెలుక విడువక వాసము చేయుచున్నది.

పై వాక్యాలలో సరళాదేశ, గసడదవాదేశ, ఉత్వసంధులు, యడాగమము ఉండడాన్ని గమనించారు కదా! ఈ పాఠంలో సరళాదేశ, గసడదవాదేశ సంధి పదాలు ఇంకా ఏమున్నాయో గుర్తించి, సంధి సూత్రాలను వ్రాయండి.

జ. సరళాదేశసంధి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) అందుఁ జూడాకర్ణుఁడు | = | అందున్ | + | చూడాకర్ణుడు | = | సరళాదేశసంధి |
| 2) తడవులఁబట్టి | = | తడవులన్ | + | పట్టి | = | సరళాదేశసంధి |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 3) భిక్షాపాత్రలోఁబెట్టి | = | భిక్షాపాత్రలోన్ | + | పెట్టి | = | సరళాదేశసంధి |
| 4) కట్టితోఁదట్టు | = | కట్టితోన్ | + | తట్టు | = | సరళాదేశసంధి |
| 5) త్రవ్విచూచెదఁగాక | = | త్రవ్వి చూచెదన్ | + | కాక | = | సరళాదేశసంధి |
| 6) సంపాదించుకొనఁజాలక | = | సంపాదించుకొనన్ | + | చాలక | = | సరళాదేశసంధి |
| 7) వసింపఁదగదు | = | వసింపన్ | + | తగదు | = | సరళాదేశసంధి |
| 8) ప్రకాశింపఁజేయఁదగదు | = | ప్రకాశింపన్ | + | చేయన్ + తగదు | = | సరళాదేశసంధి |
| 9) నన్నుఁగట్టితో | = | నన్నున్ | + | కట్టితో | = | సరళాదేశసంధి |
| 10) ఇంకఁదావు | = | ఇంకన్ | + | తావు | = | సరళాదేశసంధి |
| 11) పశ్చాత్తాపముఁబొంది | = | పశ్చాత్తాపమున్ | + | పొంది | = | సరళాదేశసంధి |

**గసడదవాదేశ సంధి పదాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) పెట్టువోతలు | = | పెట్టు | + | పోతలు | = | గసడదవాదేశ సంధి |
| 2) కట్టుమోదులువడి | = | కట్టుమోదులు | + | పడి | = | గసడదవాదేశ సంధి |
| 3) కాయగసురులు | = | కాయ | + | కసురు | = | గసడదవాదేశ సంధి |
| 4) నిత్యములుగావు | = | నిత్యములు | + | కావు | = | గసడదవాదేశ సంధి |

**2. ఈ క్రింది పదాలకు విగ్రహవాక్యాలు వ్రాసి, సమాసాలను పేర్కొనండి.**

| సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|
| అ) చంపకవతి పట్టణము | – చంపకవతి అనే పేరుగల పట్టణము | – సంభావనా పూర్వపద కర్మధారయం |
| ఆ) మహాభాగ్యము | – గొప్పదయిన భాగ్యము | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| ఇ) సేవావృత్తి | – సేవచేయుట అనే వృత్తి | – రూపక సమాసము |
| ఈ) పదాబ్జములు | – అబ్జముల వంటి పదములు | – ఉపమాన ఉత్తరపద కర్మధారయం |
| ఉ) కలువకన్నులు | – కలువల వంటి కన్నులు | – ఉపమాన పూర్వపద కర్మధారయం |
| ఊ) మామిడిగున్న | – గున్నయైన మామిడి | – విశేషణ ఉత్తరపద కర్మధారయం |
| ఎ) మృదుమధురము | – మృదువైనదీ, మధురమైనదీ | – విశేషణ ఉభయపద కర్మధారయం |

**3. పుంప్వాదేశసంధి**

**ఈ క్రింది పదాలు విడదీయండి. మార్పును గమనించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: అచ్చపు పూలతోట | = | అచ్చము | + | పూలతోట |
| అ) నీలపుగండ్లు | = | నీలము | + | గండ్లు |
| ఆ) ముత్తెపుసరులు | = | ముత్తెము | + | సరులు |
| ఇ) సరసపుమాట | = | సరసము | + | మాట |

పైన పేర్కొన్న వాటిలో రెండు మార్పులను గమనించవచ్చు.

అ) మొదటి పదాల్లో 'ము' వర్ణం లోపించింది.

ఆ) ప్రతి సంధిలోనూ మొదటిపదం విశేషణాన్ని తెలుపుతుంది.

మొదటిపదం విశేషణం అయితే ఆ సమాసాలను "విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం" అంటారని మీకు తెలుసు. అంటే ఈ సంధి కర్మధారయ సమాసాల్లో ఏర్పడుతుందని తెలుస్తుంది. అంటే......

కర్మధారయ సమాసాల్లో మువర్ణకానికి బదులు పు, oపులు వస్తే దాన్ని "పుంప్వాదేశ సంధి" అంటారు. 'ము' వర్ణ స్థానాన్ని 'పు' వర్ణం ఆక్రమిస్తుంది. దీన్నే వ్యాకరణ పరిభాషలో "ఆదేశం" అంటారు.

**అభ్యాసం**

**1. ఈ క్రింది పదాలను విడదీసి సంధి సూత్రాన్ని సరిచూడండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ) సింగపుకొదమ | – | సింగము | + | కొదమ | = | పుంప్వాదేశసంధి |
| ఆ) ముత్యపుచిప్ప | – | ముత్యము | + | చిప్ప | = | పుంప్వాదేశసంధి |
| ఇ) కొంచెపునరుడు | – | కొంచెము | + | నరుడు | = | పుంప్వాదేశసంధి |

**4. వచనంలో శైలీభేదం**

**క్రింది వాక్యాలు చదవండి. భేదాలు గమనించండి.**

అ) ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని

ఆ) ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను.

ఇ) ఆ సన్యాసి చెప్పింది యిని శానా దుక్కమొచ్చింది.

మొదటి వాక్యం, ప్రాచీన శైలిని తెలుపుతున్నది.

రెండవ వాక్యం, శిష్టవ్యవహార శైలిని అనుసరించి ఉంది.

మూడవ వాక్యం, మాండలిక పద్ధతికి లోబడి ఉన్నది.

కాలాన్ననుసరించి, ప్రాంతాన్ననుసరించి, సందర్భాన్ని బట్టి భాషను ఉపయోగించే విధానంలో మార్పు జరుగుతుంది. ఇది భాషలో వైవిధ్యమే కాని, ఒకటి ఎక్కువ, రెండోది తక్కువ అనే సంకుచిత దృష్టితో చూడకూడదు.

**అభ్యాసం**

**క్రింది వాక్యాలను ఆధునిక వ్యవహారశైలిలోకి, స్థానిక మాండలిక శైలిలోకి మార్చండి. (ఈ మార్పులు చేసేటప్పుడు 'ము' వర్ణాలు, బిందుపూర్వక 'బు' వర్ణాలు (ంబు), యడాగమాలు, క్రియారూపాలు (చేయును, జరుగును, చూడుము.... వంటివి) మారడాన్ని గమనించండి.**

అ) వివేకహీనుడయిన ప్రభువును సేవించుటకంటె వనవాసముత్తమము.

జ. 1) వివేకం లేని ప్రభువును సేవించడం కంటె వనవాసం ఉత్తమం. (ఆధునిక వ్యవహార శైలి)

2) తెలివితక్కువ రాజును కొలవడం కన్న అడవిలో ఉండడం మంచిది. (స్థానిక మాండలిక శైలి)

ఆ) ఎలుక ప్రతి దినము చిలుక కొయ్యమీఁది కెగిరి పాత్రమునందున్న యన్నము భక్షించిపోవుచున్నది.

జ. 1) ఎలుక ప్రతిరోజూ చిలక్కొయ్యమీదికి ఎగిరి పాత్రలో ఉన్న అన్నం భక్షించి పోతోంది. (ఆధునిక వ్యవహారశైలి)

2) ఎల్క నిత్తెం చిలక్కొయ్య పైకెగిరి పాత్రలో అన్నం తింటోంది.

ఇ) బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును.

జ. 1) బుద్ధితక్కువ వల్ల కార్యాలన్నీ వేసవికాలపు నదిలో నీళ్ళలా నశిస్తాయి.

2) తెలివిలేకపోడం మూలాన, పన్లన్నీ ఏసంకాలం ఏటిలో నీళ్ళలా ఎండుతాయి.

**అదనపు సమాచారం**

1. సవర్ణదీర్ఘసంధి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) యాతనావహము | = | యాతనా | + | ఆవహము | = | సవర్ణదీర్ఘసంధి |
| 2) దైవానుకూల్యము | = | దైవ | + | ఆనుకూల్యము | = | సవర్ణదీర్ఘసంధి |
| 3) ధనాపహరణము | = | ధన | + | అపహరణము | = | సవర్ణదీర్ఘసంధి |
| 4) స్వాశ్రయము | = | స్వ | + | ఆశ్రయము | = | సవర్ణదీర్ఘసంధి |
| 5) సర్వాపదలు | = | సర్వ | + | ఆపదలు | = | సవర్ణదీర్ఘసంధి |
| 6) కర్మానురూపము | = | కర్మ | + | అనురూపము | = | సవర్ణదీర్ఘసంధి |
| 7) శిలాంతరాళము | = | శిలా | + | అంతరాళము | = | సవర్ణదీర్ఘసంధి |
| 8) జీవనార్థము | = | జీవన | + | అర్థము | = | సవర్ణదీర్ఘసంధి |
| 9) వచనామృతము | = | వచన | + | అమృతము | = | సవర్ణదీర్ఘసంధి |
| 10) శోకాగ్ని | = | శోక | + | అగ్ని | = | సవర్ణదీర్ఘసంధి |

2. గుణసంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) చిరకాలోపార్జితము | = | చిరకాల | + | ఉపార్జితము | = | గుణసంధి |
| 2) సత్త్వోత్సాహములు | = | సత్త్వ | + | ఉత్సాహములు | = | గుణసంధి |
| 3) అతిసంచయేచ్ఛ | = | అతిసంచయ | + | ఇచ్ఛ | = | గుణసంధి |

3. పుంప్వాదేశసంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) చెడగరపుబోద | = | చెడగరము | + | బోద | = | పుంప్వాదేశసంధి |

4. శ్చుత్వసంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) యావజ్జీవము | = | యావత్ | + | జీవము | = | శ్చుత్వసంధి |

5. ఏమ్యాది సంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ఏమది | = | ఏమి | + | అది | = | ఏమ్యాది సంధి |
| 2) ఏమయినను | = | ఏమి | + | అయినను | = | ఏమ్యాది సంధి |

6. పడ్వాది సంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ప్రయాసపాటు | = | ప్రయాసము | + | పాటు | = | ప్రయాసపాటు |
| 2) ఆయాసంపాటు | = | ఆయసము | + | పాటు | = | ఆయాసంపాటు |

**ఈ క్రింది సమాసాలకు విగ్రహవాక్యాలు వ్రాసి, సమాస నామాలు (పాఠములో ముఖ్యమైనవి) వ్రాయండి.**

**ఆ) సమాసములు**

| సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|
| 1) సత్త్వోత్సాహములు | – సత్త్వమును, ఉత్సహమును | – ద్వంద్వ సమాసం |
| 2) జవసత్త్వములు | – జవమును, సత్త్వమును | – ద్వంద్వ సమాసం |
| 3) బంధుమిత్రులు | – బంధువులును, మిత్రులును | – ద్వంద్వ సమాసం |
| 4) పెట్టుపోతలు | – పెట్టు, పోత | – ద్వంద్వ సమాసం |
| 5) తాతముత్తాతలు | – తాతలును, ముత్తాతలును | – ద్వంద్వ సమాసం |
| 6) కాయకసురులు | – కాయయు, కసురును | – ద్వంద్వ సమాసం |
| 7) ధనహీనుడు | – ధనముచేత హీనుడు | – తృతీయా తత్పురుష సమాసం |
| 8) వివేకహీనుడు | – వివేకముచే హీనుడు | – తృతీయా తత్పురుష సమాసం |
| 9) దైవానుకూల్యము | – దైవము యొక్క ఆనుకూల్యము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 10) కుసుమ స్తబకము | – కుసుమముల యొక్క స్తబకము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 11) ధనాపహరణము | – ధనము యొక్క అపహరణము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 12) యమలోకము | – యముని యొక్క లోకము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 13) శిలాంతరాళము | – శిల యొక్క అంతరాళము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 14) అమృత తుల్యము | – అమృతముతో తుల్యము | – తృతీయా తత్పురుష సమాసం |
| 15) ధనలోభము | – ధనమందు లోభము | – సప్తమీ తత్పురుష సమాసం |
| 16) సజ్జన సంగతి | – సజ్జనుల యొక్క సంగతి | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 17) మహాభాగ్యము | – మహా అయిన భాగ్యము | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 18) సర్వశ్రేయములు | – స్వములయిన శ్రేయములు | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 19) సమస్త కార్యములు | – సమస్తమైన కార్యములు | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 20) అనృతము | – ఋతము కానిది | – నఞ్ తత్పురుష సమాసం |
| 21) రెండు ఫలములు | – రెండైన ఫలములు | – ద్విగు సమాసం |
| 22) మిత్రలాభము | – మిత్రుల వలన లాభము | – పంచమీ తత్పురుష |
| 23) సంచయేచ్ఛ | – సంచయమునందు ఇచ్ఛ | – సప్తమీ తత్పురుష సమాసం |

**పర్యాయ పదాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) ఎలుక | : | 1) మూషికం | 2) ఆఖనికం | 3) ఖనకం | |
| 2) సన్న్యాసి | : | 1) పరివ్రాజకుడు | 2) భిక్షువు | 3) బోడ | 4) యతి |
| 3) ధనము | : | 1) అర్థం | 2) ద్రవ్యం | 3) విత్తం | 4) ధనం |
| 4) అన్నము | : | 1) వంటకం | 2) కూడు | 3) బువ్వ | |
| 5) బుద్ధి | : | 1) ప్రజ్ఞ | 2) మతి | 3) ప్రజ్ఞానం | 4) మేధ |

**నానార్థాలు (పాఠములో ముఖ్యమైనవి)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) వాసము | : | 1) వెదురు | 2) బట్ట | 3) ఇల్లు | 4) కాపురం |
| 2) పాత్రము | : | 1) గిన్నె | 2) వేషధారణ | 3) యోగ్యత | |
| 3) పొడవు | : | 1) ఎత్తు | 2) నిడివి | 3) రూపం | |
| 4) నిమిత్తము | : | 1) కారణం | 2) శకునము | 3) గుఱి | |
| 5) తడవు | : | 1) ఆలస్యం | 2) కాలం | 3) అవకాశం | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6) నామము | : | 1) పేరు | 2) బొట్టు | 3) ప్రాతిపదిక | |
| 7) ప్రభువు | : | 1) స్వామి | 2) సమర్థుడు | 3) నణతీబీఅషఋ | |
| 8) ధర్మము | : | 1) న్యాయం | 2) విల్లు | 3) స్వభావం | |
| 9) ప్రాణము | : | 1) జీవుడు | 2) గాలి | 3) చైతన్యం | |
| 10) పుణ్యము | : | 1) సుకృతం | 2) ఆకాశం | 3) నీరు | |
| 11) ఫలము | : | 1) పండు | 2) ప్రయోజనం | 3) సంతానం | |
| 12) వనము | : | 1) అడవి | 2) నీరు | 3) గుంపు | |
| 13) లోకము | : | 1) జనం | 2) స్వర్గం వంటి లోకము | | 3) చూపు |
| 14) మిత్రుడు | : | 1) స్నేహితుడు | 2) సూర్యుడు | | |
| 15) మూర్ధము | : | 1) తల | 2) నొసలు | 3) శిఖరం | |
| 16) శాస్త్రము | : | 1) తర్కము మొదలయిన శాస్త్రములు | | 2) చట్టం | 3) ఆజ్ఞ |
| 17) ఆశ | : | 1) దిక్కు | 2) కోరిక | | |
| 18) ఉదరము | : | 1) కడుపు | 2) నడుము | 3) యుద్ధం | |
| 19) గృహము | : | 1) ఇల్లు | 2) భార్య | 3) గృహస్థాశ్రమం | |
| 20) క్షణము | : | 1) గడియలో ఆరవ వంతు | | 2) సమయం | 3) ఉత్సవము |
| 21) జీవనము | : | 1) బ్రతుకుట | 2) గాలి | 3) నీరు | |
| 22) గౌరవము | : | 1) బరువు | 2) గొప్పదనము | 3) మన్నన, మర్యాద | |
| 23) బలము | : | 1) సత్తువ | 2) సైన్యం | 3) బలాత్కారం | |

* * *

# 4. జానపదుని జాబు

## పాఠ్యాంశ ఉద్దేశం / నేపథ్యం

భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. గాంధీజీ గ్రామ ప్రజలు చదువుకొని, అభివృద్ధి చెందితే, దేశం సంపన్నం అవుతుందని చెప్పారు. గ్రామాలు ఎలా ఉన్నాయి? అక్కడ ప్రజల జీవితాలు ఏ విధంగా ఉంటాయి? అనే విషయాలను వివరిస్తూ, గ్రామాల్లోని దళితుల, పేదల జీవితాలను వర్ణిస్తూ "పల్లెటూరి లేఖలు" అనే పేరుతో 1932లో 'జనవాణి' పత్రికలో లేఖలు వచ్చాయి. అలాగే 1933లో 'జానపదుని జాబులు' అనే పేరుతో "ప్రజామిత్ర"లోనూ మరికొన్ని లేఖలు ప్రచురింపబడ్డాయి.

చదువుకొని, బీదతనం వల్ల పై చదువుకొనసాగించలేక, తన స్వగ్రామానికి వెళ్ళి పనిలో మునిగిపోయిన 'జానపదుడు', పట్నంలోని శ్రీమంతుడైన తన మిత్రుడికి తన అవస్థలనూ, గ్రామాల్లోని పరిస్థితులనూ "లేఖల" రూపంలో రాశాడు. గ్రామ పరిస్థితుల గూర్చి తెలపడమే ఈ పాఠ్యభాగ ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ప్రస్తుత పాఠ్యభాగం, లేఖా రూపంలో ఉంది. "జానపదుని జాబులు" పేరుతో డా॥ బోయి భీమన్నగారు రాసిన లేఖల సంపుటి నుండి, ఈ పాఠాన్ని ఎంపిక చేశారు.

ఈ లేఖా రచన, తూర్పు గోదావరి జిల్లా యాసలో సాగింది.

## కవి పరిచయం

| | | |
|---|---|---|
| పాఠ్యభాగం పేరు | : | "జానపదుని జాబు" |
| రచయిత | : | డా॥ బోయి భీమన్న |
| జననం | : | తూ॥గో॥జిల్లా 'మామిడికుదురు' గ్రామంలోని పేద దళిత కుటుంబంలో |
| జీవితకాలం | : | 1911–2005 |
| ఎవరి ప్రభావంతో రచన | : | మహాత్మాగాంధీ, డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధనల ప్రభావంతో, అస్పృశ్యతను రూపుమాపాలని భీమన్నగారు కలం పట్టారు. |
| ఉద్యోగం | : | వీరు కొంతకాలం జర్నలిస్టుగా పనిచేశారు. 1940–45 మధ్యకాలంలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో "క్విట్ ఇండియా ఉద్యమం"లో పాల్గొన్నారు. |
| రచనలు | : | ఈయన 11వ ఏట నుండే రచనలు చేశారు. "గుడిసెలు కాలిపోతున్నాయి". పాలేరు (నాటిక), జానపదుని జాబు (లేఖలు), పిల్లీశతకం, ఉశారులు, ధర్మం కోసం పోరాటం, రాగవైశాఖి మొదలయిన 70 రచనలు చేశారు. |
| రచయితగా ప్రభావం | : | ఈయన రాసిన 'పాలేరు' నాటకం ప్రభావంతో ఎంతోమంది పేదలూ, దళితులూ తమ పిల్లలను పాలేరు వృత్తి మాన్పించి పాఠశాలల్లో చేర్పించారు. ఈ నాటకం స్ఫూర్తితో, ఉన్నత విద్యను చదివి, మంచి ఉద్యోగులయిన ఎందరో పేదలూ, దళితులూ ఉన్నారు. |
| అవార్డు ప్రధానాలు | : | వీరి "గుడిసెలు కాలిపోతున్నాయ్" రచనకు, 1975లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం 1973లో వీరికి పద్మశ్రీ బిరుదునూ, 2001లో పద్మభూషణ్ బిరుదునూ ఇచ్చింది. |
| కళాప్రపూర్ణ బిరుదు | : | ఆంధ్ర విశ్వవిద్యాలయం వీరికి 'కళాప్రపూర్ణ' బిరుదునిచ్చింది. |
| శాసన మండలి సభ్యత్వం | : | 1978 – 84 మధ్య ఈయనకు రాష్ట్ర ప్రభుత్వం, శాసన మండలి సభ్యత్వం ఇచ్చింది. |
| రాజ్యలక్ష్మి అవార్డు | : | 1991లో రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారు "రాజ్యలక్ష్మి" అవార్డును వీరికిచ్చారు. |
| మరణం | : | డిసెంబరు 16వ తేదీ, 2005వ సంవత్సరంలో మరణించారు. |

## ప్రవేశిక

పంటను కైలు చేసి, ధాన్యాన్ని రాసులుగా పోసి, తమ కడుపులు కాలుతున్నా, కన్నీళ్ళు కారుతూ ఉన్నా, ఇనాందారులకు తమ శ్రమ ఫలితం అయిన పంటను అంతా అప్పగించి, వట్టి చేతులు నలుపుకుంటూ, ఇంటికి వచ్చి రైతులు పస్తు ఉంటారు. ఇటువంటి రైతుల దీనగతిని చూస్తే ఎవరికైనా హృదయం తప్పక కరుగుతుంది.

ఈ మాటలు ఎవరు ఏ సందర్భంలో చెపుతున్నారో తెలుసుకోవడానికి ఈ పాఠం చదువుదాం.

## అవగాహన-ప్రతిస్పందన

1. పల్లె గొప్పదా? పట్నం గొప్పదా? మీరైతే దేన్ని సమర్థిస్తూ మాట్లాడతారు? ఎందుకు?

జ. పల్లె, పట్టణం అనేవి దేనికదే గొప్ప. పల్లెల్లో ఉండే సదుపాయాలు కొన్ని పట్టణాల్లో దొరకవు. పట్టణాల్లో లభ్యమయ్యే సదుపాయాలు కొన్ని పల్లెల్లో దొరకవు.

పట్టణాల్లో విద్యావైద్య సదుపాయాలు, ఉద్యోగ సదుపాయాలు ఉంటాయి. చేతివృత్తి వరలకు సహితం పట్టణాల్లో ఉపాధి లభిస్తుంది. పట్టణాల్లో వినోదానికి సినీమాలు, పార్కులు ఉంటాయి. అన్ని రకాల వస్తువులు, పండ్లు, మందులు అక్కడ దొరుకుతాయి.

కాని పట్టణాల్లో నివాసానికి విశాలమైన ఇండ్లు దొరకవు. ఇక్కడ ఇండ్ల అద్దెలు ఎక్కువ. రోడ్లపై జనసమ్మర్ధం ఎక్కువ. మురికివాడలు ఎక్కువ. దానితో కొత్తరకం జబ్బులు వస్తూ ఉంటాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే ఆదాయంతో అక్కడ వారి కోర్కెలు తీరవు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల పట్టణాలు గొప్పవి కావు అనిపిస్తుంది.

పల్లెల్లో చక్కని గాలి, పాడిపంటలు, మంచినీరు లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. విశాలమైన ఇళ్ళు ఉంటాయి. కాని పల్లెలో మంచిరోడ్లు, విద్యావైద్య సదుపాయాలు, ఉద్యోగావకాశాలు లేవు, అందువల్ల పల్లెల కన్నా పట్టణాలు బాగు అనిపిస్తుంది.

నిజానికి పల్లెలోనూ, పట్టణాలలోను సమస్యలు ఉన్నాయి. లేని సదుపాయాలను పల్లెవాసులకు కల్పిస్తే పల్లెలు కూడా పట్టణాల వలె బాగుపడతాయి.

2. గతంతో పోలిస్తే నేడు వ్యవసాయం చేసేవారి సంఖ్య క్రమేణా తగ్గుతోంది. దీనికి కారణాలు ఏమై ఉంటాయి? తెల్సుకొని చర్చలో పాల్గొనండి.

జ. పూర్వం వ్యవసాయదారుల సంఖ్య జనాభాలో 80% ఉండేది. గ్రామాల్లో ఇంచుమించుగా ప్రజలందరూ వ్యవసాయం చేసేవారు. చేతివృత్తులు చేసుకునేవారు కూడా, ఆ వృత్తులు చేసుకుంటూనే వ్యవసాయం ఉపవృత్తిగా జీవించేవారు.

కాగా ఇప్పుడు గ్రామాల్లో వ్యవసాయం లాభసాటిగా లేదు. అతివృష్టి, అనావృష్టి, చీడపీడలు వగైరా ఈతి బాధలు ఎక్కువయ్యాయి. ఎరువుల ధరలు పెరిగాయి. వ్యవసాయి కూలీలు దొరకడం లేదు. వారి కూలిరేట్లు బాగా పెరిగిపోయాయి. పూర్వము వలె కూలీలు ఎక్కువ గంటల సేపు పనిచేయడం లేదు.

అదీగాక, పంట గింజల ధరలు కిట్టుబాటు కావట్లేదు. సేద్యానికి ఖర్చులు పెరిగిపోయాయి. రైతులకు పెట్టుబడి దొరకడం లేదు. రైతులకు ప్రభుత్వ సహాయం అంతగా లభించడం లేదు. అందువల్ల యువకులు గ్రామాలు వదలి నగరాలకు వలసపోతున్నారు.

పై పరిస్థితుల వల్లనే నేడు వ్యవసాయం చేసేవారి సంఖ్య తగ్గుతోంది.

3. ఈ క్రింది వాక్యాలు చదవండి. వీటిని ఏ సందర్భంలో ఎవరు అన్నారు?

అ) "అన్నాయ్! ఈ లెక్క చెప్పి పడుకోకూడదా?"

జ. లేఖ రాస్తున్న రచయితను అతని తల్లి "కిరసనాయిలు దీపం పొగ నీ కళ్ళల్లో పడుతోంది. కళ్ళు జబ్బు చేస్తాయి" అంది. "పొద్దస్తమానం పనిచేశావు. పడుకోకూడదా?" అని రచయిత మేనమామ రచయితతో అన్నాడు. ఆ సందర్భంలోనే రచయిత చెల్లెలు, తనకు లెక్క చెప్పి పడుకోమని రచయితను అడిగింది.

ఆ) "అయితే ఈ రూపాయిని గుణించి అణాలు చేయి."

పనిచేస్తూ ఉంటే అనుభవం కలుగుతూ ఉంటుంది. అనుభవాన్ని మళ్ళీ ఆచరణలో పెడితే పని మరింత చక్కగా సాగుతుంది. అప్పుడు అనుభవానికి మరింత పదునూ, కాంతి లభిస్తుంది. వాస్తవ జ్ఞాన సముపార్జనా పద్ధతి ఇది. వాస్తవ జ్ఞానమే సరియైన జ్ఞానం. వాస్తవ జ్ఞానం ఎడతెగని పని ద్వారా, పరిశీలన ద్వారా లభిస్తుంది. వాస్తవ జ్ఞానం దేశకాల ప్రాంతానుగుణమై ఉంటుంది. దేశకాల ప్రాంతానుగుణంగా మారుతుంది. మన వస్త్రధారణ, వివాహాలు, పరిపాలన విధానాలు, ఈ విధంగా విభిన్న విషయాల్ని తీసుకొని మనం పరిశీలించినా, ఈ సత్యం కనిపిస్తుంది. మంచి చెడ్డలు, ఆచార వ్యవహారాలు, విధి విధానాలు అన్నీ దేశకాల ప్రాంతానుగునంగా ఎలా మారిపోతున్నాయో స్పష్టమవుతుంది. మార్పుకు అతీతమైంది ఏదీ ఈ లోకంలో లేదు.

జ. పై పేరాలో కీలకమైన పదాలు :

1) అనుభవం 2) పరిశీలన 3) ఆచరణ 4) వాస్తవ జ్ఞానం 5) దేశకాల ప్రాంతానుగుణం 6) మార్పు

పై పేరా ఆధారంగా, కింది వాక్యాలలో ఏవి సరైనవో, వాటిని (✓)గుర్తు ద్వారా గుర్తించండి.

అ) అనుభవం వల్ల మన పనితీరు మెరుగుపడుతుంది. ( ✓ )

ఆ) 'జ్ఞానం' అనేది చదివితే, వింటే లభించేది. ( ✗ )

ఇ) వాస్తవజ్ఞానం స్థిరంగా ఉండదు. అది కాలానుగుణంగా మారుతుంటుంది. ( ✓ )

ఈ) అనుభవం, పరిశీలన వల్ల వాస్తవ జ్ఞానం సిద్ధిస్తుంది. ( ✓ )

ఉ) మన ఆచార వ్యవహారాలు, విధి విధానాలు ఎప్పుడూ స్థిరంగా ఉంటాయి. ( ✗ )

5. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ) జానపదుని లేఖలో కవి ఏ ఏ విషయాలను గురించి రాశాడు?

జ. జానపదుని లేఖలో కవి రాసిన విషయాలు:

1) గ్రామాల్లో పని స్థిరంగా ఉండకపోవడంతో, లేఖ రాయడం తనకు ఆలస్యమయిందని కవి రాశాడు.

2) కవి గారి చెల్లెలు కవిని లెక్క చెప్పమని అడిగినప్పుడు జరిగిన చమత్కార సంభాషణ గురించి రాశాడు.

3) మనం నేర్చుకొనే విద్యకూ, తరువాత జీవితంలో చేయబోయే పనికి తేడా ఉంటుందని రాశాడు.

4) చదువుకున్న వాళ్ళు పట్టణాల్లో ఉద్యోగాలు చేస్తూ, తమ గ్రామాల ఉద్ధరణ విషయంలో శ్రద్ధ చేయడం లేదని రాశాడు.

5) కోటయ్య అనే రైతు చేనులో వేసిన కుప్ప, నీటిలో తడిసిపోతే, రచయిత, కోటయ్య వెళ్ళి, కష్టపడి ఆ నీటిని చేను నుండి బయటకు పంపిన విషయాన్ని రాశాడు.

6) తన వద్ద డబ్బు లేకపోవడం వల్ల తాను చదువు సాగించలేకపోయాననీ, తన మిత్రుణ్ణి తన పల్లెటూరు వచ్చి తప్పక చూసి వెళ్ళమనీ కవి రాశాడు.

ఆ) వ్యవసాయదారుల కష్టాన్ని కవి ఏమని వివరించాడు?

జ. వ్యవసాయదారుల కష్టాలు – కవిగారి వివరణ :

1) వ్యవసాయదారులు, తొలకరి కోసం ఎదురు చూడాలి. కాలువకు నీరు ఎప్పుడు వస్తుందా? అని రాత్రింబగళ్ళు ఎదురుచూడాలి.

2) చేలో విత్తనాలు చల్లి, నీటికోసం, కూలీల కోసం పోటీలు పడాలి.

3) ఆకుమళ్ళు పశువులు తొక్కకుండా రాత్రింబగళ్ళు పొలాల్లోనే వారు పడుకొని కాపలా కాయాలి.

4) జెర్రులు, తేళ్ళు, పాములు వారిని కుడుతూ ఉంటాయి.

5) విసుగూ, విరామం లేకుండా పొలాలకు వారు నీరు పెట్టాలి. పొలాలు దున్నాలి, ఊడ్చాలి. బాడి, బందా అని చూడకుండా పైరుల్ని నిత్యం చూసుకోవాలి.

6) ఎరువులు వేయాలి. కలుపులు తీయాలి. పంట పండించాలి. పంటను ఎలుకలూ, చిలుకలూ తినకుండా జాగ్రత్తపడాలి.

7) పంటను కైలు చేసి, రాశులు పోసి, ఇనాందారులకు ఫలితం అప్పగించి, వారు పట్టి చేతులతో ఇళ్ళకు తిరిగి రావాలి.

ఇ) చదువుకొన్న వాళ్ళ గురించి, పట్టణవాసుల గురించి కవి ఏమని ప్రస్తావించాడు?

జ. “చదువుకొన్న వాళ్ళు పట్నాల్లో ఉండి రూపాయిని దమ్మిడీలాగా ఖర్చుపెడతారు. వారు చదువు పూర్తికాగానే ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తారు. అందుకోసం అందరి కాళ్ళూ పట్టుకుంటారు. బ్రతకడం కోసం, స్వార్థం కోసం వారు పాట్లు పడతారు.

చదువుకున్నవారు పట్నాలలో సౌఖ్యాలు అనుభవిస్తూ కులుకుతూ ఉంటారు. వారు తమ చుట్టూ ఉన్న సంఘం ఏమయినా సరే, దేశం అధోగతికి దించుకుపోయినా సరే, పట్టించుకోరు. వారికి, వారి ఇల్లే ముఖ్యం. ప్రపంచం ఏమయినా సరే వారు లెక్క చేయరు” అని వారి గురించి కవి ప్రస్తావించాడు.

ఈ) జానపదుడు తన పట్టణం మిత్రుణ్ణి పల్లెటూరుకు ఎందుకు రమ్మని ఆహ్వానించాడు?

జ. త్వరలో క్రిస్టమస్ పండుగ వస్తోంది. క్రిస్టమస్‌కూ, సంక్రాంతికీ కాలేజీకి సెలవులు ఇస్తారు. జానపదుడు కాలేజీలో చదివేటప్పుడు ఆ పండుగలకు తన మిత్రుణ్ణి తన ఊరుకు తీసుకొనిరావాలనుకున్నాడు.

కాని జానపదుడి చదువు ఈ సంవత్సరం డబ్బు లేక సాగలేదు. అయినా తన మిత్రుడిని సెలవుల్లో తన ఊరికి రమ్మని జానపదుడు లేఖ రాశాడు.

జానపదుడి స్నేహితుడు ఆర్ద్రహృదయం కలవాడు. అటువంటివాడు తమ పల్లెటూళ్ళకు వచ్చి, అక్కడ ప్రజలు పడుతున్న కష్టాల్ని, నష్టాల్ని తొలగించగలిగితే, మానవ సంఘానికి ఎంతో ఆనందం కలుగుతుంది.

తన మిత్రుడు తమ గ్రామం వచ్చి, తాము పడే కష్టాల్ని తెలుసుకుంటాడనే ఉద్దేశ్యంతోనే, జానపదుడు తన మిత్రుణ్ణి తన ఊరుకు రమ్మని ఆహ్వానించాడు.

ఉ) బోయి భీమన్న గురించి సొంతమాటల్లో రాయండి.

జ. బోయి భీమన్నగారు 1911లో తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు గ్రామంలో పేద దళిత కుటుంబంలో జన్మించాడు. ఆ రోజుల్లో అంటరానితనం రాజ్యము ఏలుతోంది. భీమన్నగారు ఎంతో కష్టపడి చదువుకొని, గాంధీజీ, అంబేద్కర్ బోధనలతో ప్రభావితుడై, అస్పృశ్యతను తన రచనల ద్వారా పోగొట్టాలని సుమారు 70 రచనలు చేశాడు.

భీమన్నగారు మేధావి. ఈయన “పాలేరు” నాటకం రచన ద్వారా ప్రేరణ పొందిన ఎందరో పేదలూ, దళితులూ, తమ పిల్లలచే పాలేరుతనం మాన్పించారు. వారి పిల్లలను బడులకు పంపి చదివించి వారిని ఉద్యోగుల్ని చేశారు.

కేంద్ర ప్రభుత్వము భీమన్న గారికి పద్మశ్రీ, పద్మభూషణ్ బిరుదుల నిచ్చింది. ‘గుడిసెలు కాలిపోతున్నాయ్’ అన్న వీరి రచనకు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. భీమన్న గార్కి ఆంధ్రవిశ్వవిద్యాలయం “కళాప్రపూర్ణ” బిరుదునిచ్చింది. భీమన్నగార్కి “రాజ్యలక్ష్మి అవార్డు” వచ్చింది.

భీమన్నగారు బడుగుల, దళితుల జీవితాల గురించి రాసిన గొప్ప విద్యావేత్త. రచయిత, జర్నలిస్టు.

## వ్యక్తీకరణ–సృజనాత్మకత

**1. క్రింది ప్రశ్నలకు ఆలోచించి ఐదేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

అ) “ఏమి పని లేకపోవడమే బద్ధకానికి కారణం” దీనిపై మీ అభిప్రాయం తెల్పండి.

జ. తగిన పని చేతిలో లేకపోతే, బద్ధకం వస్తుంది అన్నది సరియైన మాట. అసలే పనిలేకపోతే, ఆ వ్యక్తికి పూర్తిగా బద్ధకం వస్తుంది. తినడం, పడుకోవడం లేదా ఏదో వినోదంతో కాలం వెళ్ళదీయడం జరుగుతుంది.

అలాకాక, చేతిలో పని ఉంటే, బద్ధకం లేకుండా ఆ పనిని కష్టపడి పూర్తి చేస్తాం. కాబట్టి పని ఏమీ లేకపోతే బద్ధకం వస్తుంది అన్న మాట నిజం.

ఆ) “కాలం చాలా విలువైంది” ఎందుకు?

జ. కాలం విలువయింది. గడచిపోయిన క్షణం తిరిగి రాదు. తాను చేద్దామనుకున్న పనిని త్వరగా ముగించాలి. రేపు చేద్దాము అనుకుంటే, వీలుకాదు. మన ఆయుర్దాయం చాలా పరిమితంగా ఉంటుంది. ఎంతకాలం బ్రతుకుతామో తెలియదు.

ఒక వ్యక్తికి తన కాలాన్ని వ్యర్థం చేస్తే అతని జీవితమే వ్యర్థం అవుతుంది. ముఖ్యంగా విద్యార్థులు చదువుకొనే సమయంలో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చదువవలసిన సమయంలో చదవాలి. ఆడవలసిన సమయంలో ఆడాలి. నిద్రించవలసిన సమయంలో నిద్రించాలి. డబ్బు ఇచ్చినా జరిగిపోయిన కాలం తిరిగి రాదు.

ఇ) చదువుకున్న వాళ్ళంతా తమ కష్టఫలాన్ని తింటూ, పట్నాలలో సౌఖ్యాలు అనుభవిస్తూన్నారన్న రచయిత అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?

జ. చదువుకొన్న వారికి మంచి ఉద్యోగాలు వస్తాయి. అటువంటి వారు పట్నాలలోనే పని చేయవలసి ఉంటుంది. సహజంగా గ్రామాల్లో కంటె పట్నాలలో సౌఖ్యాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి చదువుకున్నవారు నగరాలకు చేరి, ఏవో పదవులలో ఉండి, సౌఖ్యాలు అనుభవిస్తున్నారు అన్నది నిజం.

కాని చదువుకున్నవారు అంతా, సుఖాలు అనుభవించడం లేదు. కొందరు మరింత కష్టపడి పనిచేసి, పరిశోధనలు సాగిస్తున్నారు. రాత్రింబగళ్ళు డాక్టర్లుగానో, ఇంజనీర్లుగానో, ఆఫీసర్లు గానో, శాస్త్ర పరిశోధకులు గానో, కొందరు చదువుకున్నవారు సహితం కష్టపడుతున్నారు. కొందరు నిరుద్యోగంతో, చిన్న ఉద్యోగాలతో పట్నాలలో ఇరుకు గదుల్లో ఉంటూ బాధలు అనుభవిస్తున్నారు. కాని పట్నాలలో ఉండే వారు గ్రామాభివృద్ధికి సాయం చేయడం లేదన్నది నిజం.

ఈ) “కష్టం ఒకళ్ళది. ఫలితం మరొకళ్ళది” అని అనడంలో రచయిత ఉద్దేశం ఏమై ఉంటుంది?

జ. సామాన్యంగా పల్లెటూళ్ళలో భూకామాందులు తమ పొలాలను తాము సేద్యం చేసుకోకుండా, రైతులకు వాటిని కౌలుకు ఇస్తారు. ఆ రైతులు సంవత్సరం అంతా రాత్రింబగళ్ళు కష్టపడి, ఆ పొలాలను దున్ని, ఊడ్చి, పంటలు పండిస్తారు.

రైతు ముందుగా పండిన పంటలలో ఇనాందారులకు కౌలు ప్రకారం శిస్తు చెల్లిస్తాడు. శిస్తు చెల్లించగా మిగిలిన ధాన్యం అతనికి పెట్టుబడులకు సరిపోతుంది. రైతుకు ఏమీ మిగలదు. ఏమీ కష్టపడని ఇనాందారుకు మాత్రం ఫలితం పూర్తిగా అందుతుంది.

దీనినే దృష్టిలో పెట్టుకొని, రైతులు కష్టపడుతున్నారనీ, కానీ దాని ఫలితం ఇనాందారుకు లభిస్తోందనీ చెప్పడమే రచయిత ఉద్దేశమై ఉంటుంది.

ఉ) “పల్లెటూళ్ళు మానవ సంఘానికి ఈయగల ఆనందాన్ని చూసే తెలుసుకోవాలి” అని కవి ఎందుకన్నాడు?

జ. పల్లెటూళ్ళు మానవ సంఘానికి అంటే మానవులకు ఆనందాన్ని ఇస్తున్నాయన్న మాట, నూటికి నూరుపాళ్ళూ సత్యము. పల్లెలు మానవులకు ఏ విధంగా ఆనందాన్ని ఇస్తున్నాయో తెలుసుకోవాలంటే ఆ పల్లెటూళ్ళకు వెళ్ళి చూస్తేనే మనకు తెలుస్తుంది.

మానవులకు కావలసిన తిండి, బట్ట మనకు గ్రామాల నుండే వస్తోంది. మనకు బియ్యం, గోధుమలు వగైరయకా తిండి గింజలను గ్రామాల్లోని రైతులే పండించి ఇస్తున్నారు. మనకు కావలసిన కూరగాయలనూ రైతులే గ్రామాల్లో పండిస్తున్నారు.

మనకు కాఫీ టీలు కావాలి. దానికి కావలసిన పాలు మనకు గ్రామాల్లో పెరిగే పశువుల నుండే లభిస్తున్నాయి. మనం కట్టుకొనే బట్టలు సహితం, మన గ్రామాల్లో పండే పత్తి నుండే వస్తున్నాయి.

మనకు కావలసిన స్వచ్ఛమైన నీరు, గాలి, ఎండ, మనకు గ్రామాలలోనే లభిస్తోంది. అందువల్లే కవి పల్లెటూళ్ళను చూసి, అవి మానవ సంఘానికి ఈయగల ఆనందాన్ని తెల్సుకోవాలని అన్నాడు.

ఊ) "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని వివరిస్తూ రాయండి.

జ. చదువుకున్నవాళ్ళు అందరూ గ్రామస్థులు కష్టపడి పండించిన ఫలాన్నే తింటున్నారు. వారు పట్నాలలో ఉంటూ అన్ని సౌకర్యాలూ అనుభవిస్తున్నారు. హాయిగా పట్టుపరుపులపై ఎ.సి. గదుల్లో సుఖంగా నిద్రిస్తున్నారు.

కానీ వారు తమకు ఎంతో కష్టపడి పంటలు పండించి ఇస్తున్న గ్రామాల్లో ఉన్న రైతులను గురించి, ఆ గ్రామాలలోని అసౌకర్యాలను గురించి, పట్టించుకోవడం లేదు. గ్రామాలలో విద్యావైద్య సదుపాయాలు లేవు. ప్రయాణ సౌకర్యాలు లేవు. రోడ్లు లేవు.

అందుకే తమ కష్టఫలితాన్ని అనుభవిస్తున్న పట్నవాసులు, తమ గ్రామాల గురించి పట్టించుకోవడం లేదని, పల్లెటూళు ్ళ కన్నీరు విడుస్తున్నాయి. అనగా పల్లె ప్రజలు దుఃఖిస్తున్నారని భావం.

2. కింది ప్రశ్నలకు ఆలోచించి పదేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

జ. పల్లెటూళ్ళు సుభిక్షంగా ఉంటేనే, దేశం సుభిక్షంగా ఉంటుంది. అలాంటి పల్లెటూళ్ళు రోజు రోజుకూ తమ ఉనికినీ, సంస్కృతినీ, ఆత్మనూ కోల్పోతున్నాయి. ఇందుకు గల కారణాలు ఏమై ఉంటాయి? ఇవి కళకళలాడాలంటే మనం ఏం చేయాలి?

జ. 'పల్లెటూళ్ళు సుభిక్షంగా ఉంటే, దేశం సుభిక్షంగా ఉంటుంది' అన్నమాట పూర్తిగా నిజం.

గ్రామాల్లో పంటలు పండించే రైతులకు వ్యవసాయం కిట్టుబాటు కావట్లేదు. అతివృష్టి అనావృష్టి వల్ల, చీడపీడల వల్ల వారికి వ్యవసాయం వల్ల వచ్చే ఆదాయం బాగా తగ్గిపోయింది. అదీగాక ఎరువులూ, పురుగుమందులూ, కూలీల ధరలూ పెరిగిపోయాయి. ధాన్యం, పత్తి, కొబ్బరి, గోధుమ ధరలు రైతులకు కిట్టుబాటుగా లేవు. అందువల్లనే రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి. రైతులు వ్యవసాయం విడిచి, నగరాలకు కూలీలుగా వలసలు వెళ్ళిపోతున్నారు.

అదీగాక గ్రామాల్లో పిల్లలకు చదువులూ, ఉద్యోగాలూ లేవు. తగిన వైద్యసదుపాయాలు లేవు. అందువల్ల గ్రామాల నుండి వలసలు పెరిగిపోయాయి. రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఋణగ్రస్తులు అవుతున్నారు. అప్పులు తీర్చలేక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల పిల్లలకు ఎవరూ ఆడపిల్లలను ఇచ్చి పెళ్ళి చేయడం లేదు. పల్లె ప్రజలు నగరవాసులను చూసి, కాన్వెంటు చదువులు చదువుతున్నారు. వేషభాషలు మారుస్తున్నారు. పల్లెల సంస్కృతిని వారు మరచిపోతున్నారు.

**గ్రామీణాభివృద్ధికి కర్తవ్యం :** రైతులకు ప్రభుత్వం ఉచితంగా అప్పులు ఇచ్చి, వారికి సలహాలు అందించి, ఆదాయం పెరిగేలా చూడాలి. గ్రామాలలో విద్యావైద్య రవాణా సౌకర్యాలు పెంచాలి. వ్యవసాయం లాభసాటిగా ఉండేలా చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో కూలీలకు ఉపాధి సౌకర్యాలు పెంచాలి. రైతులు పండించే పంటలకు, సరయిన విలువ లభించేలా చూడాలి.

ఆ) 'పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికీ పుట్టిళ్ళు' దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

జ. పల్లెటూళ్ళలో జీవితం ప్రశాంతంగా ఉంటుంది. చక్కని గాలి, ఎండ, ప్రతి ఒక్కరికీ లభిస్తుంది. అక్కడ చక్కని ప్రకృతి శోభ ఉంటుంది. పచ్చని పొలాలు కలకలలాడుతూ, గాలికి తలలాడిస్తూ గ్రామ ప్రజలను సుఖసంతోషాలతో ముంచెత్తుతాయి.

ప్రజలందరికీ పాడి పంటలు ఉంటాయి. పొయ్యి కిందికీ, పొయ్యి మీదికీ, వారికి కావలసినవన్నీ అక్కడే దొరుకుతాయి. గ్రామంలో చేతివృత్తుల వారు ఒకర్ని ఒకరు, అన్నదమ్ములుగా భావిస్తూ పరస్పరం ఒకరికొకరు సాయపడతారు.

పల్లెల్లో ఒకరి ఇంట్లో పెళ్ళయితే, ఊరందరికీ అది పండుగ. పల్లెల్లో ముఖ్యంగా సంక్రాంతి పండుగకు ముగ్గులు, గొబ్బిళ్ళు, భోగి మంటలు, సంక్రాంతి ప్రభలు మహావైభవంగా తీర్థాలూ సాగుతాయి. హరిదాసులు, గంగిరెద్దులు, పగటివేషధారులూ, వారి చక్కని పాటలూ ఆనందాన్ని ఇస్తాయి.

గ్రామీణులు ఆనందంగా నవ్వుతూ కలకలలాడుతూ ఒకరిని ఒకరు బంధుత్వంతో పలకరించుకుంటూ, కష్టసుఖాల్లో అందరూ పాలు పంచుకుంటారు. గ్రామాలు పాడిపంటలకు నిలయాలు. అవి ప్రకృతి రమణీయతకు పుట్టిళ్ళు.

3) కింది అంశాల గురించి సృజనాత్మకంగా/ప్రశంసిస్తూ రాయండి.

అ) మీరు చూసిన పల్లెటూరులోని మనుష్యుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రుడికి లేఖ రాయండి.

జ. రాజమండ్రి,

ది. 10-4-2015

మిత్రుడు రంగారావుకు/స్నేహితురాలు కవితకు,

స్నేహితురాలు కవితకు,

నీ లేఖ అందింది. ఈ మధ్య నేను మా అన్న పెళ్ళికి 'కొమరగిరి పట్టణం' అనే తూర్పు గోదావరి జిల్లా అల్లవరం మండలంలోని ఒక పల్లెటూరికి వెళ్ళాను. ఆ పల్లెటూరిలో సుమారు 16 వేల మంది జనాభా ఉన్నారట. సుమారు 20 వేల ఎకరాలలో వరిపంట, ఐదు ఆరువేల ఎవరాలలో కొబ్బరి తోటలు ఆ ఊరిలో ఉన్నాయట.

ఊళ్ళో అన్ని కులాల వారూ, అన్ని వృత్తుల వారూ ఉన్నారు. ఆ పెళ్ళి చేయించే పురోహితుణ్ణి, ఆ ఊరి కాపుగారు 'బాబయ్యగారూ' అని ప్రేమగా పిలిచేవాడు. ప్రజలు ఎక్కువగా పేర్లు పెట్టికాక, పెద్దమ్మ, పిన్నమ్మ, అక్క, బావ, మొదలయిన వరుసలు పెట్టి ప్రేమగా పిలుచుకున్నారు. ఆ గ్రామస్తుల ఐక్యత చూస్తే ఆనందం వేసింది.

ఇంక ఆ పల్లెటూరిలో ప్రకృతి శోభ, మహాద్భుతం. ఊళ్ళో పంటకాలువలూ, చెరువులూ ఉన్నాయి. పంటచేలు గాలికి తలలాడిస్తూ, మనల్ని పిలుస్తున్నట్లుంటాయి. కొబ్బరి తోటల్లో చెట్లు, నిండుగా గెలలతో కలకలలాడుతుంటాయి. కొబ్బరిచెట్టు, కల్పవృక్షం లాంటిది.

అదీగాక ఈ ఊరి ప్రక్కనే కౌశికీ నది, దాని పక్కగా బంగాళాఖాతం ఉంది. ఆ సముద్ర కెరటాల శోభ వర్ణించడం అసాధ్యం. సముద్రతీరాన సరుగుడు తోటలు, ఏవో పాటలు పాడుతూ ఉంటాయి.

పల్లెలు, దేశ సౌభాగ్యానికి నట్టిళ్ళు. ప్రశాంత జీవితానికి పుట్టిళ్ళు, ఉంటాను. లేఖ రాయి.

ఇట్లు,

నీ మిత్రుడు / మిత్రురాలు,

గోపాలరావు / రాధ.

చిరునామా
పి. రంగారావు / పి. కవిత,
లేదా పి. వరప్రసాద్,
గాంధీరోడ్డు, వరంగల్లు (ఆంధ్రప్రదేశ్)

ఆ) ఈ పాఠం ఆధారంగా కొన్ని నినాదాలు. సూక్తులు రాయండి.

**జ. 1. నినాదాలు :**

1) పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు.
2) కష్టం రైతులదీ, సుఖం పట్నం బాబులది.
3) కష్టం రైతులదీ. ఫలితం కామందులదీ.
4) వెనక్కి తిరిగి చూడు నిన్ను పోషిస్తున్న పల్లెను కాపాడు.
5) పల్లెను మరచినోడు, తల్లిని మరచినోడు, కృతఘ్నులే.

**2. సూక్తులు :**

1) బిడ్డల సాన్నిధ్యాన్ని తల్లులు అనుభవించే ఆనందం, అనిర్వచనీయం.
2) పట్నాల్లో రూపాయిని దమ్మిడీలాగా ఖర్చు చేస్తారు.
3) చదువు అవ్వగానే ఎవరికైనా ఉద్యోగాల దేవుళ్ళాట తప్పదు.
4) చాలామంది చదువుకున్నవాళ్ళకు, దేశం అధోగతికి దించుకుపోయినా, చీమకుట్టిన చందం అయినా ఉండదు.
5) మన ఇల్లు ఉండి, తక్కిన ప్రపంచం అంతా మునిగిపోతున్నా, మనం లెఖ్ఖ చేయం.
6) ప్రజా సముదాయం కోరే ప్రత్యక్ష ఫలం, ఆడంబరం కాదు.
7) 'కష్టం ఒకళ్ళది, ఫలితం మరొకళ్ళది.'
8) "డబ్బులేని చదువు ఇబ్బందుల చేటు."
9) కాలం జరిగిపోయే కొద్దీ, స్నేహాలు పాతబడి పోతూ ఉంటాయి.
10) కొత్త పరిచయాలు కలిగే కొద్దీ, పాత పరిచయాలు అడుగున పడిపోతూ ఉంటాయి.

**భాషాంశాలు**

**పదజాలం**

**1. కింది పదాలు చూడండి. వీటికి సంబంధించిన పదాలతో కలపండి.**

ఉదా: రైల్వేస్టేషను, ..............., ................ చేరుకోవడం.

జ. రైల్వేస్టేషను, టిక్కెట్లు, ప్రయాణం, చేరుకోవడం.

అ) వర్షాకాలం, ..............., ..............., ధాన్యం.

జ. వర్షాకాలం, వర్షాలు, సేద్యం, ధాన్యం.

ఆ) మడిదున్నడం, ..............., ............... పంట.

జ. మడిదున్నడం, నాగలి, రైతు, పంట.

ఇ) పాఠశాల, ..............., ............... జీవితంలో స్థిరపడడం.

జ. పాఠశాల, గురువులు, విద్యాబోధన, జీవితలో స్థిరపడడం.

ఈ) లేఖ, ..............., ............... చేరడం.

జ. లేఖ, పోస్టాఫీసు, పోస్టుమేన్, చేరడం.

ఉ) పనిచేయడం, ..............., ............... ఆనందంగా జీవించడం.

జ. పనిచేయడం, శ్రద్ధ, ఫలితం, ఆనందంగా జీవించడం.

**2. కింది పదాలను ఉపయోగించి, సొంతవాక్యాలు రాయండి.**

అ) పొద్దస్తమానం = పగలంతా

జ. నా తమ్ముడు పొద్దస్తమానం కష్టపడి పనిచేస్తాడు.

ఆ) చమత్కారం = నేర్పు

జ. మా గురువు గారు మంచి చమత్కారంగా కబుర్లు చెపుతారు.

ఇ) సాన్నిధ్యం = సామీప్యం, ఎదురు

జ. దేవుని సాన్నిధ్యంలో అందరూ సమానులే

ఈ) కష్టఫలం = శ్రమకు ఫలితం

జ. అతివృష్టి వల్ల పంటలు పాడయి, నాకు కష్టఫలం దక్కలేదు.

ఉ) కడుపులు మాడ్చుకొను = పస్తులుండడం

జ. నా తల్లిదండ్రులు వారి కడుపులు మాడ్చుకొని నాకు చదువు చెప్పిస్తున్నారు.

ఊ) అడుగున పడిపోవు = కనిపించకుండా పోవు

జ. కలెక్టరు గారికి నేను ఇచ్చిన అర్జీ, అడుగునపడిపోవడం జరిగింది.

**3. కింది పదాలు / వాక్యాలను వివరించి రాయండి.**

అ) పురిటిలోనే సంధి కొట్టడం :

జ. పిల్లవాడు పుట్టిన నాటి నుండి, పదిరోజుల వరకూ, 'పురుడు' రోజులు అంటారు. ఆ రోజులలోనే 'సంధి కొట్టడం' అంటే సన్నిపాత రోగము రావడం. సన్నిపాత రోగం వస్తే మరణం తప్పదు. కాబట్టి "పురిట్లోనే సంధి కొట్టడం" అనే లోకోక్తిని, "పని ప్రారంభించగానే, ఆ పనికి విఘ్నం కలిగి ఆ పని చెడిపోవడానికి" బదులుగా వాడతారు.

ఆ) కలుపుదీయడం

జ. పైరులో కలిసి మొలకెత్తే పనికిరాని గడ్డి మొక్కలను "కలుపు" అంటారు. 'పైరు' సక్రమంగా ఏపుగా పెరగాలంటే, పైరులో మొలిచిన కలుపు మొక్కలను తీసి పారవేయాలి. రైతులు వరి పొలాల్లో, వరి బాగా పెరగడానికి, చెత్త మొక్కలను ఏరి తీసి పారవేయిస్తారు. దీనినే 'కలుపుదీయడం' అంటారు.

ఇ) కలుపుదీయడం

జ. పైరులో కలిసి మొలకెత్తే పనికిరాని గడ్డి మొక్కలను "కలుపు" అంటారు. 'పైరు' సక్రమంగా ఏపుగా పెరగాలంటే, పైరులో మొలిచిన కలుపు మొక్కలను తీసిపారవేయాలి. రైతులు వరి పొలాల్లో, వరి బాగా పెరగడానికి, చెత్త మొక్కలను ఏరి తీసి పారవేయిస్తారు. దీనినే 'కలుపుదీయడం' అంటారు.

ఇ) గ్రామోద్ధరణం

జ. "గ్రామోద్ధరణం" అంటే గ్రామాలను ఉద్ధరించడం. 'ఉద్ధరించడం' అంటే పైకెత్తడం, బాగుచేయడం అని భావం. గ్రామాలలో త్రాగడానికి రక్షిత మంచినీటి సౌకర్యము, వైద్యవిద్యా సదుపాయాలు, పోష్టలు, బ్యాంకింగ్, రవాణా వంటి సదుపాయాలు కల్పించి, గ్రామాలను అన్ని విధాలా బాగు చేయడాన్ని 'గ్రామోద్ధరణం' అంటారు.

ఈ) ఉన్నదంతా ఊడ్చుకుపోవడం.

జ. ఊడ్చుకుపోవడం అంటే పూర్తిగా నాశనం కావడం. అధిక వర్షాలు, గాలివాన, వంటి ఉపద్రవాలతో పంటలు నష్టపోగా, ఇంతలో వరదలు, ఉప్పెనలు వంటివి వచ్చి, పూర్తిగా పంటలు కొట్టుకుపోవడం వంటివి జరిగితే "ఉన్నదంతా ఊడ్చుకుపోయిందని" అంటారు. పూర్తిగా నష్టం కలిగించిందని భావం.

వ్యాకరణాంశాలు

1. కింది వాక్యాల్లోని సంధులను విడదీసి, సంధి సూత్రంతో సమన్వయం చేయండి.

అ) ఆహాహా! ఎంత వైపరీత్యము!

జ. ఆహాహా = ఆహా + ఆహా = ఆమ్రేడిత సంధి

సమన్వయం : ఆహా, ఆహా అని విడదీస్తే, రెండవసారి వచ్చిన 'ఆహా' అనేది ఆమ్రేడితం అవుతుంది. 'ఆహా' అనేది మొదటి పదం. ఆహా చివర 'ఆ' అనే అచ్చు ఉంది. ఆ అచ్చుకు, 'ఆహా' అనే ఆమ్రేడితం పరమయ్యింది. కాబట్టి సంధి వచ్చి 'ఆహాహా' అనే రూపం తయారయ్యింది.

ఆ) జంతు ప్రదర్శనశాలలో ఏమేమి చూశావు?

జ. ఏమేమి = ఏమి + ఏమి = ఆమ్రేడిత సంధి

ఇక్కడ ఇత్వసంధి వచ్చింది.

ఆమ్రేడిత సంధి సూత్రం : ఏమ్యాదుల ఇకారానికి సంధి వైకల్పికంగా వస్తుంది.

ఉదా : ఏమేమి = సంధి వచ్చిన రూపం

ఏమియేమా = సంధి రాని రూపం (యడాగమం వచ్చింది)

సమన్వయం : ఏమి, ఏమి అన్నప్పుడు – రెండవ సారి వచ్చిన 'ఏమి'ని, ఆమ్రేడితం అంటారు. ఇది ఆమ్రేడితం పరమైతే వచ్చిన సంధి. కాబట్టి ఇది 'ఆమ్రేడిత సంధి'.

'ఏమి' అన్నది ఏమ్యాదులలోని పదం. 'ఏమి' అన్నచోట చివర 'ఇకారం' ఉంది. దానికి పై సూత్రం వల్ల సంధి ఒకసారి వస్తుంది. అప్పుడు 'ఏమేమి' అవుతుంది. సంధిరాకపోతే, 'ఏమియేమి' అవుతుంది.

ఇ) అక్కడక్కడ కొన్ని సమస్యలు తలెత్తవచ్చు.

జ. అక్కడక్కడ = అక్కడ + అక్కడ = ఆమ్రేడిత సంధి

ఆమ్రేడిత సంధి సూత్రం : అచుచనకు ఆమ్రేడితం పరమైతే, సంధి తరచుగా వస్తుంది.

సమన్వయం : అక్కడ, అక్కడ అనే వాటిలో రెండవ సారి వచ్చిన 'అక్కడ' అనేది, ఆమ్రేడితం. మొదటి 'అక్కడకు చివర అచ్చు ఉంది. దానికి ఆమ్రేడితం పరమైంది. కాబట్టి సంధి జరిగి, 'అక్కడక్కడ' అనే రూపం ఏర్పడింది.

ఈ) వెన్నెల పట్టపగలును తలపిస్తున్నది.

జ. పట్టపగలు = పగలు + పగలు = ఆమ్రేడిత సంధి

ఆమ్రేడిత సంధి సూత్రం : ఆమ్రేడితము పరమైనపుడు కడాదుల తొలియచ్చు మీది వర్ణాలకెల్లా అదంతమైన ద్విరుక్త టకారం వస్తుంది.

సమన్వయం : పగలు, పగలు అని విడదీసినపుడు, రెండవసారి వచ్చిన 'పగలు' అనేది, ఆమ్రేడితం అవుతుంది. పై సూత్రం ప్రకారం ఆమ్రేడితం పరమయినపుడు, 'పగలు' లోని 'ప' తర్వాతి హల్లులు పోయి, 'ట్ట' వస్తుంది. అపుడు 'పట్టపగలు' అని ఏర్పడుతుంది.

2. కింది వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చండి.

అ) రాము పాఠం చదివాడు. రాము పాఠం అర్థం చేసుకున్నాడు.

జ. రాము పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.

ఆ) వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.

జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేసి, మందులు ఇస్తాడు.

ఇ) అక్క టీవీ చూస్తున్నది. అక్క నృత్యం చేస్తున్నది.

జ. అక్కట టీవీ చూస్తూ నృత్యం చేస్తున్నది.

గమనిక : పై ఉదాహరణలలో రెండు వాక్యాలను ఏకవాక్యంగా కలిపినపుడు 'సంశ్లిష్టవాక్యాలు' ఏర్పడ్డాయి అని మీరు గ్రహిస్తారు.

3) కింది వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చండి.

అ) రామకృష్ణుడు గురువు. వివేకానందుడు శిష్యుడు.

జ. రామకృష్ణుడు గురువు, వివేకానందుడు శిష్యుడు.

సమన్వయం : పై రెండు వాక్యాలు సమప్రాధాన్యం కలవి. అందువల్ల అవి కలిపితే, 'సంయుక్త వాక్యం' అవుతుంది.

ఆ) సీత సంగీతం నేర్చుకుంటున్నది. సీత నృత్యం నేర్చుకుంటున్నది.

జ. సీత సంగీతం, నృత్యం నేర్చుకుంటున్నది.

సమన్వయం : పై వాక్యాలు రెండూ సమప్రాధాన్యం కలవి. అందువల్ల అవి కలిపితే 'సంయుక్త వాక్యం' అవుతుంది.

ఇ) రంగారావుకు పాడటమంటే ఆసక్తి. రంగారావుకు వినడమంటే విరక్తి.

జ. రంగారావుకు పాడటమంటే ఆసక్తి, వినడమంటే విరక్తి.

సమన్వయం : పై రెండు వాక్యాలూ సమప్రాధాన్యం కలవి. అందువల్ల అవి కలిపితే "సంయుక్త వాక్యం" ఏర్పడింది.

ఈ) శ్రీను బడికి వచ్చాడు. జాన్‌రెడ్డి బడికి వచ్చాడు, హస్మత్ బడికి వచ్చాడు.

జ. శ్రీను, జాన్‌రెడ్డి, హస్మత్ బడికి వచ్చారు.

సమన్వయం : పై మూడు వాక్యాలూ సమప్రాధాన్యం కలవి. అవి ఏకవాక్యంగా కలపడం వల్ల, 'సంయుక్తవాక్యం' ఏర్పడింది.

ఉ) ఆయన కవి, ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.

జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సమన్వయం : పై మూడు వాక్యాలూ సమప్రాధాన్యం కలవి. వాటిని ఏకవాక్యంగా కలపడం వల్ల 'సంయుక్త వాక్యం' ఏర్పడింది.

4. ప్రాతాది సంధి :

1. కింద గీత గీసిన పదాలను విడదీయండి. మార్పులు గమనించండి.

అ) <u>పూరెమ్మ</u> అందంగా ఉన్నది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| జ. పూరెమ్మ | = | పూవు | + | రెమ్మ | = | పూరెమ్మ |

ఆ) గురుశిష్యులు <u>పూఁదోటకు</u> వెళ్ళారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| జ. పూఁదోట | = | పూవు | + | తోట | = | పూఁదోట |

ఇ) రవికి పాల <u>మీఁగడ</u> అంటే చాలా ఇష్టం.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| జ. మీఁగడ | = | మీదు | + | కడ | = | మీఁగడ |

ఈ) కొలనులో కెందామరలు కొత్తశోభను వెదజల్లుతున్నాయి.

జ. కెందామరలు = కెంపు + తామరలు = కెందామరలు

మీరు చేసిన సంధి విచ్ఛేదనలు సరిచూసుకోండి.

అ) పూవు + రెమ్మ ఆ) పూవు + తోట ఇ) మీదు + కడ = మీగడ ఈ) కెంపు + తామరలు

**గమనిక :**

1) ఈ నాలుగు సంధి పదాల్లోనూ మొదటి పదంలోని మొదటి అక్షరం తర్వాత ఉన్న వర్ణం లోపించడం తెలుస్తోంది.

2) అది కాక, పరుషాలు క,త అనేవి సరళాలుగా అంటే గ, ద లుగా మారడం అవగతమవుతోంది. పై ఉదాహరణములను బట్టి ప్రాతాది సంధి నియమాన్ని ఈ విధంగా అర్థం చేసుకోవచ్చు.

ప్రాతాది సంధి సూత్రం :

1) సమాసాల్లో ప్రాతాదుల తొలి అచ్చు మీది వర్ణాలకు లోపం బహుళంగా వస్తుంది.

2) లోపం రాగా మిగిలిన అక్షరానికి, పరుషాలు పరమైతే 'నుగాగమం' వస్తుంది. నుగాగమం అంటే 'ను' (లేక)న్.... ఈ నుగాగమంలోని 'న్' అరసున్న రూపంలో కాని, నిండుసున్న రూపంలో కాని వస్తుంది.

ఉదా : మీఁగడ = (మీదు + కడ)

ప్రాతాదిలోపం వస్తే మీ + కడ అవుతుంది. తరువాత నుగాగమం వచ్చి, 'ఆ'ను – అరసున్నగా మారి, 'మీఁగడ' అయ్యింది.

ప్రాతాదులు అంటే ఏవి?

జ. ప్రాతాదులు అంటే ప్రాత మొదలయిన మాటలు.

1) ప్రాత 2) లేత 3) క్రొత్త 4) క్రిందు 5) కెంపు 6) చెన్ను మొదలయినవి.

**భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని**

అందమైన పల్లెటూరు ఎలా ఉంటుందో ఊహించండి. ప్రకృతి శోభలతో అలరారే అలాంటి గ్రామసీమ చిత్రాన్ని సేకరించండి. దాన్ని వర్ణిస్తూ వివరాలను రాసి ప్రదర్శించండి. మీ మిత్రులు కూడా ఇల్లాగే రాస్తారు కదా! వీటితో "అందమైన గ్రామ సీమలు" అనే పుస్తక సంకలనం చేయండి. దానికి ముఖచిత్రం కూడా గీయండి. విషయసూచిక, ముందు మాట రాసి ప్రదర్శించండి.

జ. **'అందమైన గ్రామ పొరులు'**

విషయ సూచిక :

1) గ్రామంలో చెరువు అందం 2) వరిపొలాలు – వాటి చక్కదనం 3) చెఱకు పొలాలు

4) గ్రామంలో సంతలలో హడావిడి 5) అమ్మవారి కోవెలలో సంబరం 6) రామాలయం–కల్యాణ వైభవం

7) గ్రామంలో బడి 8) పంట కాలువ – లాకు 9) గ్రామ పెద్దల రచ్చబండ

**ముందుమాట**

'గ్రామసీమలు దేశ సౌభాగ్యానికి పట్టుకొమ్మలు' అని గాంధీజీ చెప్పిన మాట అక్షరాలా నిజం. ప్రకృతి శోభను దర్శించాలంటే, గ్రామ సీమలకు పోవడాన్ని మించిన విహారయాత్ర ఉండదు. అందులోనూ మా ఊరు పాడి పంటలకు నిలయం. మా గ్రామం ప్రక్క నుండే, పెద్ద పంటకాలువ ప్రవహిస్తూ ఉంటుంది. దానిలో పొద్దున్నా, సాయంకాలం, మేము ఈతలు కొడతాం. ఈత, మంచి వ్యాయామ సాధనం. మా ఊరిలో రామాలయం, దాని పరిసరాలూ చూడముచ్చటగా ఉంటాయి.

ఊళ్ళో వరిచేలు గాలికి ఊగుతూ అతిథులను చేతులతో రమ్మని పిలుస్తూ ఉన్నట్లు ఉంటాయి. ఆ పైరుగాలి పదిరోజులు తగిలితే, ఎంత రోగమైనా పారిపోవాల్సిందే. మా పల్లె బడిలో గురువులు గొప్ప ఆదర్శమూర్తులు. మమ్మల్ని తీర్చిదిద్దుతున్న వాళ్ళు మహోన్నత విజ్ఞాన మూర్తులు. ఇక్కడ పిల్లలంతా ఆటపాటలతో కలిసిమెలిసి ఉంటాం. మా ఊరిలో కులమత భేదాలు లేవు. మద్యపానం లేదు. ఇదో ఆదర్శగ్రామం. దీని పేరు "గాంధీపురం" వివరాలకు పుస్తకం తిరగేయండి.

అదనపు సమాచారం

అ) పాఠంలోని మరికొన్ని ముఖ్య సంధులు.

1. నెచ్చెలి = నెఱ + చెలి – ప్రాతాది సంధి
2. మాయమ్మ = మా + అమ్మ – యడాగమ సంధి

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3. | మామయ్య | = మామ | + | అయ్య | – అత్వసంధి |
| 4. | స్వార్థాన్ని | = స్వ | + | అర్థాన్ని | – సవర్ణదీర్ఘ సంధి |
| 5. | సంవత్సరాది | = సంవత్సర | + | ఆది | – సవర్ణదీర్ఘ సంధి |
| 6. | చైత్రారంభం | = చైత్ర | + | ఆరంభం | – సవర్ణదీర్ఘ సంధి |
| 7. | గ్రామోద్ధరణము | = గ్రామ | + | ఉద్ధరణము | – గుణసంధి |
| 8. | పట్నాలు | = పట్నము | + | లు | – లులన సంధి |
| 9. | సౌఖ్యాలు | = సౌఖ్యము | + | లు | – లులన సంధి |
| 10. | మనోహరము | = మనః | + | హరము | – విసర్గ సంధి |
| 11. | పల్లెటూరు | = పల్లె | + | ఊరు | – టుగాగమసంధి |

**ఆ) పాఠంలోని మరికొన్ని ప్రకృతి–వికృతులు (అదనం) :**

| ప్రకృతి | – | వికృతి |
|---|---|---|
| 1) ఆశ్చర్యము | – | అక్కజము, అచ్చెరువు |
| 2) నిత్యము | – | నిచ్చలు |
| 3) పక్షము | – | పక్క |
| 4) రాశులు | – | రాసులు |
| 5) హృదయము | – | ఎద, ఎడద |
| 6) నిద్ర | – | నిద్దుర |
| 7) గర్భము | – | కడుపు |

**ఇ) సమాసములు–విగ్రహవాక్యములు :**

| | సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| 1) | గ్రామోద్ధరణం | – గ్రామముల యొక్క ఉద్ధరణం | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 2) | మానవ సంఘం | – మానవుల యొక్క సంఘం | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 3) | జీవిత సౌఖ్యం | – జీవితమందు సౌఖ్యం | – సప్తమీ తత్పురుష సమాసం |
| 4) | అస్థిరభావం | – అస్థిరమైన భావం | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 5) | పాత పరిచయాలు | – పాతవైన పరిచయాలు | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 6) | కొత్త పరిచయము | – కొత్తదైన పరిచయము | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 7) | సర్వభోగాలు | – సర్వమైన భోగాలు | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 8) | ఆర్ద్ర హృదయము | – ఆర్ద్రమైన హృదయము | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 9) | పదిరోజులు | – పది సంఖ్యగల రోజులు | – ద్విగు సమాసం |
| 10) | పదహారు అణాలు | – పదహారు సంఖ్యగల అణాలు | – ద్విగు సమాసం |
| 11) | నాలుగు వందలు | – నాలుగైన వందలు | – ద్విగు సమాసం |
| 12) | బాడిబందలు | – బాడియు, బందయు | – ద్వంద్వ సమాసం |
| 13) | రాత్రింబగళ్ళు | – రాత్రియు, పగలును | – ద్వంద్వ సమాసం |
| 14) | నారింజ పళ్ళు | – 'నారింజ' అనే పేరుగల పళ్ళు | – సంభావనా పూర్వపద కర్మధారయం |
| 15) | వెలగపళ్ళు | – 'వెలగ' అనే పేరుగల పళ్ళు | – సంభావనా పూర్వపద కర్మధారయం |

***

# 11. మాణిక్య వీణ

– విద్వాన్ విశ్వం

చదవండి – ఆలోచించి చెప్పండి

"సౌందర్యం ఆరాధించేవాడా!
కవితలో, శిల్పంలో
పురుగులో, పుష్పంలో
మెరుపులో, మేఘంలో
సౌందర్యం ఆరాధించేవాడా! దు:
ఖించేవాడా!
జీవించేవాడా!
సుఖించేవాడా! దు:ఖించేవాడా!
విహ్వలుడా! వీరుడా!
ప్రేమించేవాడా!
వియోగీ!యోగీ!భోగీ! త్యాగీ!
ఆలోచనలు పోయేవాడా!
అనునిత్యం అన్వేషించేవాడా!
చెట్టూ, చెరువూ, గట్టూ, పుట్టా
ఆకసంలో సముద్రంలో
అన్వేషించేవాడా!"

–శ్రీశ్రీ

ప్రశ్నలు

1. ఈ కవిత ఎవరిని గురించి తెలుపుతుంది?

జ. ఈ కవిత "మానవుడు" గురించి తెలుపుతుంది.

2. కవితలో పేర్కొన్న మానవుని ప్రత్యేకతా లక్షణాలేవి?

జ. కవితలో పేర్కొన్న మానవుడు సౌందర్యాన్ని ఆరాధించేవాడు. జీవించేవాడు. సుఖించేవాడు. దు:ఖించేవాడు. ఈ మానవుడు విహ్వలుడు. వీరుడు. ప్రేమించేవాడు. యోగి, భోగి, త్యాగి, ఆలోచించేవాడు. అన్వేషించేవాడు.

3. మానవుణ్ణి ఎన్ని కోణాల్లో ఈ కవితలో దర్శించవచ్చు?

జ. పై కవిత్వంలో మానవుణ్ణి, సౌందర్యారాధకునిగా, జీవించేవానిగా, సుఖించేవానిగా, దు:ఖించేవానిగా, ప్రేమించేవానిగా, ఆలోచించేవానిగా, అన్వేషించేవానిగా, యోగిగా, భోగిగా, త్యాగిగా దర్శించవచ్చు.

4. మానవునికి వివిధ లక్షణాలు ఎలా సంక్రమించి ఉండవచ్చు?

జ. మానవుడు నిరంతరం ఆలోచిస్తూ జ్ఞానాన్ని అన్వేషిస్తూ ఉండడం వల్ల, ఈ పై లక్షణాల మానవుడిలో సంక్రమించి ఉండవచ్చు.

5. మీ దృష్టిలో మానవుడెలాంటివాడు?

జ. మానవుడు సఖాలను కోరుకొని, దు:ఖాన్ని అనుభవిస్తూ, చివరకు సత్యాన్ని తెలుసుకొంటాడని నా అభిప్రాయం.

## పాఠ్యాంశ నేపథ్యం ఉద్దేశం

నేపథ్యం : "ఆంధ్రప్రభ" వారపత్రికలో, విద్వాన్ విశ్వం "మాణిక్యవీణ" అనే శీర్షికతో అనేక వ్యాసాలు, కవితు రచించారు. "మాణిక్యవీణ" లో అన్ని అంశాలపైనా వీరు రచనలు సాగించారు.
కళ, కవిత్వం అనేవి, మనిషి జీవనప్రస్థానంతో పెనవేసుకున్నవి అనీ, మనిషి నిరంతరం జ్ఞానాన్ని అన్వేషిస్తూ ఉంటాడనీ ఈ కవిత్వం తెల్పుతుంది.
మాణిక్యవీణను మీటి, మానవీయరాగాల్ని పలికించిన ఈ కవిత, చారిత్రక ఘట్టాల్ని తరిచి చూపి, మనిషి శాశ్వతత్వాన్ని తెలుపుతుంది.
ఉద్దేశం : నేటితరం సాంకేతిక రంగంలోని అభివృద్ధిని మాత్రమే, అభివృద్ధి అనుకుంటోంది. కళలనూ, సాహిత్యాన్ని విడిచిపెడుతోంది. మానవ జీవితంతో పెనవేసుకున్న కళలూ, సాహిత్యం అనేవి. మానవుడికి అనాదిగా సంక్రమించిన ఆస్తి అని తెలియపరుస్తూ, విజ్ఞాన మార్గంలో ప్రయాణంచేసి, సంస్కృతినిగౌరవిస్తేనే మనిషి శాశ్వతుడు అవుతాడని తెల్పడమే ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠ్యభాగం 'వచన కవిత' అనే సాహిత్య ప్రక్రియకు చెందినది.
వచన కవిత : పద్యాలలో, గేయాలలో ఉండే ఛందస్సూ, మాత్రాగణాలు వంటి వాటితో సంబంధం లేకుండా, వ్యావహారిక భాషలో రాసే కవితను 'వచన కవిత' అంటున్నారు. చిన్న చిన్న పదాలతో, వాక్యాలతో ధ్వని గర్భితంగా ఉండే కవితయే 'వచన కవిత'.

ఈ పాఠం విద్వాన్ విశ్వం రచించిన 'రచనా సంపుటి' లోనిది.



**పాఠ్యభాగం** : "మాణిక్యవీణ"
**రచయిత** : విద్వాన్ విశ్వం
**జననం** : అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో జన్మించారు.
**జన్మించిన తేది** : 21, అక్టోబరు 1915 (21.10.1915)
**కవి పరిచయం** : "ఇంత మంచి పెన్నతల్లి, ఎందుకిట్లుమారెనో?
ఇంత మంది కన్నతల్లి ఎందుకెండి పోయెనో?
అని ఆవేదనతో 'పెన్నేటి పాట' ను రచించిన మానవీయ కవి ఇతడు.
ఈయన సాహితీవేత్త, రాజకీయ నాయకుడు. పత్రికా సంపాదకుడు.
**కవి పూర్తిపేరు** : 'మీసరగండ విశ్వరూపాచారి'
**తల్లిదండ్రులు** : తల్లి లక్ష్మమ్మ, తండ్రి రామయ్య
**రచయిత పనిచేసిన పత్రికలు** : సంస్కృతాంధ్రాంగ్లభాషా పండితులయిన విశ్వంగారు, మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు.

సాహిత్య సేవ : అనేక సంస్కృత గ్రంధాల్ని తెలుగులోనికి అనువదించారు. అందులో భట్టబాణుడు రచించిన 'కాదంబరి' గద్యకావ్యం కూడా ఒక్కటి.

ఈయన పత్రికలో నిర్వహించిన

కొన్ని శీర్షికలు = 'అవి – ఇవి' 'తెలుపు – నలుపు, 'మాణిక్యవీణ' వంటి శీర్షికలు ప్రసిద్ధాలు.

విశ్వంగారి

సంపాదకీయాలు = భాష సాహిత్యం, సమాజం, నైతిక విలువలు మొదలయిన అంశాలపై వీరు రాసిన సంపాదకీయాలు ఆచంద్రతారార్కంగా నిలుస్తాయి.

రచనలు = 'ప్రేమించాను' అనే నవలనూ, "ఒకనాడు", "పెన్నేటిపాట" అనే కావ్యాలనే రాశారు.

సన్మానాలు = వివిధ విశ్వవిద్యాలయాలు విద్వాన్ విశ్వంగార్కి "కళాప్రపూర్ణ", "డి.లిట్" వంటి డిగ్రీలను ఇచ్చి గౌరవించాయి.

అస్తమయం (మరణం) = 19, అక్టోబరు 1987 (19.10.1987)

పాఠ్యభాగ సారాంశం

మంత్రాలతో చింతకాయలు ఎలా రాలవో, అలాగే పద్యాల ధాటితో చింతు తొలగిపోవు. యంత్రాలతో రోగాలు నయం కానట్లే, తంత్రాలతో సమాజ సమస్యలు దారికిరావు.

కడుపులో కేన్సరుతో సంఘం బాధపడుతూ ఉంటే, అంతరిక్షంలోకి రాకెట్లు పంపితే మాత్రం ఏ ప్రయోజనం ?

మనిషి పుట్టగానే ప్రకృతిని చూచి అనందించాడు. దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అతడు ప్రయత్నించాడు. ప్రకృతిలోని రంగులనూ, ధ్వనులనూ అనుకరించాడు.

మానవుడు గుహలలో జీవించే ఆదిమకాలంలోనే, గోడలపై జంతువుల బొమ్మలు గీశాడు. ఎండిన చెట్లు చిగిరేలా పాడాడు. గజ్జెకట్టి నాట్యం చేశాడు. చక్కని తీరుగా పదాలు పాడుకున్నాడు.

'చక్రం' కనుక్కొన్న రోజు, కళలను పండించిన రోజు గొప్పరోజులు. మానవచరిత్రలో అవి అన్నీ పండుగరోజులు.

కళలు, కవితలు, విజ్ఞానం, ప్రజ్ఞానం కలగలసి, మానవుడిని మహోన్నతంగా నడిపిస్తాయి. ఈ విధంగా నేలనుండి ఎదిగి మానవుడు ఆకాశాన్ని అందుకున్న చిన్నవాడు. మానవుడు చిరంజీవి. అతి ప్రచీనుడు.

అనాదిగా నడుస్తున్న ఈ మానవుడి జీవనయాత్రలో, కళాకవితలూ, జ్ఞాన విజ్ఞానాలూ, మానవుడి వెంటనే ఉండి అతనితో నడుస్తూ, అతణ్ణి నడిపిస్తున్నాయి.

అర్థాలు – భావాలు

1 వ గేయం :

మంత్రాలతో చింతకాయలు
రాలనప్పుడు పద్య
సంత్రాసంతో చింతలు
పారిపోతాయా?

యంత్రాలతో జబ్బులు
నయం కానప్పుడు
తంత్రాలతో సమాజరుగ్మతలు
దారికి వస్తాయాఝ

అంటూ అనవచ్చు,
ఔనని కొందఱతో
అనిపించనూ వచ్చు.

అర్థాలు:

మంత్రాలతో చింతకాయలు

రాలనప్పుడు = మంత్రాలు చదివినంత మాత్రం చేత, చెట్టుమీద ఉన్న చింతకాయలు నేలమీదకు రాలి పడని విధంగానే

పద్య, సంత్రాసంతో = పద్యాలు చదివి బెదరించడంతో (పద్యాలు ధాటిగా చదవడం వల్ల)

చింతలు పారిపోతాయా = దు:ఖాలు దూరంగా పారిపోవు గదా !
(దు:ఖాలు పోడానికి దేవలతలను పద్యాలతో ప్రార్థించినా, ప్రయోజనం లేదని భావం)

యంత్రాలతో జబ్బులు

నయం కానప్పుడు = యంత్రాలు ఉపయోగించి వైద్యం చేసినా, రోగాలు తగ్గనట్లే

సమాజ రుగ్మతలు = మానవ సంఘము యొక్క జబ్బులు (సామాజిక సమస్యలు)

దారికి వస్తాయా = దారికి రావు (తొలగిపోవు)

అంటూ అనవచ్చు = అని చెపుతూ ఉండవచ్చు

ఔనని = అది నిజమేనని

అనిపించనూ వచ్చు = కొందరి చేత చెప్పించవచ్చు

భావం : "మంత్రాలతో చింతకాయలు రాలని విధంగనే, స్తోత్ర పద్యాల ధాటికి చింతలు దూరం కావు. యంత్రాలతో రోగాలు తగ్గని విధంగనే, తంత్రాలతో అనగా మాయ మాటలతో సమాజంలోని సమస్యలు తొలగిపోవు." అని కొందు అంటారు. ఆ మాట నిజమే అని, మరికొందరు చేత కూడా అనిపించవచ్చు. కొందరు ఈ మాటలను అంగీకరించినట్లు నటిస్తారు. (యాధార్థమైన కార్యాచరణ, నిబద్ధత, అంకితభావం అన్న వానితోనే, సమాజంలోని సమస్యలు పరిష్కారం అవుతాయని కవి గారి ఉ ద్ధేశ్యం.

2వ గేయం : "పొట్టలోని పుట్టకురుపుతో సంఘం
కట్టెదుట కళవళపడి పోతుంటే
నిట్టనిలువున రోదసిలోనికి
కట్టలు కట్టుకొని దూసుకొనిపోయి
కట్టుకొని పోయేదేమిటని
అంటే అననూవచ్చు
ఔనని కొందఱతో
అనిపించనూవచ్చు

అర్థాలు :

పొట్టలోని, పుట్టకురుపుతో = కడుపులోని కేన్సర్ వ్యాధితో

సంఘం = సమాజం

కట్టెదుట = మన ఎదురుగానే

కళవళపడి పోతుంటే = తొట్రుపాటు పడిపోతూ ఉంటే (కలవరపడిపోతూ ఉంటే) (కడుపులోని భయంకర వ్యాధిలా, సమాజంలో ఉన్న అసమానతలు అనే రోగాలు, కంటిముందు కనబడుతూ కలవరపెడుతూ ఉన్నాయని భావము).

నిట్టనిలువున రోదసిలోనికి = నిటారుగా అంతరిక్షంలోకి

కట్టలు కట్టుకొని = గుంపులు గుంపులుగా

దూసుకుపోయి = పైకి వెళ్ళి

| | | |
|---|---|---|
| కట్టుకొని పోయేది | = | సాధించేది |
| ఏమిటని (ఏమిటి + అని) | = | ఏముందని (ఒరిగేది ఏముందని) |
| అంటే అనవచ్చు | = | కొందరు అనడానికి వీలుంది (కొందరు అంటారు) |
| ఔనని | = | వారు చెప్పింది నిజమని అనిపించనూ వచ్చు. కొందరి చేత చెప్పించనూవచ్చు |

భావం : ఒక పక్క కడుపులోని భయంకర వ్యాధి కేన్సర్‌లా, సమాజంలోని అసమాతలు అనే రోగాలు మన కళ్ళ ముందు కన్పిస్తూ కలవరం కల్గిస్తున్నాయి. మరోపక్క అంతరిక్షంలోకి ఉపగ్రహాలు దూసుకుపోతూ, శాస్త్ర సాంకేతిక ప్రగతి సాధించబడుతోంది. అటువంటి రోగాల వంటి సమాజ సమస్యలను తీర్చకుండా, అంతరిక్ష యాత్రలవల్ల ఒరిగేది ఏముందని కొందరు అనవచ్చు. మరికొందరి చేత కూడా అలా ప్రశ్నించేటట్లు చేయవచ్చు.

(శాస్త్ర సాంకేతిక ప్రగతితో సమానంగా, సామాజిక జీవన పరిస్థితులు బాగుపడటంలేదని, సగటు జీవి ఇంకా పాతాళంలోనే ఉన్నాడనీ రచయిత ఉద్దేశ్యము (కవి భావన).

ఆలోచించండి – చెప్పండి

1. ఈ కవితలో ప్రాసపదాలు ఏమున్నాయి?

జ. కవితలో ప్రాసపదాలు : 1) యంత్రాలు – తంత్రాలు 2) అనవచ్చు – అనిపించనూవచ్చు 3) కట్టలు కట్టుకొని – కట్టుకొని, మంత్రాలు – సంత్రాసం, చింతకాయలు – చింతలు అనేవి కూడా ప్రాస పదాలే.

2. "అంటే అనవచ్చు, ఔనని కొందఱతో అనిపించనూవచ్చు" అనే వాక్యాల ద్వారా మీరేమి గ్రహించారు?

జ. "అంటే అనవచ్చు" – అంటే, కొందరు ఆ మాటలను అంగీకరించి, తాము కూడా ఆ మాటలు అనవచ్చును అని అర్థం. "ఔనని కొందఱతో అనిపించనూవచ్చు" అంటే, తాను చెప్పిన మాటలు సరియైనవే అని, మరి కొందరిని బలవంతం చేసి. వారిచేత కూడా అలాగే చెప్పించవచ్చును అని అభిప్రాయం.

3. 'సమాజ రుగ్మతలు' అంటే ఏమిటి? కొన్ని ఉదాహరణలు చెప్పండి.

జ. 'సమాజ రుగ్మతలు అంటే సమాజానికి అనగా సంఘానికి పట్టిన జబ్బులు.

1) అంటరానితనాన్ని పాటించడం
2) కులమతభేదాలు పాటించడం
3) మూఢనమ్మకాలు కలిగియుండడం
4) అవినీతి దురాచారం వంటివి.

4. "పొట్టలోని పుట్ట కురుపుతో సంఘం కట్టెదుట కళవళ పడిపోవడం" అంటే ఏమిటి?

జ. 'పుట్టకురుపు' – అంటే కేన్సర రోగం. పొట్టలో కేన్సరు రావడం అని భావం. సంఘంలోని సామాజిక సమస్యలను, కవి ఇక్కడ పొట్టలోని పుట్టకురుపులని చెప్పాడు. ఇక్కడ పొట్టలో పుట్టకురుపు అనేది. సంఘంలో పెరిగిన సామాజిక సమస్యలకు ప్రతీక.

3వ గేయం :

"మనిషి కనువిచ్చినప్పుడే
వాని అందచందాలు చవిగొన్నాడు.
ఆనాడే ప్రకృతిని
అధీనం చేసుకోవడానికీ
అందలి రంగులనూ రవళినీ
అనుకరించడానికీ కూడా ఆయత్తమయినాడు.
గుహలలో నివసించేనాడే
గోడలపై గుర్రాలూ, జింకలూ గీసుకున్నాడు ........

అర్థాలు :

మనిషి కనువిచ్చినప్పుడే = మనిషి కళ్ళు తెరవగానే (అంటే పుట్టిన వెంటనే కళ్ళు తెరవగానే)

దాని అందచందాలను = తనచుట్టూ ఉన్న ఆ ప్రకృతి యొక్క అందాలను

చవిగొన్నాడు = అనుభవించాడు (అందాలను చూసి పరవశించి పోయాడు)

ఆనాడే = ఆ ప్రకృతిని అందాలను చూచి పరవశించిన రోజుననే

ప్రకృతిని = తనచుట్టూ ఉన్న ప్రకృతిని

అధీనం చేసుకోవడానికీ = లొంగదీసుకోవడానికి, ప్రయత్నించాడు.

అందలి రంగులను = ఆ ప్రకృతిలోని రంగులనూ

రవళినీ = ధ్వనినీ

అనుకరించడానికీ కూడా = ప్రకృతిలోని రంగులనూ, ధ్వనులనూ చూచి, తాను కూడా అలా ధ్వని చేస్తూ అనుకరించడానికి.

ఆయత్తమయినాడు : సిద్ధమయ్యాడు (ప్రయత్నించాడు)

గుహలలో నివసించేనాడే : ఆదిమానవుడు ఇళ్ళు నిర్మించడం తెలియక గుహలలో నివసించే రోజుల్లోనే

గోడలపై : గుహలలోని గోడలమీద

గుర్రాలూ, జింకలూ : గుర్రాలు, జింకలు వంటి జంతువులు చిత్రాలు

గీసుకున్నాడు : చిత్రించాడు (అంటే తనలోని చిత్రలేఖన నైపుణ్యాన్ని మెరుగు పరచుకున్నాడు) (అంటే మనిషి ఆదిమకాలం నుండి, కళలతో సహజీవనం సాగించాడన్న మాట.)

భావం : మనిషి కళ్ళు తెరవగానే తనచుట్టూ ఉన్న ప్రకృతి అందచందాల్ని చూసి పరవశించాడు. ఆనాటి నుండి ప్రకృతిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేశాడు. ప్రకృతిలోని రంగుల్నీ, రకరాల ధ్వనుల్నీ అనుకరించడానికి సిద్ధమయ్యాడు. ప్రకృతితో సంపూర్తిగా తాదాత్మ్య చెందాడు. మానవుడు పుట్టి గుహలలో నివసించే తొలినాళ్ళలోనే, ఆ గుహల గోడలపై, గుర్రాల్నీ, జింకల్నీ గీస్తూ తన చిత్రలేఖనంలోని నేర్పును మెరుగుపరచుకున్నాడు.

విశేషం : ప్రకృతిని ఆధీనంలోకి తెచ్చుకోడానికి ప్రయత్నించాడంటే, నీటి ప్రవాహాలకు అడ్డుకట్టలు వేసి, విద్యుచ్ఛక్తి తయారు చెయ్యడం, పొలాలకు నీరు అందించడం, గాలి మరల ద్వారా నీటిని పైకి తోడడం వంటి పనులు చెయ్యడం కావచ్చు.

ప్రకృతిలోని రంగుల్ని అనుకరించడం అంటే, అటువంటి రంగుల బట్టలు ధరించడం, ఆ రంగులను ఇళ్ళకు వెయ్యడం, ఆ రంగులతో బొమ్మలు గీయడం వంటి పను కావచ్చు

ధ్వనుల్ని అనుకరించడం అంటే, పక్షుల్లా కూయడం, (కోకిలల వలె), పక్షినాదాలవలె సంగీతం పాడడం వంటివి కావచ్చు.

4వ గేయం :

కాడు వీచినప్పుడే
మోడుల చివురించేలా
పాడడం ఆరంభించినాడు
గులకఱాల ములుకుమీదే
గొబ్బున కాలికి గజ్జె కట్టినాడు.

అర్థాలు :

కాడు, వీచినప్పుడే = అడవి, విసిరినప్పుడే (అడవిలో తిరిగే రోజులలోనే)

మోడులు, చివురించేలా = ఆకులురాలిన చెట్టు చిగిరించేలా (ఎండిన చెట్లు చిగిర్చేలా)

పాడడం ఆరంభించినాడు = పాటపాడడం మొదలు పెట్టాడు.

గులకఱాల = గులకరాళ్ళ

| | | |
|---|---|---|
| ములుకుమీదే | = | మొనదేలిన భాగం మీదే |
| గొబ్బున | = | శ్రీఘ్రముగా |
| కాలికి | = | తన కాలికి |
| గజ్జ కట్టినాడు | = | గజ్జలు కట్టుకొని నాట్యం చేశాడు. |

5వ గేయం :

దిక్కులు పిక్కటిల్లేలా
ఘీంకరించుటే కాదు
మొక్కలు నిక్కి చూచేలా
చక్కని నొక్కులతో
చిక్కని పదాలు పాడుకొన్నాడు

అర్థాలు :

| | | |
|---|---|---|
| దిక్కులు | = | దశదిశలూ |
| పిక్కటిల్లేలా | = | నిండేలా (ప్రతిధ్వనించేలా) |
| ఘీంకరించటే కాదు | = | ఘీంకారం చేయడమే కాదు |
| మొక్కలు | = | వృక్షాలు |
| నిక్కి చూచేలా | = | పైకి తలలు ఎత్తి చూసే విధంగా |
| చక్కని నొక్కులతో | = | అందముగా వంకలు సవరిస్తూ |
| చిక్కని పదాలు | = | మనస్సుకు హత్తుకొనే గేయాలు |
| పాడుకున్నాడు | = | గానం చేశాడు |

భావం : పది దిక్కులూ అదిరేలా గర్జించాడు. అంతేకాదు. మొక్కలు తలలెత్తిచూచేలా, సుకుమార స్వరాల నొక్కులతో మనస్సుకు హత్తుకొనే పాటలు పాడాడు.

6వ గేయం :

"చక్రం కనుక్కున్న రోజెంత
చరిత్రలో ప్రముఖ దినమో
చరచరా నాలుగు గీతలతో ఓ ఆకారం
విరచించిన రోజు అంతే ప్రముఖం
నిప్పును కనుక్కున్న నాడెంత శుభదినమో
తప్పటడుగులు మాని
తాండవం చేసిననాడు అంతే శుభదినం.

అర్థాలు :

| | | |
|---|---|---|
| చక్రం కనుగొన్న రోజు | = | చక్రాలను కనిపెట్టిన రోజు ఎంతగా (యంత్రాలను చక్రాలతో తిప్పిన పారిశ్రామికాభివృద్ధి ప్రారంభిమైన రోజు) |
| ఎంత చరిత్రలో | = | మానవ వికాస చరిత్రలో |
| ప్రముఖదినమో | = | ఎంతగా ముఖ్యమైన రోజో |
| చర, చరా గబగబా | | |
| నాలుగు గీతలతో | = | నాలుగు గీతలు గీయడం ద్వారా |

| | | |
|---|---|---|
| ఓకారం | : | ఒక అక్షరం ఆకారం |
| విరచించిన రోజు | : | విశేషంగా రాసిన రోజు |
| అంతే ప్రముఖం | : | అంతే ముఖ్యం |
| నిప్పును కనుక్కున్ననాడు + ఎంత | : | నిప్పును గూర్చి తెలుసుకొని ఆదిమానవుడు వస్తువులను ఉడికించి తిన్నరోజు |
| ఎంత శుభదినమో | : | మానవ వికాస చరిత్రలో ఎంత మంచిరజో |
| తప్పటడుగులు మాని | : | చిన్నపిల్లలు పాదాలు నిలుపలేక, తడబడుతూ అడుగులు వేసినట్లు నడవడం మాని (చక్కగా నిలబడి) |
| తాండవం చేసిననాడు | : | శివునివలె తాండవ నృత్యం చేసిన రోజు |
| అంతే శుభదినం | : | మానవాభ్యుదయ చరిత్రలో అంతే మంచిరోజు. |

భావం : చక్రం కనుగొన్న రోజు మానవ వికాస చరిత్రలో ఎంత ప్రముఖమైనదో, చకచకా నాలుగు గీతలతో అక్షరలిపిని కనుగొన్నరోజు కూడా అంతకన్నా విశేషమైనది. చక్రం కనుక్కున్న రోజు, మానవుని ప్రయాణానికి, చలనానికి, యంత్రాలు తిరగడానికి దోహదపడిన మంచిరోజు, అలాగే నాలుగు గీతలతో అక్షర లిపిని కనుకున్న రోజు సహితం, భావ వినిమయానికి అది వేదికగా నిలచింది. సృజనాత్మక ప్రపంచంలోకి అది దారి చూపింది.

నిప్పును కనుక్కున్న రోజు ఎంత గొప్పదో, తప్పటడుగులు మాని, మహోన్నత నాట్యాలు చేసిన రోజు కూడా అంతే గొప్పది. ఈ మార్పులు మానవుడు రాతియుగం చీకట్లను చీల్చుకొని, నవీన వైజ్ఞానికయుగం వెలుతురులోకి ప్రవేశించిన గొప్ప రోజులని కవి భావించాడు.

ఆలోచించండి – చెప్పండి

1. ప్రకృతికీ మనిషికి ఉండే సంబంధం ఏమిటి?

జ. మనిషి కళ్ళు తెరవగానే తనచుట్టూ ఉన్న ప్రకృతి యొక్క అందచందాలకు పరవశుడయ్యాడు. ప్రకృతిని అతడు తన అధీనంలో ఉంచుకోవడానికి కూడా ప్రయత్నం చేశాడు. ప్రకృతిలోని రంగుల్నీ, ధ్వనుల్నీ అనుకరించడానికి ప్రయత్నం చేశాడు. ఈ విధంగా ప్రకృతితో మనిషి తాదాత్మ్యం చెందాడు.

2. ఈ కవితలో పద సౌందర్యంతో వినసొంపుగా ఉన్న పదాలు ఏవి?

జ. వినసొంపైన పదాలు :

| | | |
|---|---|---|
| 1) అందచందాలు | 2) రంగులనూ – రవళినీ | 3) గుర్రాలూ – జింకలూ |
| 4) మోడులు చివురించేలా | 5) కాలికి గజ్జకట్టినాడు | 6) దిక్కులు పిక్కటిల్లేలా |
| 7) చక్కని నొక్కులు | 8) మొక్కలు నిక్కి చూచు | 9) విరచించిన రోజు |
| 10) తప్పటడుగులు | | |

3. చక్రం కనుగొనడం, నిప్పును కనుగొనడం చరిత్రలో అతి ముఖ్యమైనవని ఎందుకంటారు?

జ. 1) చక్రం కనుగొనడం : చక్రాన్ని కనుగొన్న తరువాతే బళ్ళు, రిక్షాలు, సైకిళ్ళు, మోటారు సైకిళ్ళు, రైళ్ళు, యంత్రాలు వగైరా వాడుకలోకి వచ్చాయి. నేటి పారిశ్రామిక అభివృద్ధి అంతా 'చక్రం' తిరగడం మీదే ఆధారపడింది.

2) నిప్పును కనుగొనడం : చెకుముకి రాయితో దూదిని వెలిగించి నిప్పును తయారుచేశారు. నిప్పు గురించి తెలియని ఆదిమానవుడు మొదట వచ్చి పదార్థాలు తిన్నాడు. పచ్చిమాంసం తిన్నాడు. నిప్పు కనిపెట్టాక పదార్థాలను ఉడకబెట్టి, రుచికరంగా తిన్నాడు. కాబట్టి, నిప్పును కనుగొనడం, చక్రంను కనుగొనడం అనేవి ఆధునిక నాగరికతకు, మానవ ప్రగతికి సంకేతాలు.

4. 'తప్పటడుగులు మాని తాండవం చేసిననాడు శుభదినం' అంటే ఏమిటి?

జ. చిన్నపిల్లలు తప్పటడుగులు వేస్తారు. నడకలు నేర్చాక తాండవం నృత్యం చేస్తారు. మనిషి రాతియుగంనాటి చీకటిని

చీల్చుకొని, నవీన విజ్ఞానపు వెలుతురులోకి ప్రవేశించడాన్నే తాండవ నృత్యంగా కవి సంకేతించాడు.

7వ గేయం :

“కిలకిలలు మాని కలభాషలు నేర్చుకున్న రోజు
అలతి మాటలతో పదాలల్లుకున్న రోజు
కలమ ధాన్యం పండించుకున్న రోజు
కళలను పండించుకున్న రోజు
అన్నీ గొప్ప రోజులే
మానవ చరిత్రలో
అన్నీ అసాధారణ పర్వదినాలే”

అర్థాలు :

| | | |
|---|---|---|
| కిలకిలలు మాని | = | మనిషి ఏదో స్పష్టత లేని కిల కిల ధ్వనులు (అరుపులు) చేయడం మానివేసి |
| కలభాషలు, నేర్చుకొన్న రోజు | = | మనిషి ధ్వనులు (అరుపులు) చేయడం మానివేసి |
| కలభాషలు, నేర్చుకొన్నరోజు | = | అవ్యక్త మధురమైన భాషలు మాట్లాడటం నేర్చిన రోజు |
| అలతి మాటలతో | = | చిన్న చిన్న పదాలతో |
| పదాలల్లుకొన్నరోజు | = | జానపద గీతాలు రాయడం నేర్చిన రోజు |
| కలమధ్యానం, పండించు కొన్నరోజు | = | వరిధాన్యం, భూమి నుండి పండించడం నేర్చినరోజు |
| కళలను పండించు కొన్నరోజు | = | 64 కళలనూ (విద్యలను) నేర్చుకొన్న రోజు |
| అన్నీ గొప్పరోజులే | = | మానవ చరిత్ర మహోల్లాసంలో పైన చెప్పినవన్నీ గొప్ప రోజులే |
| మానవ చరిత్రలో | = | మనిషి రాతియుగం నుండి నేటి వైజ్ఞానిక దాకా యుగంలోకి అడుగు పెట్టే దాకా నడచిన చరిత్రలో |
| అన్నీ అసాధారణ పర్వదినాలే | = | అన్నీ, బహుగొప్ప పండుగ రోజులే |

భావం : మనిషి అరుపులు, కిలకిలు విడిచి అర్థవంతమైన భాషలు నేర్చుకొన్నరోజు, ఆ భాషా పదాలతో జానపద గీతాలు అల్లుకొన్నరోజు, సారవంతమైన భూమి నుండి వరిపంట పండించిన రోజు, తన మానసికమైన ఉల్లాసానికై మానవుడు కళలను నేర్చుకొన్నరోజు (ఆవిష్కరించిన రోజు). ఈ విధంగా అన్నీగొప్పరోజులే. మానవుని జీవన పరిశ్రమ చరిత్రలో నిలిచిన అసాధారణ సంఘటనలు జరిగిన ప్రతిదినమూ శుభదినమే.

విశేషం : ఆదిమ దశనుండి నేటి ఆధునిక దశ వఱకు మనిషి చేసిన ప్రయాణంలో ప్రతి విషయమూ ఎంతో అపురూపమైనదని కవి భావించాడు. మొదట్లో మనిషి సరిగా మాటలాడలేక భాష రాక కిచ కిచ ధ్వనులు చేసేవాడట.

8 వ గేయం :

“అలా అలా కలగలిపి
పెనవేసుకొని
కళలూ కవితలూ
విజ్ఞానం ప్రజ్ఞానం

తళతళలతో తన్ను నడిపింపగా
మిన్నులు పడ్డ చోటునుండి
తిన్నగా ఎదిగి మిన్నందుకుంటున్న
చిన్నవాడు మానవుడు
చిరంజీవి మానవుడు
చిరంతనుడు మానవుడు.”

అర్థాలు :

| | | |
|---|---|---|
| అలా అలా కలగలిపి | = | ఆ విధంగా కలిసిమెలిసి పెనవేసుకొని,మెలివేసుకొని |
| కళలూ, కవితలూ | = | లలితకళలూ, కవిత్వాలే |
| విజ్ఞానం, ప్రజ్ఞానం | = | శాస్త్రజ్ఞానం, తెలివి |
| తళతళలతో తన్ను | = | మానవుణ్ణి మహోజ్జ్వలంగా |
| నడిపింగా | | తీర్చిదిద్దగా |
| మిన్నులు పడ్డచోటు నుండి | = | ఆకాశం నేలమీదకు పడినట్లు, కంటికి కనిపించే బహుదూర ప్రదేశంలో నుండి |
| తిన్నగా ఎదిగి | = | నిటారుగా పెరిగి |
| మిన్నందుకుంటున్న | = | ఆకాశాన్ని తాకిన |
| (మిన్ను + అందుకుంటున్న) | | (అభివృద్ధియైన) |
| చిన్నవాడు మానవుడు | = | చిన్ని మానవుడు (పిల్లవాని వంటి మానవుడు) |
| చిరంజీవి మానవుడు | = | చాలాకాలంగా జీవిస్తున్నవాడు ఈ మానవుడు |
| చిరంతనుడు మానవుడు | = | ప్రాచీన కాలం నుండి ఉన్నవాడు ఈ మనిషి |

భావం : ఆ విధంగా కలగలిసిపోయి, ఒకదానితో ఒకటి పెనవేసుకొని, (అల్లుకొని) కళలూ, కవిత్వమూ, విజ్ఞానమూ అనేవి మనిషిని మహా ప్రకాశవంతంగా నడిపిస్తున్నాయి.

ఈ విధంగా బహుదూరపు నేల నుండి తిన్నగా ఎదిగి, ఆకాశాన్ని ఈ చిన్న మానవుడు అందుకున్నాడు. ఈ మానవుడు చిరంజీవి. ఈ మానవుడు మిక్కిలి ప్రాచీనుడు.

9వ గేయం :

అనాదిగా నడుస్తున్న ఈ మహాప్రస్థానంలో
అతగానిని వదలని
జతలు కళా కవితా
జ్ఞానం విజ్ఞానం వానితో నడిచేవీ
వానిని నడిపించేవీ అవే –
అవే కళాకవితా
జ్ఞానం విజ్ఞానం
ప్రజ్ఞానం

అర్థాలు :

| | | |
|---|---|---|
| అనాదిగా నడుస్తున్న | = | (అనాది = మొదలులేనిది) |
| | | (చిరకాలంగా సాగుతున్న) |
| ఈ మహాప్రస్థానంలో | = | ఈ జీవనయాత్రలో (రాతియుగం వరకూ సాగించిన జీవన యాత్రలో) |
| అతగానిని వదలని | = | ఆ మానవుణ్ణి విడిచిపెట్టని |

కళా కవితా జ్ఞానం = కళల యొక్క కవితల యొక్క జ్ఞానం

విజ్ఞానం = తెలివి

వానితో నడిచేవీ = ఈ కవితా కళలు మానవునితో పాటే నడుస్తాయి

అవే అవే = ఆ కవిత్వమూ, ఆ కళ

కళా కవితా జ్ఞానం = కళల, కవితల జ్ఞానమూ

విజ్ఞానం, ప్రజా&ఞానం = శాస్త్రజ్ఞానం, తెలివి అన్నవే మానవుని నడిపిస్తాయి. అంటే మానవుడి జీవనచరిత్రలో కళలు, కవిత, జ్ఞానం. విజ్ఞానం అన్నవి కలసిమెలసిపోయి అతణ్ణి అవే నడిపిస్తున్నాయని కవి చెప్పాడు.

భావం : కళలతో, విజ్ఞాన కాంతులతో సాగించిన జీవనయాత్రలో నేలనుండి ఆకాశానికి ఎగిరిన చిన్నమానవుడు, శాశ్వతుడు అయ్యాడు. మానవుడి జీవన ప్రస్థానంలో మానవుణ్ణి విడిచిపెట్టనివి 1) కళలు 2) కవితలు 3) జ్ఞాన విజ్ఞానాలు.

మానవుడు జీవితయాత్రలో ఎదురయ్యే అలసటనూ, యాంత్రికతనూ దూరం చేయడానికి అతడు కళలనూ, కవితలనూ ఆలంబనంగా చేసుకున్నాడు. మానవుడు విజ్ఞాన మార్గంలో ప్రయాణించాడు. మానవుణ్ణి ఆ కళా కవితలే నడిపించాయి. మానవుడు వాటితోనే నడుస్తున్నాడు.

మనిషి మరణించినా అతడి మేధస్సులోంచి ఆవిష్కృమైన కళ, కవిత్వం, విజ్ఞానం, సకల మానవులకూ దిశా నిర్ధేశం చేస్తాయి.అవి మానవుణ్ణి శాశ్వతం చేస్తాయి.

ఆలోచించండి - చెప్పండి

1. కవి వేటిని గొప్పరోజులన్నాడు? ఎందుకు?

జ. మానవుడు

1) కిలకిలలు మాని కలాభాషలు నేర్చుకొన్నరోజు.

2) చిన్నచిన్న మాటలతో జానపదాలు అల్లుకొన్నరోజు

3) వరిధాన్యం పండించుకున్నరోజు.

4) కళలను పెంపొందించుకున్న రోజు గొప్ప రోజులని కవి చెప్పాడు.

ఎందుకంటే మానవుడు కళలను కవితలను ఆధారం చేసుకొని, నాడు విజ్ఞాన మార్గంలో ప్రయాణించాడు.

2. మీ దృష్టిలో ఏవి గొప్పరోజులు? ఎందుకు?

జ. 1) మానవుడు చంద్రమండలానికి విహారయాత్రలు వెళ్ళి తిరిగివచ్చిన రోజు.

2) మానువులందరికీ ప్రభుత్వం కూడు, గూడు, గుడ్డ సమకూర్చకలిగిన రోజు.

3) చదివిన ప్రతివానికీ మంచి ఉద్యోగం దొరికినరోజు, గొప్పరోజులని నా అభిప్రాయం.

ఎందుకంటే శాస్త్ర విజ్ఞానం ఆనాడు ఫలోన్ముఖం అయ్యింది. ప్రజలు అందరు సుఖవంతంగా తమ జీవన యాత్ర సాగిస్తారు.

3. 'కళలూ, కవితలూ - పెనవేసుకోవడం' అనే వాక్యాలను సమర్థిస్తూ మాట్లాడండి.

జ. మానవుల జీవిత చరిత్రలో ఏనాడు కళలూ, కవితలూ పెనవేసుకొంటాయో, ఆరోజు మానవచరిత్రలో పండుగరోజు అని కవి చెప్పాడు. లలిత కళలయిన సంగీతం, కవిత్వం, చిత్రలేఖనం, నాట్యం అనేవి మానవుడి జీవితాన్ని సుఖమయం చేస్తాయి. కవిత్వం, కళలు అనేవి సకల మానవాళికీ దిశా నిర్ధేశం చేస్తాయి. అందుకే మానవుల బ్రతుకలో అవి అంతర్భాగంకావాలి. కళలు, కవితలు మానవుడి జీవితంలో ఎదురయ్యే అలసటనూ, యాంత్రికతనూ దూరం చేసి, ఆనందాన్ని ఇస్తాయి.

4. "మిన్నందుకుంటున్న చిన్నవాడు" అని కవి ఎందుకన్నాడు కవి?

జ. మానవుడు ఆదిమకాలంలో అనగా రాతియుగం రోజుల్లో నాగరికత లేకుండా జీవించేవాడు. అంటే బట్ట కట్టుకోవాలని కూడా తెలియని చిన్నపిల్లవాడిలా చిన్నవాడుగా ఉన్నాడు.

ఇప్పుడు వైజ్ఞానిక యుగంలో కళలతో, కవిత్వంతో మిన్ను అందుకున్నాడు. అంటే ఆకాశం ఎత్తుకు పెరిగాడు. అంటే వైజ్ఞానికంగా అభ్యున్నతిని పొందాడని భావం.

ఇవి చేయండి

అవగాహన – ప్రతిస్పందన

1. 'మాణిక్యవీణ' శీర్షికన ఉన్న కవిత విన్న తర్వాత, మీకు ఎలాంటి అనుభూతి కలిగిందో చెప్పండి.

జ. మానవుని జీవితయాత్రలో కళ, కవిత్వం పెనవేసుకున్నాయనీ, అవే మానవుడు వెంట ఉండి మానవుణ్ణి నడిపిస్తున్నాయని అనుభూతి కలిగింది. మానవుడు నిత్యం జ్ఞానాన్ని అన్వేషిస్తాడని అనుభూతి కలిగింది. మానవ జీవితంతో పెనవేసుకున్న కళలు, సాహిత్యం అన్నవి, మానవుడికి అనాదిగా సంక్రమించిన ఆస్తి అనీ, మానవుడు విజ్ఞాన మార్గంలో ప్రయాణిస్తూ, సంస్కృతిని గౌరవిస్తే చిరంజీవి అవుతాడనీ అనుభూతి కలిగింది. శాస్త్ర సాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవనశైలి కూడా ఎదగాలని అనుభూతి కల్గింది.

2. 'మాణిక్యవీణ వచన కవితను భావయుక్తంగా పాడండి. దీని భావాన్ని సొంతమాటల్లో చెప్పండి.

జ. వచన కవితను భావయుక్తంగా పాడడం, మీ గురువు గారి దగ్గర నేర్చుకొని పాడండి. మాణిక్యవీణ (భావం సొంతమాటల్లో) (కవితా సారాంశం) : మంత్రాలతో చింతకాయలు ఎలా రాలవో, అలగే స్తుతి పద్యాల ధాటితో చింతలు తొలగిపోవు. యంత్రాలతో రోగాలు నయం కానట్లే, తంత్రాలతో సమాజ సమస్యలు దారికిరావు. కడుపులో కేన్సరుతో సంఘం బాధపడుతూ ఉంటే, అంతరిక్షంలోకి రాకెట్లు పంపితే మాత్రం ఏం ప్రయోజనం? మనిషి పుట్టగానే ప్రకృతిని చూచి అనందించాడు. దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అతడు ప్రయత్నించాడు. ప్రకృతిలోని రంగులనూ, ధ్వనులనూ అనుకరించాడు. మానవుడు గుహలలో జీవించే ఆదిమకాలంలోనే, గోడలపై జంతువుల బొమ్మలు గీశాడు. ఎండిన చెట్లు చిగిర్చేలా పాడాడు. గజ్జెకట్టి నాట్యం చేశాడు. చక్యని తీరుగా పదాలు పాడుకున్నాడు.

'చక్రం' కనుక్కొన్న రోజు, 'లిపి' తో రాసిన రోజు, నిప్పును కనిపెట్టినరోజు, మానవ చరిత్రలో మంచిరోజులు. మానవుడు అర్థవంతమైన భాషలు నేర్చుకొన్నరోజు, చిన్నమాటలతో జానపదగీతాలు అల్లుకున్న రోజు, ధాన్యంపండించిన రోజు, కళలను పండించిన రోజు గొప్పరోజులు. మానవచరిత్రలో అవి అన్నీ పండుగరోజులు. కళలు, కవితలు, విజ్ఞానం, ప్రజ్ఞానం కలగలసి మానవుడిని మహోన్నతంగా నడిపిస్తాయి. ఈ విధంగా నేలనుండి ఎదిగి మానవుడు ఆకాశాన్ని అందుకున్న చిన్నవాడు. మానవుడు చిరంజీవి. అతి ప్రాచీనుడు. అనాదిగా నడుస్తున్న ఈ మానవుడి జీవనయాత్రలో కళాకవితలూ, జ్ఞాన విజ్ఞానాలూ, మానవుడి వెంటనే ఉండి, అతనితో నడుస్తూ, అతణ్ణి నడిపిస్తున్నాయి.

3. పొట్లపల్లి రామారావు రాసిన కింది కవితను చదివి ప్రశ్నలకు జవాబులివ్వండి.

**వచన కవిత :**

"ఎన్ని దినములు నీవు, ఇల గడిపినను ఏమి?

ఎన్ని జన్మాలింక, ఎదిరి చూచిన ఏమి?

ఎన్నాళ్ళకైన నీ, ఔన్నత్యమును నీవె

సాధించ వలెనోయి, శోధించ వలెనోయి !

నీలోన వెలుగొందు, నీ స్వశక్తిని మరచి

పరుల పంచల జూడ, ఫలమేమి కలదోయి!"

అ) పై కవితకు పేరు పెట్టండి.

జ. పై కవితకు పేరు "స్వశక్తి ఔన్నత్యము".

ఆ) ఔన్నత్యం పొందడానికి, కవి ఏం చేయాలని చెప్తున్నాడు?

జ. ఔన్నత్యం పొందడానికి, స్వశక్తిని వినియోగించి శోధించి సాధించాలని చెప్తున్నాడు.

ఇ) స్వశక్తికి, ఇతరులపై ఆధారపడడానికి గల తేడా ఏమిటి ?

జ. స్వశక్తితో శోధిస్తే కార్యం సాధించగలం. పరులపై ఆధారపడితే ఫలితం ఏమీ ఉండదు.

ఈ) పరుల పంచ : పరుల పంచన పరమాన్న త్రాగడం కన్న, మనం ఇంట్లో గంజి త్రాగడం మేలు.

4. ఈ పాఠంలోని "అంత్యప్రాస" పదాలు వెదకండి. అలాంటివే మరికొన్ని పదాలను రాయండి.

జ. పాఠంలోని అంత్యప్రాస పదాలు :

1) అనవచ్చు – అనిపించనూవచ్చు

2) ఆరంభించనాడు – కట్టినాడు

3) ప్రముఖదినమో – శుభదినమో

4) నేర్చుకొన్నరోజు – పదాలల్లు కొన్నరోజు

5) పండించుకున్న రోజు – పండించుకున్నరోజు

6) చిన్నవాడు మానవుడు – చిరంజీవి మానవుడ – చిరంతనుడు మానవుడు

మరికొన్ని అంత్యప్రాసలు :

1) ఆరుద్ర గారి కూనలమ్మ పదాల నుండి :

1) భాగవతమున భక్తి – భారతములో ముక్తి – రామకథయే రక్తి

2) సర్వజనులకు శాంతి – స్వస్తి సంపద క్రాంతి – నే కోరు విక్రాంతి

2) గంగాపురం హనుమచ్ఛర్మగారి 'దుందిభి' నుండి :

1) జామీ ఫలములై – తాంబూల దళములై – ఇక్షు దండములై

3) శ్రీశ్రీ గారి 'ప్రతిజ్ఞ' గేయం నుండి :

1) పొలాల నన్నీ – హలాల దున్నీ    2) ఘర్మ జలానికి – ధర్మ జలానికి

3) సంధానిస్తూ – సంరావిస్తూ    4) దారిద్ర్యాలూ – దౌర్జన్యాలూ

5. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా జవాబులు రాయండి.

అ) "మంత్రాలతో చింతకాయలు ............................ " అనే కవి వేటితో పోల్చాడు?

జ. మంత్రాలతో చింతకాయలు, పద్యసంత్రాసంతో చింతలుగా, తంత్రాలతో సమాజరుగ్మతలుగా కవి పోల్చాడు.

ఆ) కవి వేటిని శుభదినాలని వర్ణించాడు?

జ. మానవుడు చక్రాన్ని కనుకొన్న రోజునూ, నాలుగు గీతలతో ఒక అక్షరాన్ని విరచించిన రోజునూ, నిప్పును కనిపెట్టిన రోజునూ, కిలకిలు మాని కలభాషలు నేర్చుకున్న రోజునూ, చిన్న చిన్న మాటలతో పదాలు అల్లుకున్న రోజునూ, వరిధాన్యం పండించిన రోజునూ, కళలను పండించుకున్న రోజునూ శుభదినాలని, గొప్ప రోజులనీ అవి పండుగ రోజులనీ కవి వర్ణించాడు.

ఇ. మానవుణ్ణి శాశ్వతంగా నిల్పేవి ఏవి ?

జ. కళలు, కవతలు, విజ్ఞానం, ప్రజ్ఞానం కలగలిసి మానవుణ్ణి నడిపిస్తాయి. అప్పుడు మానవుడు నేల నుండి ఆకాశాన్ని అందుకుంటాడు. మానవుడు ఆ విధంగా చిరంజీవి, చిరంతనుడు అవుతాడు. అనాదిగా నడుస్తున్న మానవ మహాప్రస్థానంలో, కళా కవితలు, జ్ఞాన విజ్ఞానాలు అతని వెంట నుండి నడిపస్తూ అతణ్ణి శాశ్వతుణ్ణి చేస్తాయి.

ఈ. విద్వాన్ విశ్వం గురించి, ఆయన కవితాశైలిని గురించి ఐదు వాక్యాలు రాయండి.

జ. విద్వాన్ విశ్వం, మానవీయకవి, సాహితీవేత్త, సంస్కృతాంధ్ర, ఆంగ్లభాషలలో పండితుడు, మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ. ఆంధ్రజ్యోతి పత్రికలలో వివిధ హెూదాలలో పనిచేశాడు.

ఆంధ్రప్రభ వారపత్రికలో ఈయన 'మాణిక్యవీణ' శీర్షికతో కవితలు రాశాడు. మాణిక్యవీణను మీటి. మానవీయరాగాల్ని పల్కించిన ఈ కవిత, మానవుడి చరిత్ర ఘట్టాల్ని తరచి చూపి, మనిషి శాశ్వతత్వాన్ని తెల్పింది.

మానవ జీవన ప్రస్థానంతో కళ, కవిత్వం పెనవేసుకున్నాయని, మనిషి జ్ఞానాన్వేషియని ఈ కవిత వెల్లడించింది. ఇది "వచన కవిత" అనే ప్రక్రియ, విశ్వంగారి కవితాశైలికి ఉదాహరణం.

"మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే"

"తంత్రాలతో సమాజ రుగ్మతలు, దారికి వస్తాయా?" మొ॥నవి.

వ్యక్తీకరణ – సృజనాత్మకత

కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

అ. చరిత్రలో మైలురాళ్ళుగా నిల్చిన అంశాలేవి? ఇవి దేనికి ప్రతీకగా భావిస్తున్నావు?

జ. మానవుడు చక్రం కనుక్కున్న రోజు,నాలుగు గీతలతో ఆకారం విరచించిన రోజు, తప్పటడుగులు మాని తాండవం చేసిన రోజు, భాషలు నేర్చుకున్నరోజు, అలతి మాటలతో పదాలు అల్లుకున్న రోజు, ధాన్యం పండించుకున్న రోజు, కళలను పండించుకున్న రోజు మానవ జీవనచరిత్రలో మైలురాళ్ళుగా నిలుస్తాయి.

ఇవి మానవుని జీవనయాత్రలో అభ్యుదయానికి, విజ్ఞానానికి ప్రతీకగా భావిస్తున్నాను.

ఆ. "మిన్నులు పడ్డచోటి నుంచి ........ తిన్నగా ఎదిగి మిన్నందుకుంటున్న చిన్నవాడు మానవుడు" అని కవి వర్ణించాడు ఈవాక్యాల మీద నీ అభిప్రాయమేమిటి?

జ. 'మిన్నులు పడ్డచోటు' అంటే ఆకాశం కిందకు పడింది అన్నట్లు కనిపించే దూరాన ఉన్న నేల. ఆ నేల నుండి మానవుడు ఆకాశం అందుకున్నాడట. అంటే 'మానవుడు కళలు, కవితలు, విజ్ఞానం, ప్రజ్ఞానం క్రమంగా నేర్చుకొని, అభ్యుదయం పొందాడని దీన భావం. మానవుడు వైజ్ఞానిక మహాప్రస్థానంలో నేల నుండి ఆకాశానికి దూసుకుపోయాడని భావం.

ఇ. మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో ఆంతర్యం ఏమై ఉంటుంది?

జ. అసాధారణ పర్వదినాలు, అంటే గొప్ప పండుగరోజులు. మానవుడు పుట్టినప్పుడు ఇల్లు కట్టుకోవడం తెలియక గుహలలో నివసించాడు. 'చక్రం' గురించి తెలియక నడచి ప్రయాణం సాగించాడు. నిప్పు గురించి తెలియక పచ్చిమాంసం తిన్నాడు. అక్షరం తెలియక గీతలు గీశాడు. భాషలు తెలియక కిచకిచ లాడాడు.

అటవంటి ఆదిమానవుడు కనిపెట్టిన చక్రం, నిప్పు, కళలు, భాష, కవిత్వం, వ్యవసాయ పద్ధతులు మొదలయినవన్నీ, మానవుడు అభ్యుదయ యాత్రలో గొప్ప పండుగ రోజులని కవి ఆంతర్యం.

2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

అ) మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా! దీనినెలా సమర్థిస్తావు?

జ. మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడుగా ఉన్నాయని కవి చెప్పిన మాట నిజం.

ఆదిమ మానవుడికి కళలు తెలియవు. అతడు ప్రకృతిని చూచి పరవశుడయి, ప్రకృతిని అధీనం చేసుకోవడానికి యత్నించాడు. ఆ ప్రయత్నంలో అతడు ఎంతో విజ్ఞానం సంపాదించాడు. చిత్రలేఖనం నేర్చుకున్నాడు. రంగులనూ, ధ్వనులను అనుకరించాడు. ఎండిన మోళ్ళు చివురించేలా పాటలు పాడడం నేర్చాడు. కాలికి గజ్జెకట్టి నాట్యం చేయడం నేర్చుకున్నాడు. చిక్కని పదాలతో కవిత్వం చెప్పడం నేర్చుకున్నాడు.

గీతలు గీయడం ద్వారా లిపిని నేర్చుకొని తన అభిప్రాయాన్ని ఇతరులకు తెలుపగలిగాడు. చిన్న చిన్న మాటలతో చక్కగా జానపదగీతాలు అల్లుకున్నాడు. ధాన్యం పండించుకొని దానిని ఆహారంగా తిన్నాడు. అతనికి జీవితంలో కలిగిన అలసటనూ, యాంత్రికతనూ కళా కవితల ద్వారా దూరం చేసుకున్నాడు.

విజ్ఞానం అభివృద్ధి చేసుకొని చక్రం కనిపెట్టి దాని ద్వారా పరిశ్రమలు, వాహనాలు, యంత్రాలు కనిపెట్టి ఎంతో వైజ్ఞానికంగా ముందుకుసాగాడు. నిప్పును కనిపెట్టి, అనేక వంటకాలు వండుకొని తిన్నాడు.

ఆదిమ మానవుడు ఈ విధంగా కళలు, కవిత్వం, విజ్ఞానం నేర్చుకోవడం ద్వారా, మిన్నులు పడ్డచోటు నుండి ఎదిగి మిన్నందుకున్నాడు. అతని ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడుగా ఉన్నాయి.

ఆ) మాణిక్యవీణ కవితా సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

జ. మంత్రాలతో చింతకాయలు ఎలా రాలవో, అలాగే పద్యాల ధాటితో చింతలు తొలగిపోవు. యంత్రాలతో రోగాలు నయం కానట్లే, తంత్రాలతో సమాజ సమస్యలు దారికి రావు.

కడుపులో కేన్సరుతో సంఘం బాధపడుతూ ఉంటే, అంతరిక్షంలోకి రాకెట్లు పంపితే మాత్రం ఏం ప్రయోజనం? మనిషి పుట్టగానే ప్రకృతిని చూచి ఆనందించాడు. దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అతడు ప్రయత్నించాడు.ప్రకృతిలోని రంగులనూ, ధ్వనులనూ అనుకరించాడు.

మానవుడు గుహలలో జీవించే ఆదిమకాలంలోనే, గోడలూ జంతువుల బొమ్మలు గీశాడు. ఎండిన చెట్లు చిగిర్చేలా పాడాడు. గజ్జెకట్టి నాట్యం చేశాడు. చక్కని తీరుగా పదాలు పాడుకున్నాడు.

'చక్రం' కనుక్కొన్న రోజు, 'లిపి' తో రాసిన రోజు, నిప్పును కనిపెట్టిన రోజు, చక్కగా నాట్యం చేసిన రోజు, మానవ చరిత్రలో మంచిరోజులు. మానవుడు అర్థవంతమైన భాషలు నేర్చుకొన్న రోజు, చిన్నమాటలతో జానపదగీతాలు అల్లుకున్న రోజు, ధాన్యం పండించిన రోజు, కళలను పండించిన రోజు గొప్పరోజులు. మానవచరిత్రలో అవి అన్నీ పండుగరోజులు.

కళలు, కవితలు, విజ్ఞానం, ప్రజ్ఞానం కలగలసి మానవుడిని మహోన్నతంగా నడిపిస్తాయి. ఈ విధంగా నేల నుండి ఎదిగి మానవుడు ఆకాశాన్ని అందుకున్న చిన్నవాడు. మానవుడు చిరంజీవి. అతి ప్రాచీనుడు.

అనాదిగా నడుస్తున్న ఈ మానవుడి జీవనయాత్రలో కళాకవితలూ, జ్ఞాన విజ్ఞానాలూ, మానవుడి వెంటనే ఉండి, అతనితో నడుస్తూ, అతణ్ణి నడిపిస్తున్నాయి.

3. కింది అంశాల గురించి సృజనాత్మకంగా/ప్రశంసిస్తూ రాయండి.

అ) నీ చుట్టూ ఉన్న పరిసరాల్లో, మానవ జీవితంలో కలిగిన మార్పులను, అభివృద్ధిని వర్ణిస్తూ 10 పంక్తులకు తక్కువ కాకుండా ఒక కవితను రాయండి.

జ. అభ్యుదయం – అభ్యుదయం – ఇంటింటా నవోదయం
మా చుట్టూ గొప్ప మార్పు – ప్రగతి కిదియె కొత్త తూర్పు
పాకలు పడుకున్నాయి – డాబాల్ మేల్కొన్నాయి
దీపం బుడ్డీ, లాంతరు దివికి జారుకున్నాయి – ట్యూబులైట్లు, ఫ్లోరుసెంటు టప్పుమనీ మెరిశాయి
పొగపొయ్యిలు అటకలెక్కె – గ్యాసు పొయ్యి వంటకెక్క
కుండనీళ్ళ బండలయ్యె – ఫ్రిడ్జి బాక్సులందయయ్యె
రేడియోలు ముసుగుదన్నె – కలరు టీవి మిన్ను తన్నె
బంతీ చేమంతి త్రుంచి – కాగజ్ పూల్కాంతి మించె
బడిపాకలు భగ్గుమనయె – కాన్వెంటుల నిగ్గులదరె
నూతులన్ని పూడిపోయె – సిల్కుచీర ఒంటి కమరె
సైకిళ్ళూ తూకమయ్యె – మోటార్లూ మోజులయ్యె
సెల్‌ఫోన్లూ సరదా అయ్యె – గ్రామఫోన్లు గ్రౌండుపడియె
నాటకాలు పాతపడియె – సినిమాలు పెరిగిపోయె
అభ్యుదయం – అభ్యుదయం – మా గ్రామం మహోదయం.

ఆ) విద్వాన్ విశ్వం కవితా శిల్పాన్ని ప్రశంసిస్తూ మిత్రనికి లేఖ రాయండి.

జ. **మిత్రునకు లేఖ**

గుంటూరు,

ది: 10.04.2015.

మిత్రుడు రామారావునకు,

శుభాభినందనలు, నీ లేఖ అందింది నేను ఈ మధ్య విద్వాన్ విశ్వంగారి 'మాణిక్యవీణ' వచన కవిత చదివాను. విశ్వంగారు గొప్ప కవి పండితుడు. ఆయన 'విశ్వరూపి నా హృదయం' అని ప్రకటించుకున్నాడు. ఈ కవితలో చక్కని అభ్యుదయ భావాలు వెలిబుచ్చాడు.

మానవులు కేన్సరుతో బాధపడుతూ ఉంటే, దానికి మందులు కనుక్కోకుండా, రోదసీలోకి ఉపగ్రహాలు పంపడం వల్ల ప్రయోజనం ఏముంటుందని శాస్త్రజ్ఞులను ప్రశ్నించాడు.

తంత్రాలతో సమాజ సమస్యలు దారికి రావని హెచ్చరించాడు. శాస్త్రజ్ఞులు నిప్పునూ, చక్రాన్నీ కనిపెట్టినరోజు నిజంగా, మానవ చరిత్రలో పండుగరోజు అని గుర్తు చేశాడు.

మానవ జీవితాన్ని కళలూ, కవిత్వం, విజ్ఞానం నడిపిస్తున్నాయన్న యధార్థాన్ని విశ్వంగారు చెప్పాడు.

వచన కవితా రచనలో ఆయన చిన్న చిన్న పదాలతో లోతైన భావాలను తేలికగా అందించాడు.

విశ్వంగారు మాణిక్యవీణను మీటి, మానవీయ రాగాల్ని పలికించాడు. చక్కని లలిత పదాలతో, అనుప్రాసలతో కవిత మనోహరంగా చెప్పాడు.

తప్పక నీవు ఈ కవిత చదువు. ఉంటా.

ఇట్లు

నీ ప్రియమిత్రుడు,

యన్. శ్రీకాంత్.

**చిరునామా :**

యన్. రామారావు,

S/o యన్. కృష్ణారావు గారు,

రామారావు పేట,

కాకినాడ, తూ॥గో॥జిల్లా.

**3.భాషాంశాలు** **పదజాలం**

**1) కింది వాక్యాలు చదివి గీత గీసిన పదాలకు అర్థం రాయండి. పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

**అ) <u>రోదసి</u>లోకి దూసుకెళ్ళిన మరో ఉపగ్రహం.**

జ. **రోదసి** = అంతరిక్షం

**సొంతవాక్యం** : మనదేశం భాస్కర–2 అనే ఉపగ్రహాన్ని <u>రోదసి</u>లోకి పంపింది.

**ఆ) విద్యార్థులంతా పరీక్షలకు <u>ఆయత్తమవుతున్నారు.</u>**

జ) **ఆయత్తమవుతున్నారు** = సిద్ధమవుతున్నారు.

**సొంతవాక్యం** : ప్రపంచకప్పు పోటీలకు మన క్రికెట్ జట్టు ఆటగాళ్ళు <u>ఆయత్తమవుతున్నారు.</u>

**ఇ) <u>రుగ్మత</u> ఉన్న ఈ సమాజానికి, మానవీయ విలువలతో చికిత్స అవసరం.**

**జ.** **<u>రుగ్మత</u> =** జబ్బు

**సొంతవాక్యం :** అవినీతి అనే <u>రుగ్మత,</u> మనదేశాన్ని నేడు పట్టి పీడిస్తోంది.

**ఈ) <u>కళవళపడ</u>టమెందుకు ? నెమ్మదిగా జవాబు చెప్పు.**

**జ.** **కళవళం** = తొట్రుపాటు

**సొంతవాక్యం :** ఇంటర్వ్యూలో <u>కళవళము</u> పడకుండా ధైర్యంగా జవాబులు చెప్పాలి.

**2. పాఠం ఆధారంగా కింది వాక్యాలకు సమానమైన పదాల్ని వెతికి రాయండి.**

| | |
|---|---|
| ఒకరిని చూసి మరొకరు చేయడం | |
| పనిచేయడానికి సిద్ధమవడం | |
| అద్భుతంగా నాట్యమాడటం | |
| పనిని మొదలుపెట్టడం | |

**జ.**

| | |
|---|---|
| ఒకరిని చూసి మరొకరు చేయడం | అనుకరించడం |
| పనిచేయడానికి సిద్ధమవడం | ఆయత్తమవడం |
| అద్భుతంగా నాట్యమాడటం | గజ్జె కట్టడం |
| పనిని మొదలుపెట్టడం | ఆరంభించడం |

**3. కింది జాతీయాలను ఏయే సందర్భాల్లో ప్రయోగిస్తారో తెలిపి సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

**అ) మంత్రాలకు చింతకాయలు రాలడం :**

**జ.** మంత్రాలు చదవడానికీ, చెట్టుపై ఉన్న చింతకాయలు నేలపై రాలడానికీ సంబంధం లేదు. ఇలా బొత్తిగా సంబంధం లేనిదని చెప్పే సందర్భంలో ఈ పదబంధాన్ని ప్రయోగిస్తాం.

**ఆ) మిన్నందుకోవడం :**

**జ.** మిన్ను అందుకోవడం అంటే ఆకాశాన్ని అందుకోవడం అని అర్థం. సంతోషంతో ఉప్పొంగి పోవడం అనే సందర్భంలో ఈ పదబంధాన్ని ప్రయోగిస్తాం.

**ఇ) గజ్జెకట్టడం :**

**జ.** గజ్జెకట్టడం అంటే కాలికి గజ్జెలు కట్టుకొని నాట్యం చేయడం అని అర్థం. ఈ పదబంధాన్ని అద్భుతంగా నాట్యం చేయడం అనే సందర్భంలో ప్రయోగిస్తాం.

**4. కింది పదాలకు అదే అర్థం వచ్చే మరి రెండు పదాలు రాయండి.**

**అ) అమ్మ <u>బాస</u>లోనే నేను మాట్లాడతాను.**

**జ)** అమ్మ <u>బాష</u>లోనే నేను మాట్లాడతాను.

**ఆ) మన కవులు రచించిన <u>కైతలు</u> భారతి మెడలో అలంకరించిన హారాలు.**

**జ)** మన కవులు రచించిన <u>కవితలు,</u> భారతి మెడలో అలంకరించిన హారాలు.

**ఇ) <u>విన్నాణము</u> పెంచుకోకపోతే, భవిష్యత్తు అంధకారమవుతుంది.**

**జ)** <u>విజ్ఞానము</u> పెంచుకోకపోతే, భవిష్యత్తు అంధకారమవుతుంది.

**ఈ) సింహాలు <u>గొబల్లో</u> నిద్రిస్తున్నాయి.**

**జ.** సింహాలు <u>గృహల్లో</u> నిద్రిస్తున్నాయి.

## వ్యాకరణాంశాలు

**1) కింది పదాల్లో నుగాగమ సంధి పదాలను గుర్తించి, విడదీసి సూత్రం రాయండి.**

**నిట్టనిలువు, తెల్లందనము, పోమేదేమి, తళుకుం గజ్జెలు, మహోపకారం, సరసపుఁదనము**

1. **తెల్లందనము =** తెల్ల + తనము = నుగాగమ సంధి

**సూత్రం :** అదంత గుణవాచకాలకు తనము పరమైతే నుగాగమం వస్తుంది.

**ఉదా :** తెల్ల + న్ + తనము

తరువాత సరళాదేశసంధి రాగా **ఉదా :** తెల్లందనము.

2. **తళుకుం గజ్జెలు =** తళుకు + గజ్జెలు = నుగాగమ సంధి

**సూత్రం1 :** ఉదంత స్త్రీ సమాలకు పుంపులకు పురుష సరళాలు పరమైతే నుగాగమం వస్తుంది.

**ఉదా :** తళుకు + న్ + గజ్జెలు

**సూత్రం2 :** ద్రుతానికి సరళ స్థిరాలు పరమైతే, బిందు సంశ్లేషలు విభాషగా వస్తాయి.

**ఉదా :** తళుకుం గజ్జెలు

3. **సరసపుఁదనము =** సరసము + తనము = నుగాగమ సంధి

**సూత్రం1 :** కర్మధారయంలో మువర్ణకానికి పుంపులు ఆదేశంగా వస్తాయి.

**ఉదా :** సరసపు + తనము

**సూత్రం2 :** ఉదంత స్త్రీ సమాలకు పుంపులకు పురుష సరళాలు పరమైతే నుగాగమం వస్తుంది.

**ఉదా :** సరసపు + న్ + తనము

తరువాత సరళాదేశసంధి రాగా. **ఉదా** : సరసపుఁదనము

**2) కింది వాటిని జతపరచండి.**

| సమాసపదం | | విగ్రహవాక్యం | | సమాసంపేరు |
|---|---|---|---|---|
| 1) ప్రముఖ దినం | ( ) | క) మానవుల యొక్క చరిత్ర | ( ) | గ) నఞ్ తత్పురుష సమాసం |
| 2) నాలుగు గీతలు | ( ) | చ) సాధారణం కానిది | ( ) | జ) విశేషణ పూర్వపద కర్మదారయం |
| 3) అసాధారణం | ( ) | ట) నాలుగుసంఖ్యగల గీతలు | ( ) | డ) షష్ఠీ తత్పురుష సమాసం |
| 4) మానవ చరిత్ర | ( ) | త) ప్రముఖమైన దినం | ( ) | ద) ద్విగు సమాసం |

**జ. జతపరచడం**

| సమాసపదం | | విగ్రహవాక్యం | | సమాసంపేరు |
|---|---|---|---|---|
| 1) ప్రముఖ దినం | (త) | క) మానవుల యొక్క చరిత్ర | (డ) | గ) నఞ్ తత్పురుష సమాసం |
| 2) నాలుగు గీతలు | (ట) | చ) సాధారణం కానిది | (గ) | జ) విశేషణ పూర్వపద కర్మదారయం |
| 3) అసాధారణం | (చ) | ట) నాలుగుసంఖ్యగల గీతలు | (ద) | డ) షష్ఠీ తత్పురుష సమాసం |
| 4) మానవ చరిత్ర | (క) | త) ప్రముఖమైన దినం | (జ) | ద) ద్విగు సమాసం |

**ఆ) మానవ జీవనం సుకుమారం**

**అర్థం** 1. మా నవ (ఆధునిక) జీవితం సుకుమారమైనది.

2. మానవ (మనిషి) జీవితం సుకుమారమైనది.

**గమనిక** : పై అర్థాలను గమనించారు కదా। ఒకే శబ్దం రెండు వేర్వేరు అర్థాలను అందిస్తున్నది. అంటే విభిన్న అర్థాలు ఆశ్రయించి ఉన్నాయి. ఇలి ఉంటే వాటిని శ్లేషాలంకారం అని అంటారు.

**శ్లేషాలంకారం (లక్షణం) :** నానార్థములను కలిగి ఉండే అలంకారం, శ్లేష

**అభ్యాసం** : కింది లక్ష్యాలలో ఉన్న అలంకారాన్ని గుర్తించి సమన్వయం చేయండి.

**1. రాజు కువలయానందకరుడు**

**అర్థం :** 1. రాజు (చంద్రుడు) కువలయములకు (కలువలకు) ఆనందకరుడు.

2. రాజు (దేశాన్ని పాలించే ప్రభువు) కువలయములకు (భూమండలానికి) ఆనందకరుడు.

**సమన్వయం** : రాజు కువలయానందకరుడు అనే వాక్యానికి.

1. చంద్రుడు కలువలకు ఆనందాన్ని ఇస్తాడు.
2. రాజు భూమండలానికి ఆనందాన్ని ఇస్తాడు.

అని రెండు అర్థాలు వస్తున్నాయి. ఇది నానార్థాలు కలిగి ఉన్న వాక్యం కాబట్టి, ఇక్కడ శ్లేషాలంకారం ఉంది.

2. **నీవేల వచ్చెదవు**

**అర్థం** : 1. నీవు ఏల (ఎందుకు) వస్తావు?

2. నీ వేలకు వస్తావు

**సమన్వయం** : నీవేల వచ్చెదవు అనే దానికి నానార్థాలు ఉన్నాయి. కాబట్టి ఈ వాక్యంలో శ్లేషాలంకారం ఉంది.

**భాషా కార్యకలాపాలు – ప్రాజెక్టుపని**

**దిన, వార పత్రికల ఆధారంగా, మీకు నచ్చిన రెండు కవితల్ని సేకరించి, అంశాల ఆధారంగా కింది పట్టికను పూరించండి.**

| క్ర.సం | కవితా శీర్షిక | పత్రిక తేదీ, రచయిత | కవితలో మీరు గుర్తించిన ప్రత్యేక అంశాలు | కవితలో నీకు బాగా నచ్చిన పంక్తులు |
|---|---|---|---|---|
| 1. | తేనెల తెలుగు | తెలుగు వెలుగు మాస పత్రిక సెప్టెంబరు 12 2013 | తెలుగు కమ్మని భాష, అంతు చిక్కని సొబగు తెలుగు | 1)వేలూరి పాటలో ఊటలా ఉబికింది<br>2) త్యాగయ్య గళములో రాగాలు పొదిగింది.<br>3)మరుమల్లెపూలలో పరిమళమ్ములు తెచ్చి దరహాస చంద్రికల్ విసరు తెలుగు. |
| 2. | అక్షరం నా ఊపిరి | తెలుగు వెలుగు అక్టోబరు 2013 మాసపత్రిక ఇంద్రగంటి నరసంహమూర్తి | పుస్తక పఠనం వృద్ధాప్యాన్ని అర్ధవంతంగా తీర్చిదిద్దింది. | 1) ఎవడైనా ఊకొడితే చాలు స్వోత్కర్ష గంటలతరబడి హితబోధలు, విరామం లేకుండా శ్రోతలె కరువు.<br>2) మనవరాలికి తాత మాట తలపోటు |
| 3. | మూర్తి మాట | సెప్టెంబరు. 2014 చైతన్యం కీశే॥ మంగళం పల్లి రామనరసిం హమూర్తి. | 1) తేనె లొలుకు పలుకు వీనుల విందురా.<br>2) అన్ని యిచ్చు శివుడు సున్నగా మిగులురా. | 1) కండ్లజోడు బరువు కనని ముక్కుకు నేల.<br>2) చిలిపి చేష్టలందు చిన్ని కృష్ణుడు ముద్దు.<br>3) చినుత పదములందు సిరిమువ్వ సవ్వడి. |
| 4. | సంక్రాంతి | జనవరి 2015 తె లుగు వెలుగు డి. జయంత్ | 1) భోగిమంటల వెచ్చదనం<br>2) పిండి వంటల తియ్యదనం<br>3) రంగవల్లుల చక్కదనం | 1) సంక్రాంతి తెచ్చింది తెలుగుదనం<br>2) ఇంటిల్లిపాదికి అభినందనం |

**అ) పాఠంలో మరికొన్ని సందులు సూత్రాలు :**

1) **ద్విరుక్తటకారాదేశ సంధి :**

**సూత్రం :** కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దాలలోని ఱ, డ లకు, అచ్చు పరమైతే ద్విరుక్తటకారం వస్తుంది.

**ఉదా :** కట్టెదుట = కడు + ఎదుట = ద్విరుక్తటకారాదేశ సంధి.

2) **ఆమ్రేడిత ద్విరుక్తటకారాదేశ సంధి :**

**సూత్రం** : ఆమ్రేడితం పరమైనప్పుడు, కడాదుల మొదటి అచ్చు మీది వర్ణాలకు అన్నింటికి, అదంతమైనద్విరుక్తటకారం వస్తుంది.

**ఉదా :** నిట్టనిలువు = నిలువు + నిలువు = ఆమ్రేడిత ద్విరుక్తటకారాదేశ సంధి.

3) **లులన సంధి :**

**సూత్రం :** లులనలు పరమైనప్పుడు, ఒకానొకప్పుడు ముగాగమానికి లోపం, దాని పూర్వస్వరానికి దీర్ఘం వస్తాయి.

**ఉదా :** గుర్రాలు = గుర్రము + లు = లులన సంధి

పదాలు = పదము + లు = లులన సంధి

4. **ఉత్వ సంధి :**

**సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు సంధి తప్పకుండా వస్తుంది.

**ఉదా :** మిన్నందుకొన్న = మిన్ను + అందుకొన్న = ఉత్వ సంధి

ఆయత్తమయినాడు = ఆయత్తము + అయినాడు = ఉత్వ సంధి

5. **ఇత్వ సంధి :**

**సూత్రం :** ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికంగా వస్తుంది.

**ఉదా :** ఏమిటని = ఏమిటి + అని = ఇత్వ సంధి

**ఆ) పాఠంలో కొన్ని సమాసాలు :**

| సమాస పదం | | విగ్రహవాక్యం | | సమాసం పేరు |
|---|---|---|---|---|
| 1) మానవ చరిత్ర | – | మానవుల యొక్క చరిత్ర | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 2) పద్యసంత్రాసం | – | పద్యము యొక్క సంత్రాసం | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 3) సమాజ రుగ్మతలు | – | సమాజంలోని రుగ్మతలు | – | షష్ఠీతత్పురుష సమాసం |
| 4) చక్కని నొక్కులు | – | చక్కనైన నొక్కులు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 5) చిక్కని పదాలు | – | చిక్కనైన పదాలు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 6) శుభదినం | – | శుభమైన దినం | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 7) తప్పటడుగులు | – | తప్పు అయిన అడుగులు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 8) అలతి మాటలు | – | అలతియైన మాటలు | – | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 9) అనాది | – | ఆది కానిది | – | నఞ్ తత్పురుష సమాసం |
| 10) అందచందాలు | – | అందమును, చందమును | – | ద్వంద్వ సమాసం |

**ఇ) పాఠంలోని మరికొన్ని ప్రకృతి – వికృతులు**

| ప్రకృతి | – | వికృతి | ప్రకృతి | – | వికృతి |
|---|---|---|---|---|---|
| విజ్ఞానము | – | విన్నాణము | పర్వము | – | పబ్బము |
| భాషలు | – | బాసలు | గుహ | – | గొబ |
| పద్యము | – | పద్దెము | యంత్రము | – | జంత్రము |

**ఈ) పర్యాయపదాలు**

| | | | | |
|---|---|---|---|---|
| **1) మాట** | : | 1) పలుకు | 2) వచనము | 3) ఉక్తి |
| **2) అడుగు** | : | 1) పాదం | 2) చరణం | 3) పదం |
| **3) గుర్రాలు** | : | 1) అశ్వములు | 2) హయములు | 3) తురంగములు |
| **4) పొట్ట** | : | 1) కడుపు | 2) కుక్షి | 3) ఉదరం |

**సూక్తి :**

| | |
|---|---|
| **విద్యాదదాతి వినయం** | **విద్య వల్ల వినయం, వినయం వల్ల యోగ్యత,** |
| **వినయాద్యాతి పాత్రతామ్** | **యోగ్యత వల్ల ధనం, ధనం వల్ల దానం,** |
| **పాత్రాత్వాద్ధనమాప్నోతి** | **దానం వల్ల సుఖం లభిస్తాయి.** |
| **ధనాద్ధర్మం తత:సుఖమ్** | |

**– హితోపదేశం**

# 13. భిక్ష

## చదవండి – ఆలోచించి చెప్పండి.

కం. తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయచుట్టంబౌ౯
దన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ.

ప్రశ్నలు :

1. ఈ పద్యంలో శత్రువుగా దేనిని పేర్కొన్నాడు? ఎందుకు?

జ. ఈ పద్యంలో కోపాన్ని శత్రువుగా పేర్కొన్నాడు. శత్రువు ఎలా మనకు నష్టం కల్గిస్తాడో, కష్టం కల్గిస్తాడో, అలాగే కోపం కూడా మనకు కష్ట నష్టాలను కల్గిస్తుంది.

2. శాంతి రక్షగా ఉంటుందనడంలో కవి ఉద్దేశమేమిటి?

జ. 'శాంతి' అంటే కోపం వంటివి లేకపోవడం. శాంతగునం ఉంటే, అదే మనలను రక్షిస్తుంది. శాంతం ఉంటే ఎవరితోనూ మనకు తగవు రాదు. శాంతి మనకు రక్షణను కల్పిస్తుంది.

3. సంతోషాన్ని స్వర్గంగా కవి ఎందుకు భావిస్తున్నాడు?

జ. 'స్వర్గం' అంటే దేవతల లోకం. స్వర్గ లోకంలో ఉండే వారికి దుఃఖాలు ఉండవు. సంతోషమే ఉంటుంది. కాబట్టి మన సంతోషమే మనకు స్వర్గం వంటిదని కవి చెప్పాడు.

4. కోపం వల్ల కలిగే అనర్థాలను గురించిన సంఘటనలు మీకేమైనా తెలుసా? చెప్పండి.

జ. 1) కోపం వస్తే అనర్థాలు కలుగుతాయి. ఒకరోజున మా పక్క ఇంటివారు తమ వీధిని అంతా తుడిచి, ఆ తుక్కును మా ఇంటి ముందు పోశారు. నేను వారిపై కోపపడి తిట్టాను. వాళ్ళు నన్ను కొట్టబోయారు. మా అమ్మగారు ఎలాగో సర్దిచెప్పారు.

2) నేను సైకిలు మీద వెడుతూ ఒకరోజు కాలు జారి, పక్కవారి బండి కింద పడ్డాను. నాకు దెబ్బలు తగిలాయి. పక్కవారు నన్ను పట్టించుకోలేదు. నేను కోపంతో తగవుకు వెళ్ళాను. చివరకు ఒకరిపై ఒకరు పోలీసు కేసు పెట్టుకొన్నాం. మాకు వైద్యానికి, కేసులకు చాలా ఖర్చు అయ్యింది. కాబట్టి కోపం వల్ల అనర్థాలు కలుగుతాయి.

## పాఠ్యాంశ నేపథ్యం

వేదవ్యాసుడు నాలుగు వేదాలను విభజించాడు. ఆయన పంచమవేదం అని పేరు పొందిన మహాభారతాన్ని రచించాడు. అష్టాదశ పురాణాలనూ, ఉప పురాణాలనూ రచించాడు. బ్రహ్మజ్ఞాని అయిన వేదవ్యాసుడు, పరమ శివభక్తుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. పరమ పవిత్రమయినదీ, పరమేశ్వరునికి ప్రీతిపాత్రము అయినదీ అయిన కాశీ నగరంలో వేదవ్యాసుడు తన పదివేలమంది శిష్యులతో నివసిస్తున్నాడు. ఈయన శివధర్మాన్ని పాటిస్తూ బ్రాహ్మీ ముహూర్తంలోనే నిద్రలేచి, ఉదయం చేయవలసిన సంధ్యాది విధులు పూర్తిచేసి, మధ్యాహ్నం దాకా శివపురాణం చదివి, మధ్యాహ్నకాలంలో శిష్యులతో కలిసి కాశీనగరంలో భిక్షాటన చేసేవాడు. శిష్యులూ, తానూ వేర్వేరుగా భిక్షకు వెళ్ళి, తెచ్చిన ఆహారాన్ని రాశిగా పోసి, తెచ్చిన దానిలో సగం అతిథులకూ, అభ్యాగతులకూ సమర్పించి, మిగిలిన దానిని వారు తినేవారు.

ఒకసారి వ్యాసుడి మనస్సు నిబ్బరాన్ని ఈశ్వరుడు పరీక్షించాలని అనుకున్నాడు. "వ్యాసుని భక్తి ఏమాత్రముందో చూద్దాం. అతడు శిష్యులతో భిక్షకు వెళ్ళినప్పుడు ఏ ఇంటిలోనూ భిక్ష దొరకకుండా చెయ్యి" అని పార్వతికి చెప్పాడు. పార్వతీదేవి భర్త ఆజ్ఞ ప్రకారంగా కాశీ నగరంలోని స్త్రీల మనస్సులలో ప్రవేశించి, వ్యాసుడికి వారు భిక్ష పెట్టకుండా చేసింది. వ్యాసుడూ, శిష్యులూ భిక్ష కోసం వెళ్ళడంతో పాఠం మొదలవుతుంది.

## కవి పరిచయం

| | | |
|---|---|---|
| పాఠ్యభాగం పేరు | : | భిక్ష |
| ఏ గ్రంథం నుండి గ్రహింపబడింది | : | "కాశీఖండం" కావ్యంలోని సప్తమాశ్వాసం నుండి |
| రచయిత | : | శ్రీనాథుడు |
| కాలం | : | 1380–1470 (15వ శతాబ్దము) |
| ఎవరి ఆస్థాన కవి | : | రాజమహేంద్రవరం రెడ్డిరాజుల కొలువులో ఆస్థాన కవి |
| తల్లిదండ్రులు | : | శ్రీనాథుడు 'మారయ – భీమాంబ'ల ముద్దుబిడ్డడు. |
| బిరుదం | : | 'కవి సార్వభౌమ' |
| ప్రతిభా పాండిత్యం | : | ఆంధ్ర కవులలో కవిత్రయం తరువాత, అంతటి ప్రతిభావంతుడైన కవి. ఈయన |

| | | |
|---|---|---|
| | | పెదకోమటి వేమారెడ్డి కొలువులో "విద్యాధికారి"గా ఉండేవాడు. |
| డిండిముని కంచుఢక్క పగులగొట్టడం | : | ప్రౌఢదేవరాయల ఆస్థానంలో 'డిండిముడు' అనే గొప్ప పండితునితో వాదించి, ఆయనను ఓడించి, అతడి కంచుఢక్కను పగులగొట్టించాడు. |
| శ్రీనాథుని రచనలు | : | 1) మరుత్తరాట్చరిత్ర 2) శాలివాహన సప్తశతి 3) పండితారాధ్య చరిత్ర 4) కాశీఖండం 5) శృంగార నైషధం 6) హరవిలాసం 7) ధనంజయ విజయం 8) క్రీడాభిరామం 9) శివరాత్రి మహాత్మ్యం 10) పల్నాటి వీరచరిత్ర 1) నందనందన చరిత్ర అనేవి శ్రీనాథుడి రచనలు. |
| శ్రీనాథుని చాటువులు | : | శ్రీనాథుడి చమత్కారానికీ, లోకానుశీలతకూ, రసికతకూ, ఆయన జీవన విధానానికీ అద్దం పట్టే చాటువులు చాలా ఉన్నాయి. |
| కవితా లక్షణాలు | : | ఉద్దండలీల, ఉభయవాక్ప్రౌఢి, రసాభ్యుచితబంధం, సూక్తి వైచిత్రి |
| శ్రీనాథుని సీస పద్యాలు | : | శ్రీనాథుని సీస పద్యరచనా వైభవం, ఈయన కవితా వైశిష్ట్యానికి నిదర్శనం. ఈయన సీసపద్యాలు, మార్గదర్శకాలై గొప్ప అనుభూతిని కల్గిస్తాయి. |
| మహాప్రస్థానం | : | శ్రీనాథుడు అవసాన దశలో రాజాశ్రయం లేక వ్యవసాయం చేశాడు. పన్నులు చెల్లింపలేక, శిక్షలు అనుభవించాడు. అయినా ఆయనలో బేలతనం లేదు.<br>"దివిజ కవివరు గుండియల్ దిగ్గురనగ<br>నరుగుచున్నాడు శ్రీనాథుడమరపురికి" అని చెప్పాడు.<br>దేవతల మహాకవికి గుండె ఝల్లుమనేటట్లు శ్రీనాథుడు స్వర్గానికి వెడుతున్నాడని పై పద్యం భావం. |
| శివభక్తుడు | : | శివభక్తుడు ఆత్మస్థైర్యం కలవాడు, లోకజ్ఞుడు. తెలుగు మహాకవులలో ఉన్నత పీఠం అలంకరించాడు. |

## ప్రవేశిక

ఈ రోజుల్లో 'భిక్ష' అనే మాట 'అడుక్కుతినడం' అనే అల్పార్థానికి పరిమితమైంది. నిజానికి ఒకప్పుడు 'భిక్ష' అనేది పరమపవిత్రమైన వ్రతం. శివుడు భిక్షేశ్వరుడుగా ప్రసిద్ధి చెందాడు. గురువులు శిష్యులకు 'జ్ఞానభిక్ష' పెట్టేవాళ్ళు. గౌతమ బుద్ధుడు భిక్షావృత్తితోనే జీవనం సాగించాడు. గురుకులంలో చదువుకునే రాజకుమారులు సైతం భిక్షాటనతోనే విద్యార్థిజీవనం గడిపేవారు. భిక్షపెట్టడం అన్నది. ఒక మహాపుణ్యకార్యంగా భావించేవారు. తమ ఇంటికి వచ్చిన అతిథికి 'అతిథిదేవోభవ!' అని నమస్కరించి, పూజించి, వారికి భిక్ష సమర్పించేవాళ్ళు. ఇటువంటి భిక్షా వ్రతంతో జీవించిన వేదవ్యాసమహర్షి కాశీనగరంలో శివుని పరీక్ష వల్ల పొందిన ఒక అనుభవం ఏమిటో ఈ పాఠం చదివి తెలుసుకోండి.

## పాఠ్యభాగ సారాంశం

వేదవ్యాసుడు ఒకరోజు శిష్యులతో మధ్యాహ్న సమయంలో భిక్ష కోసం బ్రాహ్మణ వీధులలో ఇంటింటికీ తిరిగాడు. ఎవరూ ఆయనకు భిక్ష పెట్టలేదు. కాశీ నగరంలోని బ్రాహ్మణ స్త్రీలు రోజూ అతిథులకు మాధుకర భిక్ష పెడుతూ ఉంటారు. కాని ఆనాడు వ్యాసుడికి ఎవరూ భిక్ష పెట్టలేదు.

ఆ రోజుకు ఉపవాసం ఉందామని, మరునాడు పారణకు భిక్ష దొరకకపోదని వ్యాసుడు నిశ్చయించాడు. మరుసటి రోజున వ్యాసుడు తిరిగి శిష్యులతో భిక్షాటనకు వెళ్ళాడు. ఈశ్వరుడి మాయవల్ల ఆ రోజు కూడా ఆయనకు ఎవ్వరూ భిక్ష పెట్టలేదు. వ్యాసుడు కోపంతో తన భిక్షాపాత్రను వీధి మధ్యలో పగులగొట్టి, కాశీ వాసులకు మూడు తరాల దాకా ధనం, మోక్షం, విద్య లేకుండా పోవాలి అని శపించడానికి సిద్ధమయ్యాడు.

అప్పుడు పార్వతీదేవి ఒక బ్రాహ్మణ భవనం వాకిట్లో సామాన్య స్త్రీ వలె కనబడి, వ్యాసుని రమ్మని పిలిచి ఇలా మందలించింది. ఓ మహర్షీ! "నీవు గొంతు దాకా తినడానికి మాధుకర భిక్ష దొరకలేదని గంతులు వేస్తున్నావు. నివ్వరి బియ్యం తినేవారూ, శాకాహారులూ, కందభోజులూ, ఉంఛవృత్తితో జీవించేవారూ అయిన మునీశ్వరులు నీ కంటె తెలివి తక్కువ వాళ్ళా? ఉన్న ఊరు, కన్న తల్లి సమానం అంటారు. అదీకాక కాశి, ఈశ్వరుడి భార్య, భిక్ష దొరకలేదని నీవు కాశీ నగరాన్ని శపించడం తగదు.

నీవు ఆకలితో ఉన్నావు. మా వంటి గృహిణులు నిన్ను ఇలా నిందించడం మంచిది కాదు. మా ఇంటికి భోజనానికి రా, భోజనం చేసిన తరువాత నీతో మాట్లాడవలసిన మాటలు ఉన్నాయి.

పార్వతీదేవి మాటలు విని, వ్యాసుడు ఆమెతో "అమ్మా! సూర్యుడు అస్తమిస్తున్నాడు. నాకు పదివేలమంది శిష్యులు ఉ

న్నారు. వారు తినకుండా నేను తిననని నాకు వ్రతం ఉంది. నిన్నటిలాగే ఈ రోజు కూడా పస్తు ఉంటాం” అన్నాడు.

అప్పుడు పార్వతీదేవి చిరునవ్వు నవ్వి “మునీశ్వరా! నీవు శిష్యులను కూడా వెంట బెట్టుకొని తొందరగా రా. ఈశ్వరుడి దయవల్ల ఎంతమంది అతిథులు వచ్చినా, అందరికీ కోరిన అన్నం పెడతాను” అంది.

వ్యాసుడు సరేనని గంగలో స్నానం చేసి, శిష్యులతో వచ్చాడు. పార్వతీదేవి వారికి స్వాగతం చెప్పి, వారందరికీ భోజనశాలలో బంతివేసి వడ్డించింది.

**ప్రతిపదార్థాలు-భావాలు**

**1వ పద్యం :**

**తే॥గీ॥** నెట్టుకొని కాయ బీఱెండ పట్టపగలు
తాను శిష్యులు నిల్లిల్లు దప్పకుండఁ
గాశికా విప్రగృహ వాటికల నొనర్చు
నఖిల విద్యాగురుండు భిక్షాటనంబు.

**ప్రతిపదార్థం :**

అఖిల విద్యాగురుండు

| | | |
|---|---|---|
| అఖిల | = | సమస్తములయిన |
| విద్యా | = | విద్యలకునూ |
| గురుండు | = | గురువు అయిన వేదవ్యాస మునీంద్రుడు |
| తానున్ | = | తానునూ |
| శిష్యులున్ | = | శిష్యులునూ |

పట్టపగలు :

| | | |
|---|---|---|
| (పగలు + పగలు | | |
| =పట్టపగలు) | = | పట్టపగటి యందు |
| బీఱెండ (బీఱు + ఎండ) | = | తీక్షణమయిన ఎండ |
| నెట్టుకొని | = | అతిశయించి |
| కాయన్ | = | కాయుచుండగా |

కాశికా విప్రగృహవాటికలన్ :

| | | |
|---|---|---|
| కాశికా | = | కాశికా నగరము నందలి |
| విప్రగృహ | = | బ్రాహ్మణ గృహాలకు సంబంధించిన |
| వాటికలన్ | = | వాడలయందు (వీథుల యందు) |
| ఇల్లిల్లు | = | ప్రతి గృహాన్నీ |
| తప్పకుండన్ | = | విడువకుండా (ఏ ఇల్లునూ విడిచిపెట్టకుండా) |
| భిక్షాటనంబు | | |
| (భిక్షా + అటనంబు) | = | భిక్ష కొఱకైన సంచారాన్ని |
| ఒనర్చున్ | = | చేయును (చేస్తూ ఉంటాడు) |

**భావం :** చతుర్దశ విద్యలకును గురువయిన వేదవ్యాస మునీంద్రుడు, శిష్యులతో కలిసి, పట్టపగలు పెరిగిన తీక్షణమైన ఎండలో, కాశీనగరంలోని బ్రాహ్మణవీధులలో భిక్ష కోసం ఏ ఇల్లూ విడిచిపెట్టకుండా, ప్రతి గృహానికీ తిరుగుతున్నాడు.

**2వ పద్యం :**

**తే॥గీ॥** వండుచున్నారమను నొక్క వనజనేత్ర
తిరిగి రమ్మను నొక్క లేఁదీఁగె బోఁడి
దేవకార్యంబు నేఁడనుఁ దెఱవ యోర్తు
ద్వాః కవాటంబుఁ దెఱవదు వనిత యొకతె

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| ఒక్క వనజనేత్ర | = | ఒక పద్మాక్షి; (వనజనేత్ర (వ్యు) పద్మముల వంటి కన్నులు కలది) |
| వండుచున్నారము | = | వంట చేస్తున్నాము |

అనున్ = అన్నది

ఒక్క లేఁదీఁగె బోఁడి;

ఒక్క = ఒక

లేదీగె బోడి = లేత తీగ వంటి శరీరము గల స్త్రీ

తిరిగి = మరల

రమ్మనున్;

(రమ్ము+అనున్) = రమ్మని అన్నది

తెఱవయోర్తు;

తెఱువ = స్త్రీ

ఓర్తు = ఒకామె

నేడు = ఆనాడు

దేవకార్యంబు = దేవతల పూజాకార్యం

అనున్ = అన్నది (పితృదేవతల కార్యము నాడు పితృదేవతలకు పెట్టకుండా భిక్ష వేయరాదు)

వనిత యొకతె = ఒక ఇల్లాలు

ద్వాః కవాటంబున్;

ద్వాః = ద్వారము యొక్క

కవాటంబున్ = తలుపును

తెఱవదు = తెరవనే తెరవలేదు

**భావం :** ఒక ఇల్లాలు "వందుతున్నాము" అన్నది. మరొక స్త్రీ "మరల రండి" అన్నది. ఇంకొక ఇల్లాలు ఈ రోజు దేవవ్రతం (దేవకార్యము) అని చెప్పింది. మరియొక ఇల్లాలు అసలు ద్వారబంధం యొక్క తలుపులు తెరవనేలేదు.

**3వ పద్యం :**

**సీ॥** ముంగిట గోమయంబున గోముఖము దీర్చి
కడలు నాల్గుగ ముగ్గుకఱ్ఱ వెట్టి,
యతిథి నచ్చోనిల్పి యర్ఘ్య పాద్యము లిచ్చి
పుష్పగంధంబులఁ బూజసేసి,
ప్రక్షాళితంబైన పసిఁడి చట్టువమున
నన్నంబుమీఁద నెయ్యభిఘరించి,
ఫలపాయసాపూప బహుపదార్థములతో
భక్తివిశ్వాస తాత్పర్యగరిమఁ

**తే॥గీ॥** బెట్టుదురు మాధుకరభిక్ష భిక్షుకులకుఁ
గంకణంబులతో సూడిగములు రాయఁ
గమ్రకరముల బ్రాహ్మణాంగనలు కాశి
నన్నపూర్ణ భవాని కట్టనుఁగుఁ జెలులు.

**ప్రతిపదార్థం :**

ముంగిటన్ (ముంగల + ఇల్లు) = ముంగిలి)

= ఇంటి ముందు భాగంలో

గోమయంబునన్ = ఆవు పేడతో

గోముఖము తీర్చి = అలికి

కడలు = అంచులు

నాల్గుగన్ = నాలుగు అయ్యేటట్లుగా (చతురస్రముగా)

ముగ్గు కఱ్ఱ వెట్టి;

(ముగ్గు కఱ్ఱ + పెట్టి) = ముగ్గు పెట్టి

అతిథిన్ = వచ్చిన అతిథిని

అచ్చోన్ = ఆ రంగవల్లి మధ్యంలో (ఆ చతురస్రంగా వేసిన ముగ్గు మధ్యలో)

నిల్పి = నిలిపి
అర్ఘ్యపాద్యములు = కాళ్ళు, చేతులు కడుగుకోడానికి నీళ్ళు (హస్తముల యందు అర్ఘ్యమును, పాదముల యందు పాద్యమును
ఇచ్చి = ఇచ్చి
పుష్పగంధంబులన్ = పువ్వులతో, గంధముతో
పూజచేసి (పూజ + చేసి) = పూజించి
ప్రక్షాళితంబైన (ప్రక్షాళితంబు+ఐన) = బాగుగా కడుగబడిన
పసిడి, చట్టువమునన్ = బంగారు గరిటెతో
అన్నంబు మీదన్ = అన్నము పైన
నెయ్యి = నేతిని
అభిఘరించి = కొంచెం వేసి (అభిఘారము చేసి అనగా కొద్దిగా చల్లి)

ఫలపాయసాపూప బహుపదార్థములతోన్;
ఫల = పండ్లు
పాయస = పరమాన్నం
అపూప = పిండి వంటకాలు మొదలయిన
బహు = అనేకములైన
పదార్థములతోన్ = పదార్థాలతో

భక్తి విశ్వాస తాత్పర్యగరియన్;
భక్తి = పూజ్య భావము యొక్క
విశ్వాస = నమ్మకము యొక్క
తాత్పర్య = తత్పర భావము యొక్క (మక్కువ యొక్క)
గరిమన్ = పెంపుతో
క్రమకరములన్ = ఇంపైన చేతలయందు
కంకణంబులతోన్ = ముత్యాలు, పగడాలు మొదలయిన వానిని గుచ్చి చేతికి కట్టుకొనే తోరాలతో
సూడిగములు = గాజులు
రాయన్ = ఒరసి కొనుచుండగా
కాశిన్ = కాశీ నగరమందు

అన్నపూర్ణ భవాని కట్టనుగు జెలులు;
అన్నపూర్ణ = అన్నపూర్ణ అనే పేరుగల
భవాని = భవుని భార్యయైన పార్వతీదేవి యొక్క
కట్టనుగు (కడు + అనుగు) = మిక్కిలి ప్రియురాండ్రైన
చెలులు = చెలికత్తెలయిన (స్నేహితురాండ్రైన)
బ్రాహ్మణాంగనలు (బ్రాహ్మణ + అంగనలు) = బ్రాహ్మణ స్త్రీలు
భిక్షుకులకున్ = యతులకు; (భిక్ష అడిగేవారికి)
మాధుకర, భిక్షన్ = తేనెటీగను పోలిన, భిక్షను; (మాధుకరము అనే భిక్షను)
పెట్టుదురు = పెడతారు (వడ్డిస్తారు)

**భావం :** వాకిట్లో ఆవుపేడతో చక్కగా అలికి, నాలుగు అంచులూ కలిసే విధంగా దానిపై ముగ్గుపెట్టి, ఆ ముగ్గు మధ్యలో, వచ్చిన అతిథిని నిలబెట్టి, వారికి కాళ్ళూ చేతులూ కడుగుకోడానికి నీళ్ళు ఇచ్చి, (అర్ఘ్య పాద్యములు ఇచ్చి), వారిని పూవులతో, గంధముతో పూజచేసి, కడిగిన బంగారు గరిటెతో అన్నం పై ఆవునేతిని అభిఘరించి (చల్లి), పండ్లతో, పరమాన్నముతో, పలు రకాల పిండివంటలతో, భక్తి విశ్వాసాలు ఉట్టిపడే రీతిగా, చేతి తోరాలతో గాజులు ఒరసికొని ధ్వని చేస్తుండగా, తమ ఇంపయిన చేతులతో, కాశీ నగరంలోని బ్రాహ్మన స్త్రీలు, యతీశ్వరులకు మాధుకర భిక్ష పెడుతూ ఉంటారు. ఆ ఇల్లాండ్రు అన్నపూర్ణా భవానికి ప్రియమైన స్నేహితురాండ్రుగా పేరు పొందారు.

**విశేషాంశాలు :**

1. అతిథి : (వ్యుత్పత్తి) = తిథి నియమాలు లేకుండా భోజన సమయానికి వచ్చేవాడు.
2. అర్ఘ్యం : (వ్యుత్పత్తి) = పూజకు తగినది
   ncÍ¼Áe TT\ T: nsÁe TT\ Tm“ $T~ sÁ£e TT\ T.
   1) |ᴹsÁ>·T2) ÔÛHî3) HšTk«4) n¿£ÔÀá T5) >i ¿£6) qTe Ú Ç T7) <ŠÀÔ8) | Ŭ Wî e TT
3. bÍ<Še TT: (eÚ Ôâ Ü) R bÍ<ŠTT\ Å£nsÁ¡Ç~ (¿±Þø¿£&T>·T¿=qT³ Å£nsÁ¡Ç ús Á)
4. eÖ<Šè¿£sÁ_¢ó£E (eÚ Ôâ Ü) R eT<Šè¿£sÁ n+f ñÔáy TT<ŠÔáy TT<Š$$<Š| Ŭ ÍÎ\ |ᴹÕy *, ÔÛHîqTç>V¾º q³ TÇ
   dM•«dŸ T$$<Š>·VŸ Å£y[ß € , +{ ì>·V³D T\ qT+& _¢ó£E•e TT\ qTdÓ¿£kÍsÁ n+<Še\ ¢dM•«dŸ T
   dÓ¿£+#û_¢ó£ET »eÖ<Šè¿£sÁ_¢ó£E n+{ ²sÁ

## ఆలోచించండి - చెప్పండి

1. 'అతిథిదేవోభవ' అంటే ఏమిటి?

జ. 'అతిథిదేవోభవ అంటే అతిథి దేవుడుగా గలవాడవు అగుము అని భావం. అంటే అతిథిని దేవునిగా భావించి పూజించుము అని సారాంశం.

2. ప్రాచీన కాలంలో భిక్షాటనాన్ని పవిత్రకార్యంగా ఎందుకు భావించేవారు?

జ. సన్యాసులు, బ్రహ్మచారులు, మహర్షులు 'భిక్షా' వృత్తితో జీవించాలని, ధర్మశాస్త్రాలు చెపుతున్నాయి. వ్యాసమహర్షి వంటివారు పంచ భిక్ష స్వీకరించేవారు. అంటే కేవలం ఐదు గృహాలకు వెళ్ళి, ఐదుమంది నుండి మాత్రమే భిక్ష స్వీకరించేవారు. ఉపనయనం చేసినప్పుడు బ్రహ్మచారులు ముందుగా తల్లి నుండి, తరువాత తండ్రి నుండి భిక్షలు స్వీకరించాలి. సన్యాసులు వంటి వారు జీవనం కోసం వస్తువులు, ధనం, వగైరా దాచరాదని, వారు భిక్ష ద్వారా లభించిన దానినే తిని జీవించాలనీ, శాస్త్రాలు చెపుతున్నాయి. భిక్ష పెట్టినవారికి పుణ్యం వస్తుందని శాస్త్రాలు చెప్పాయి. అందుకే ప్రాచీన కాలంలో భిక్షాటనాన్ని పవిత్రకార్యంగా భావించేవారు.

3. భిక్ష సమర్పించేటప్పుడు నాటికీ నేటికీ ఉన్న తేడాలేమిటి?

జ. భిక్ష సమర్పించేటప్పుడు పూర్వం గృహిణులు, తమ ఇంటి వాకిలిని ఆవు పేడతో శుద్ధిచేసి, అక్కడ ముగ్గుపెట్టి, అతిథికి అర్ఘ్యపాద్యాలిచ్చి, పుష్ప గంధాలతో పూజచేసి, అన్నం మీద నెయ్యి అభిఘారం చేసి, పిండి వంటలతో భక్తి విశ్వాసాలతో అతిథులకు పెట్టేవారు.

ఇప్పుడు భిక్ష పెట్టడం తక్కువ అయ్యింది. కేవలం కొంతమంది మాత్రం, ముష్టి పెడుతున్నారు. అది కూడా విసుగుకుంటూ, తప్పనిసరి పరిస్థితుల్లోనే బిచ్చగాండ్రకు ముష్టి వేస్తున్నారు. ముష్టి ఎత్తుకోవడం, కొన్ని ప్రాంతాల్లో నేరంగా పరిగణింపబడుతోంది. నేడు దానధర్మాలు తగ్గిపోయాయి.

## 4వ పద్యం :

**కం॥** ఆ పరమ పురంధ్రులయం
దే పుణ్యాంగనయు భిక్ష యిడదయ్యెఁ గటాఁ
రేపాడి మేలుకని యే
నే పాపాత్ముని ముఖంబు నీక్షించితినో?

**ప్రతిపదార్థం :**

ఆ. పరమ. పురంధ్రుల యందున్;

| | | |
|---|---|---|
| ఆ | = | అటువంటి |
| పరమ | = | ముఖ్యమైన |
| పురంధ్రుల యందున్ | = | కుటుంబినులలో (మగడునూ, బిడ్డలునూ కల స్త్రీని) 'పురంధ్రి' అంటారు |

ఏ పుణ్యాంగనయున్;

(ఏ, పుణ్య+అంగనయున్) = ఏ పుణ్యవతియును

ఖిక్ష = ఖిక్షాన్నమును
ఇడదయ్యెన్ = పెట్టదాయెను (పెట్టలేదు)
కటా = అక్కటా!
ఏను = నేను
రేపాడి = తెల్లవారు జామున‌నే మేలుకొని
ఏ పాపాత్ముని = ఎటువంటి పాపి యొక్క
మోమును = ముఖాన్ని
ఈక్షించితినో;
(ఈక్షించితిని+ఓ) = చూశానో

**భావం :** అటువంటి పరమ పురంధ్రులలో ఏ యొక్క పుణ్య స్త్రీ కూడా నాకు ఖిక్ష పెట్టడానికి రాలేదు. నేను ఈనాడు ఉదయం నిద్రలేచి, ఎటువంటి పాపాత్ముని ముఖాన్ని చూశానో కదా!

**విశేషాంశాలు :**

1. పాపత్ముని ముఖం చూడడం : దుర్మార్గుల ముఖం చూస్తే, చెడ్డ పరిణామాలు కలుగుతాయని నమ్మకం. అందుకే ఉదయం లేవగానే కాని, పాడ్యమి తిథినాడు చంద్రోదయాన్ని గమనించినప్పుడు కాని, ఇష్టమైన వాళ్ళ ముఖాలను చూస్తారు. అలాగే ఏదయినా పని పై వెళ్ళేటప్పుడు, కులస్త్రీలు శకునంగా ఎదురువస్తే మంచిది అనే సంప్రదాయాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ఇటువంటి వాటిపై, నమ్మకం పోతూ ఉండడం గమనింపదగిన విషయం.

**5వ పద్యం :**

**తే॥గీ॥** ఉపవసింతుముగాక నేఁడుడిగి మడిఁగి
యస్తమించుచు నున్నవాఁ డహిమ భానుఁ
డెల్లి పారణకైన లేదెట్లు మనకు?
మాధుకరభిక్ష బ్రాహ్మణ మందిరముల

**ప్రతిపదార్థం :**

ఉడిగి = (భిక్ష కోసం తిరగడం) మాని
మడిగి = అణగి యుండి
నేడు = ఈ రోజు
ఉపవసింతుముగాక;
(ఉపవసింతుము+కాక) = ఉపవాసం ఉందుము గాక!
అహిమభానుడు = వేడి కిరణములు గలవాడైన సూర్యుడు
అస్తమించుచున్నవాడు;
(అస్తమించుచున్+ఉన్నవాడు) = అస్తమిస్తున్నాడు
ఎల్లి = రేపు
మనకున్ = మనకు
బ్రాహ్మణమందిరములన్ = బ్రాహ్మణ గృహాలలో
మాధుకర భిక్ష = మాధుకర రూపమైన భిక్ష
పారణకైనన్ = ఉపవాసం ఉండి మరునాడు చేయు భోజనానికి అయినా
లేదెట్లు (లేదు+ఎట్లు) = లేకుండా ఎలా ఉంటుంది? (తప్పక లభిస్తుంది)

**భావం :** ఇంక భిక్ష కోసం తిరగడం కట్టిపెట్టి, కడుపులో కాళ్ళు పెట్టుకొని మడిగి ఉండి, ఉపవాసం చేద్దాము. సూర్యుడు అస్తమిస్తున్నాడు. రేపైనా మనకు ఈ బ్రాహ్మణ మందిరాలలో ఉపవాసం తర్వాత చేసే పారణ భోజనానికి సరిపడ భిక్ష దొరకకపోదు.

**6వ వచనం:**

అని యా రాత్రి గడపి, మఱునాడు మధ్యాహ్నకాలంబున శిష్యులుందాను,
వేఱువేఱ విప్రభవన వాటికల భిక్షాటనంబొనర్పంబోయి,
తొలునాఁటియట్ల ముక్కంటిమాయ నే మచ్చెకంటియు వంటకంబు

పెట్టకున్నఁ గటకటంబడి భిక్షాపాత్రంబు నట్టనడువీథిం బగులవైచి కోపావేశంబున

**ప్రతిపదార్థం :**

అని = అట్లు చెప్పి
ఆ రాత్రి, గడపి = ఆ రాత్రి ఎలాగో వెళ్ళదీసి
మఱునాడు = తరువాతి రోజు
మధ్యాహ్నకాలంబునన్ = మధ్యాహ్న వేళయందు
శిష్యులున్ = శిష్యులునూ
తానున్ = తానునూ (వేద వ్యాసుడునూ)
వేఱువేఱన్ = విడివిడిగా
వేదవ్యాసుండు = వేద వ్యాసమహర్షి

విప్రభవన వాటికలన్;
విప్ర భవన = బ్రాహ్మణ మందిరములు ఉన్న
వాటికలన్ = వాడలలో (వీధులలో)

భిక్షాటనంబు;
(భిక్షా+అటనంబు) = భిక్ష కోసం సంచారం
ఒనర్పంబోయి
(ఒనర్పన్+పోయి) = చేయబోయి
తొలునాటియట్ల
(తొలునాటి+అట్ల) = ముందురోజులాగే
ముక్కంటి మాయన్= శివుని మాయచేత
ఏ మచ్చెకంటియున్= ఏ మీన నేత్రయును,
(మచ్చె కంటి : (వ్యు) = చేపల వంటి కన్నులు కలది (స్త్రీ)
వంటకము = అన్నం
పెట్టకున్నన్
(పెట్టక+ఉన్నన్) = పెట్టకపోగా
కటకటంబడి = బాధపడి
భిక్షాపాత్రంబు = భిక్షా పాత్రను
నట్టనడు వీథిన్ = వీధి నట్టనడుమ (మధ్యలో)
పగులవైచి = పగులకొట్టి
కోపావేశంబునన్
(కోప+ఆవేశంబునన్) = కోపము యొక్క ఆవేశంతో

**భావం :** అని వేదవ్యాసుడు, శిష్యులతో ఆ రాత్రి మఠంలో గడిపి, మరుసటి రోజు యథావిధిగా మధ్యాహ్న సమయానికి శిష్యులునూ, తానూ వేర్వేరుగా బ్రాహ్మణ వాడలలో భిక్షాటనం చేయసాగారు. కాని అంతకు ముందు రోజులాగే, విశ్వనాథుడి మాయవల్ల, ఏ ఇల్లాలూ వారికి భిక్ష పెట్టలేదు. దానితో వ్యాసుడు బాధపడి, కోపంతో భిక్షాపాత్రను నట్టనడి వీధిలో ముక్కలు ముక్కలయ్యేటట్లు పగులకొట్టాడు. అంతటితో కోపావేశం దిగక.

**7వ పద్యం :**

**తే॥గీ॥** ధనములేకుండెదరు మూఁడు తరములందు
మూఁడు తరములఁ జెడుఁగాక మోక్షలక్ష్మి
విద్యయును మూఁడు తరముల వెడలవలయుఁ
బంచ జనులకుఁ గాశికాపట్టణమున

**ప్రతిపదార్థం :**

కాశికాపట్టణమునన్ = కాశీ పట్టణము నందు
పంచ జనులకున్ = మనుష్యులకు (పంచభూతములచే పుట్టువారు మనుష్యులు)

మూడు తరములన్ = మూడు తరముల పాటు

మోక్షలక్ష్మి = కైవల్య లక్ష్మి

చెడుఁగాక = చెడిపోవుగాక

మూడు తరములన్ = మూడు తరముల పాటు

విద్యయును = విద్య కూడా

వెడలవలయున్ = పోవాలి (నిష్క్రమించాలి)

మూడు తరముల యందున్ = మూడు తరముల పాటు

ధనము లేకుండెదరు = ధనము లేకుండా ఉంటారు (పేదవారై ఉంటారు)

భావం : కాశీ నివాసులకు ముదిరిన ఈ ధన మదం దిగిపోయే వరకు, "వీరు మూడు తరాల వఱకూ నిరుపేదలై ఉండాలి. మూడు తరాల వఱకూ వీరికి ముక్తి లక్ష్మి చెడిపోవాలి. మూడు తరాల వఱకూ వీరు చదువులేనివారు కావాలి". అని వ్యాసుడు కాశీ నగరాన్ని శపించడానికి సిద్ధమయ్యాడు.

**8వ వచనం :**

అని పారాశర్యుండు క్షుత్పిపాసా పరవశుండై శపియింపం దలంచు
నవసరంబున నొక్క విప్రభవనంబు వాఁకిటం
బార్వతి ప్రాకృత వేషంబున

**ప్రతిపదార్థం :**

అని = ఈ విధంగా

పారాశర్యుండు = వ్యాసుడు (వ్య) పరాశర మహర్షి కుమారుడు (వేదవ్యాసుడు)

క్షుత్పిపాసాపరవశుండై;

క్షుత్ = ఆకలితోనూ

పిపాసా = దప్పికతోనూ (నీరు త్రాగాలనే కోరికతోనూ)

పరవశుండై

(పరవశండు+ఐ) = పరాధీనుడై (లొంగినవాడై)

శపియింపన్ = శపించడానికి

అవసరంబునన్ = సమయంలో

ఒక్క విప్రభవనంబు వాకిటన్;

ఒక్క = ఒక

విప్రభవనంబు = బ్రాహ్మణ మందిరము యొక్క

వాకిటన్ = వాకిలి యందు (గృహ ద్వారమునందు)

పార్వతి = పార్వతీదేవి

ప్రాకృత వేషంబునన్ = సామాన్య స్త్రీ వేషంలో

భావం : అని ఆకలి దప్పులతో బాధపడుతున్న వ్యాసుడు శపించాలని ఆలోచిస్తున్న సమయంలో, ఒక బ్రాహ్మణ భవనం ద్వారము దగ్గర పార్వతీ దేవి సామాన్య స్త్రీ వేషంలో మందలించింది.

విశేషాంశాలు :

1. పారాశర్యుడు (వ్య) : పరాశర మహర్షి కుమారుడు (వ్యాసుడు)

**9వ పద్యం : (కంఠస్థ పద్యం)**

**ఉ॥** వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా! యిటు రమ్మనిపిల్చె హస్తసం
జ్ఞాదరవీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్'

**ప్రతిపదార్థం :**

వేదపురాణ శాస్త్ర పదవీ నదవీయసి యైన;

వేద = వేదముల యందు

పురాణ = పురాణముల యందు

శాస్త్ర = శాస్త్రముల యందు ప్రతిపాదింపబడిన

పదవీ = జ్ఞానమునకు

నదవీయసియైన

(న+దవీయసి+ఐన) = మిక్కిలి దూరము నందు లేని

పెద్ద ముత్తైదువ = పెద్దదైన పురంధ్రి

కాశికా నగర హాటిక పీఠ శికాధిరూఢ:

కాశికా నగర = కాశికా నగరము అనెడి

హాటక పీఠ = స్వర్ణ పీఠము యొక్క

శిఖా = శిఖరమందు

అధిరూఢ = అధిరోహించియున్న

అయ్యాదిమ శక్తి

(ఆ+ఆదిమ శక్తి) = ఆ మొదటి శక్తి స్వరూపిణి

హస్త సంజ్ఞాదర వీలన్;

హస్త సంజ్ఞా = చేతి సంజ్ఞ యందు వెల్లడి యవుతున్న

ఆదర = ఆదరముతో కూడిన

విలాస = లాసముతో

రత్న ఖచితా భరణంబులు;

రత్న = రత్నములతో

ఖచిత = పొదుగబడిన (కూడిన)

ఆభరణంబులు = నగలు

ఘల్లుఘల్లనన్ = గల్లు గల్లుమని శబ్దము చేయుచుండగా

సంయమివరా = ఓ మునీశ్వరా!

ఇటురమ్ము+అని = ఇటు రమ్మని

పిల్చెన్ = పిలిచింది

భావం : సకల వేదాలు, సకల పురాణాలు, సకల శాస్త్రములు నిర్దేశిస్తున్న మార్గానికి దగ్గరగా ఉన్న పెద్ద ముత్తైదువ, కాశీనగరం అనే బంగారు పీఠంపై అధిరోహించిన ఆ ఆదిమశక్తి. తన చేతితో సంజ్ఞ చేసింది. ఆ సంజ్ఞలో ఆదరం కనబడింది. అప్పుడు ఆమె రత్నఖచితమైన ఆభరణాలు ఘల్లు ఘల్లుమని చప్పుడయ్యాయి. అలా ఘల్లుమంటుండగా, ఆమె 'ఓ మునీశ్వరా! ఇటు రమ్ము' అని వ్యాసుని పిలిచింది.

## 10వ పద్యం : (కంఠస్థ పద్యం)

శా॥ ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్!

**ప్రతిపదార్థం :**

ఇప్డు = ఇప్పుడు

ఆకంఠంబుగన్ = కంఠము దాకా (గొంతు దాకా)

మాధుకర భిక్షాన్నంబు = మాధుకర రూపమైన భిక్షాన్నమును

భక్షింపగాన్ = తినడానికి

లేకున్నన్ (లేక+ఉన్నన్) = లేకపోయేసరికి

కడున్ = మిక్కిలి

అంగలార్చెదవు = అంగలు వేస్తున్నావు (తొట్రు పడుతున్నావు) (దుఃఖిస్తున్నావు)

మేలే (మేలు+ఏ) = నీవు చేసే పని మంచిదా?

లెస్స = బాగున్నదా?

శాంతుండవే

(శాంతుండవు+ఏ) = నీవు శాంత గుణం కలవాడవేనా!

కటకటా = అక్కట కటా!

నీవార ముష్టింపచుల్ = ఏ పూటకు ఆ పూట పిడికెడు నివ్వరి వడ్లు దంచుకొని వంది తనేవారునూ

శాకాహారులు = కాయ కూరలు మాత్రమే తినేవారునూ

కందభోజులు = దుంపలు మాత్రమే తినేవారునూ

శిలోంఛ ప్రక్రముల్;

శిల = కోతకోసిన వరిమళ్ళలో జారి పడిన కంకులు ఏరుకొని వాటితో బ్రతికేవారునూ

ఉంఛ ప్రక్రముల్ = రచ్చరోళ్ళ వద్ద వడ్లు దంచేటప్పుడు చుట్టూ జారిపడిన బియ్యపు గింజలు ఏరుకొనడమే జీవనంగా కలవారునూ అయిన

తాపసుల్ = తపస్సు చేసుకొనేవారు; (మునులు)

నీకంటెన్ = నీ కన్న

మతిహీనులే

(మతిహీనులు+ఏ) = బుద్ధితక్కువ వారా? (తెలివి తక్కువ వారా?)

భావం : "ఇప్పుడు గొంతు దాకా తినడానికి మాధుకర భిక్షాన్నం దొరకలేదని నీవు ఇంతగా చిందులు వేస్తున్నావు కదా! ఇది మంచి పనియేనా? బాగున్నది. నిజంగా నీవు శాంత స్వభావుడవేనా? పిడికెడు వరిగింజలతో కాలం వెళ్ళబుచ్చేవారూ. శాకాహారంతో, దుంపలతో సరిపెట్టుకొనే వాళ్ళూ, వరి మళ్ళలో కంకులు ఏరుకొని బ్రతికేవాళ్ళూ, రోళ్ళ వద్ద జారిపడిన బియ్యం ఏరుకొని జీవించే వాళ్ళూ అయిన మునులు. నీ కంటె తెలివి తక్కువ వారా?

## 11వ పద్యం : (కంఠస్థ పద్యం)

**తే॥గీ॥** ఓ మునీశ్వర! వినవయ్య యున్న యూరుఁ
గన్నతల్లియు నొక్క రూపన్న నీతి?
యటు విశేషించి శివుని యర్ధాంగలక్ష్మి
కాశి; యివ్వీటి మీఁద నాగ్రహము దగునె?

**ప్రతిపదార్థం :**

ఓ మునీశ్వర

(ముని + ఈశ్వరా) = ఓ మునీశ్వరుఁడా! (వేదవ్యాస మహర్షీ!)

ఉన్నయూరున్

(ఉన్న+ఊరున్) = తాను ఉన్న ఊరును

కన్న తల్లియున్ = తనను కనిని తల్లియును

ఒక్క రూపు = ఒకే మాదిరి

అన్న నీతి = అనే నీతిని

వినవయ్య = నీవు వినలేదా?

అటు విశేషించి = అంతకంటెను విశేషించి

కాశి = కాశీ పట్టణం

శివుని = ఈశ్వరుని యొక్క

అర్ధాంగ లక్ష్మి = భార్య

ఇవ్వీటిమీదన్

(ఈ+వీటిమీదన్) = ఈ కాశీనగరం మీద

ఆగ్రహము = కోపం

తగునె (తగును+ఎ) = తగునా?

భావం : పెద్ద ముత్తైదువు రూపంలో ఉన్న పార్వతీదేవి, వ్యాసుని "ఉన్న ఊరు కన్నతల్లితో సమానం" అనే నీతిని నీవు వినలేదా?

అంతకంటెను విశేషించి శివుని అర్థాంగ లక్ష్మియైన ఈ కాశీనగరి మీద నీవు ఇంత కోపం చూపించడం తగునా?" అని మందలించింది.

**12వ వచనం :**

ఇట్టి కాశికానగరంబు మీద భిక్షలేకుండుట
కారణంబుగా నీయంత వాడు కటకటంబడి
శపియింపందలంచునే? విశేషించి యాఁకొన్న వాఁడవు
గావున నీ యవసరంబున నిన్ను హెచ్చు గుందాడుట

మము బోఁటి గృహిణులకు మెచ్చుగాదు. మా
యింటికిం గుడు వరమ్ము! కుడిచి కూర్చున్న
పిమ్మటం గొన్నిమాటలు నీతో నాడఁగలననిన
నమ్మహాసాధ్వింగని, పారాశర్యుండిట్టులనియె –

**ప్రతిపదార్థం :**

ఇటి కాశికానగరంబు మీదన్ = ఇటువంటి కాశీ పట్టణం పైన;
భిక్ష లేకుండుట కారణంబుగానఒ = భిక్ష దొరకలేదన్న కారణంగా
నీయంతవాడు = నీ యంతటివాడు
కటకటంబడి = కోపగించుకొని
శపియింపన్ = శపించాలని
తలంచునె = అనుకుంటాడా?
బ్రాహ్మణుండవు గదా! = నీవు బ్రాహ్మణుడవు గదా!
నీవేమన్ననున్
(నీవు + ఏమి + అన్నన్) = నీవు ఏమన్నా
చెల్లున్ = చెల్లుబడి అవుతుస్తుంది
అటు విశేషించి = అంతకంటెను విశేషంగా
ఆకొన్నవాడవు = ఆకలితో ఉన్నావు
కావునన్ = కాబట్టి
ఈ యవసరంబునన్ = ఈ సందర్భంలో
నిన్నున్ = నిన్ను
హెచ్చుకుందాడుట = నిందించడం; (నీతో వాదులాడటం)
మముబోటి = మా వంటి
గృహిణులకున్ = ఇల్లాండ్రకు
మెచ్చుగాదు = మెప్పు కలిగించదు
మా యింటికిన్
(మా + ఇంటికిన్) = మా ఇంటికి
కుడువన్ = తినడానికి
రమ్ము = రావయ్యా!
కొన్ని మాటలు = కొన్ని మాటలు
నీతోన్ = నీతో
ఆడన్ = పలుకవలసినవి
కలవు = ఉన్నాయి
అనినన్ = అనగా
అమ్మహాసాధ్వీన్
(అ + మహాసాధ్వీన్) = ఆ గొప్ప పతివ్రతను
కని = చూచి

పారాశర్యుండు = వేదవ్యాసుడు (పరాశరుని కుమారుడు)

ఇట్టులనియె

(ఇట్టులు + అనియె) = ఈ విధంగా అన్నాడు

భావం : 'ఇటువంటి కాశీ నగరం మీద, కేవలం భిక్ష దొరకలేదని నీలాంటి ఉత్తముడు, బాధపడి శపించాలని అనుకోవచ్చా; నీవు బ్రాహ్మణుడవు కాబట్టి, నీవు ఏమన్నా నీకు చెల్లుతుంది. పైగా నీవు ఆకలితో ఉన్నావు. కాబట్టి ఈ సమయంలో నిన్ను ఎక్కువగా నిందించడం, మాలాంటి గృహిణులకు మర్యాద కాదు. మా ఇంటి భోజనానికి రా, భోజనమైన తరువాత నీతో కొన్ని మాటలు మాట్లాడవలసి ఉన్నది" అని పార్వతీ దేవి వ్యాసునితో చెప్పగా, ఆ మహాసాధ్వని చూచి, వ్యాసుడు ఈ విధంగా అన్నాడు.

ఆలోచించండి – చెప్పండి.

1. భిక్ష దొరకని వ్యాసుడు కోపగించాడు కదా! దీనిపైన మీ అభిప్రాయమేమిటి?

జ. వ్యాసుడు వేదవేదాంగవేత్త. అష్టాదశ పురాణాలు రచించినవాడు. భారతం రచించినవాడు. అటువంటి వాడు కేవలం రెండు రోజులు భిక్ష దొరకలేదని కాశీ నగరంపై కోపించి శపించడానికి సిద్ధమయ్యాడు.

వ్యాసుడు కోపించడం, ధర్మం కాదు. లోకంలో ఎందరో మహర్షులు, తాపసులు నివ్వరి బియ్యం తిని జీవిస్తున్నారు. కొందరు శాకాహారంతో, కంద భోజనంతో కడుపు నింపుకుంటున్నారు. కొందరు ఉంఛ వృత్తితో జీవిస్తున్నారు. కాబట్టి వ్యాసుని వంటి మహర్షి రెండు రోజులు పస్తు ఉండలేక, శివుని భార్యయైన కాశీ నగరాన్ని శపించబోవడం నేరం అని నా అభిప్రాయం.

2. 'కోపం మనిషిని విచక్షణ కోల్పోయేలా చేస్తుంది' దీన్ని గురించి మాట్లాడండి.

జ. కోపం వస్తే మనిషికి ఏది మంచిదో, ఏది చెడ్డదో గ్రహించే విచక్షణ శక్తి పోతుంది. ఈ మాటలో సత్యం ఉంది. విశ్వామిత్రుడు, దుర్వాసుడు వంటి మహర్షులు ఈ విధంగానే కోపంతో విచక్షణ కోల్పోయి, ఎన్నో చిక్కులకు లోనయ్యారని పురాణాలు చెపుతున్నాయి.

దుర్యోధనుడు పాండవులపై కోపంతోనే విచక్షణ కోల్పోయి, నిండు సభలో ద్రౌపదిని అవమానించాడు. దుర్వాసుడు కోపంతోనే అంబరీషుని, ధర్మరాజును పరీక్షించబోయి, తానే కష్టపడ్డాడు. విశ్వామిత్రుడు వశిష్ఠునిపై కోపంతో తానే భంగపడ్డాడు.

3. ఉన్న ఊరును కన్న తల్లితో సమానమని ఎందుకు అంటారు?

జ. కన్నతల్లి మనకు కావలసిన దానిని, తాను గుర్తించి మన కడుపు నింపుతుంది. కన్నతల్లి తన బిడ్డలపై ఎప్పుడూ కోపగించుకోదు. పిల్లలను కన్నతల్లి బాగా ప్రేమగా చూసి, వారికి కావలసిన వాటిని ఇస్తుంది.

అలాగే మనం ఉన్న ఊరు కూడా, మనకు కావలసిన వాటిని సమకూరుస్తుంది. మనం ఉన్న ఊరిలో మనకు ప్రజలు అందరూ తెలిసిన వారు ఉంటారు. వారు తన తోడి వ్యక్తిని ప్రేమగా కన్నతల్లి వలె చూస్తారు. అందుకే జననీ, జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అన్నారు.

కన్నతల్లిని విడిచి వెళ్ళకూడదు. అలాగే మనం ఉన్న ఊరును విడిచి పొరుగూరు పోకూడదు. పొరుగూరిలో మనం ఎన్నటికీ ఉన్న ఊరులో వలె సుకంగా ఉండలేము. కన్నతల్లి, ఉన్న ఊరు సమానం.

## 13వ పద్యం :

**తే॥గీ॥** అస్తమింపగఁ జేసినాఁ డహిమకరుడు
శిష్యులేఁగాక యయుతంబు చిగురుబోఁడి
వ్రతము తప్పి భుజింపంగ వలనుగాదు
నేఁడు నిన్నటి మఱునాఁడు నిక్కువంబు

**ప్రతిపదార్థం :**

అహిమకరుడు = సూర్యుడు (చల్లనివి కాని కిరణములు కలవాడు)

అస్తమింపగన్ = అస్తమించడానికి

చేరినాడు = సమీపించాడు

ఏఁగాక (ఏన్ + కాక) = నేను కాకుండ

శిష్యులు = శిష్యులు

అయుతంబు = పదివేలమంది ఉన్నారు

వ్రతము తప్పి = వ్రతం విడిచిపెట్టి

| | | |
|---|---|---|
| భుజియింపన్ | = | భుజించడానికి |
| వలను కాదు | = | యుక్తం కాదు; (ఒప్పిదం కాదు) |
| చిగురుబోడి | = | చిగురు వంటి శరీరం గల దానా! |
| నేడున్ | = | నేడు కూడా |
| నిన్నటి | = | నిన్నటి రోజునకు |
| మఱునాడు | = | మరుసటి రోజే (అనగా నిన్నలాగే నేడూ పస్తు ఉండటమే) |
| నిక్కువంబు | = | నిజం |

భావం : తల్లీ! పల్లవగాత్రీ! సూర్యుడు అస్తమించడానికి సమీపించాడు. (సూర్యాస్తమయం కాబోతుంది). నేను కాక ఇంకా పదివేలమంది శిష్యులు ఉన్నారు. అందరితో కలిసి భుజించే వ్రతం ఉన్న నేను, నా వ్రతాన్ని విడిచిపెట్టి మీ ఇంట్లో ఒక్కడినీ భుజించలేను. ఈ రోజు కూడా నిన్నటి రోజుకు మరుసటి రోజే. (అంటే నిన్నటి లాగే ఈ రోజు కూడా ఉపవాసం నాకు తప్పదు. అని ధ్వని)

**14వ పద్యం : (కంఠస్థ పద్యం)**

**చం॥** అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| అనవుడున్ | = | వేదవ్యాసుడు ఇట్లు చెప్పగా |
| కమలానన<br>(కమల + ఆసన) | = | పద్మం వంటి ముకం గల ఆ ముత్తైదువ |
| అల్ల | = | కొంచెం |
| నవ్వి | = | నవ్వి |
| ఇట్లనున్<br>(ఇట్లు + అనున్ | = | ఇలా చెప్పింది |
| లెస్సగాక | = | మేలు అగునుగాక! |
| ఓ మునివర | = | ఓ మునీశ్వరుడా! |
| నీవు | = | నీవు |
| శిష్యగణమున్ | = | శిష్యులందరినీ |
| కొని | = | తీసుకొని |
| చయ్యనన్ | = | శీఘ్రంగా |
| రమ్ము | = | రమ్ము (మా ఇంటికి భోజనానికి రా) |
| విశ్వనాథుని | = | విశ్వనాథుడైన పరమేశ్వరుని యొక్క) |
| కృపపేర్మిన్ | = | దయాతిశయం చేత (అధికమైన దయచేత) |
| ఎందరతిథుల్<br>(ఎందరు + అతిథుల్) | = | ఎంతమంది అతిథులు వచ్చినప్పటికీ |
| కామధేనువున్ | = | దేవతల కామధేనువును |
| పనిగొనునట్లు | = | స్వాధీనం చేసికొన్న విధంగా |
| అపారములైన<br>(అపారములు + ఐన) | = | అంతులేని; |
| అభీప్సితాన్నముల్<br>(అభీప్సిత + అన్నముల్) | = | కోరిన పదార్థాలను |
| పెట్టుదున్ | = | పెడతాను |

భావం : వేదవ్యాసుడు ఇలా చెప్పగా, పద్మం వంటి ముకం గల ఆ ముత్తైదువ చిఱునవ్వు నవ్వి "మంచిది. సరేలే. విశ్వనాథుని దయవల్ల

ఎంతమంది అతిథులు వచ్చినా, కామధేనువును కలిగియున్న యజమానురాలు రీతిగా, కోరిన పదార్థాలన్నీ నేను అనంతంగా పెట్టగలను. కాబట్టి నీ శిస్యులను తీసుకొని వెంటనే భోజనానికి రా" అన్నది.

**15వ వచనం :**

అనిన నట్లకాక మహాప్రసాదంబని వేదవ్యాసుండు
శిష్యులం గూర్చుకొని భాగీరథికిం జని యుపస్పర్శం
బాచరించి యేతెంచిన –

**ప్రతిపదార్థం :**

అనినన్ = అట్లు ముత్తైదువ చెప్పగా
అట్లకాక = అట్లే అగుకాక (అలాగే చేస్తాను)
మహాప్రసాదంబు + అని = మహానుగ్రహమని
వేదవ్యాసుండు = వేదవ్యాసుడు
శిష్యులన్ = శిష్యులను
కూర్చుకొని = కలుపుకొని (తన వెంటబెట్టుకొని)
చని = వెళ్ళి (గంగకు వెళ్ళి)
ఉపస్పర్శంబు = స్నానమును, ఆచమనమును
ఆచరించి = చేసి
ఏతెంచినన్ = రాగా

భావం : ఆ ముత్తైదువ అట్లు చెప్పగా "సరే మహాప్రసాదం" అని వేదవ్యాసుడు శిష్యులను తీసుకొని గంగానదికి వెళ్ళి స్నానం, ఆచమనం, పూర్తిచేసుకొని రాగా

**16వ పద్యం :**

**తే॥గీ॥** గొడుగు పాగల గిలకలు గులకరింప
నిందుబింబాస్య యెదురుగా నేగు దెంచి
ఛాత్ర సహితంబుగాఁ బరాశరతనూజు
బంతి సాగించె భుక్తిశాలాంతరమున

**ప్రతిపదార్థం :**

గొడుగు పాగల గిలకలు = గొడుగు పావకోళ్ల యొక్క గిలకలు
(గొడుగుల వలెనుండు గుబ్బలు గల పావకోళ్ళు)
గులకరింపన్ = మ్రోగుతుండగా
ఇందు బింబాస్య
(ఇందు బింబ + ఆస్య) = చంద్రబింబము వంటి ముఖం కల ఆ ఇల్లాలు
ఎదురుగాన్ = వ్యాసునకు ఎదురుగా
ఏగుదెంచి = వచ్చి (మునీశ్వరునకు ఎదురేగి)
ఛాత్ర సహితంబుగాన్ = శిష్య సమేతంగా
పరాశరతనూజు బంతి = పరాశరుని కుమారుడైన వ్యాసుడు మొదట కూర్చున్న బంతిని; (పంక్తిని)
భుక్తి శాలాంతరబునన్;
(భుక్తిశాలా + అంతరమునన్) = భోజనశాల లోపల
సాగించెన్ = వడ్డన సాగించింది

భావం : తాను ధరించిన గొడుగు పావుకోళ్ళ గిలకలు మ్రోగుతుండగా, చంద్రముఖియైన ఆ ముత్తైదువ, వారికి ఎదురుగా వచ్చి స్వాగతం చెప్పింది. శిష్య సమేతంగా వేదవ్యాస మునీంద్రుడు భోజనశాలలో కూర్చున్నాడు. అప్పుడు ఆమె ఆ పంక్తికి వడ్డన సాగించింది.

ఆలోచించండి – చెప్పండి.

1. భోజనానికి ఆహ్వానించిన గృహిణితో వ్యాసుడు పలికిన మాటలను బట్టి మీకేమి అర్థమయింది?

జ. వ్యాసుడు తన శిష్యులతో కూడా భిక్షాటనం చేసి, వాళ్ళతో కలసి భుజించేవాడి అర్థమయ్యింది. ఒకవేళ పగటి సమయంలో భిక్ష దొరక్కపోతే ఉపవాసం ఉండేవాళ్ళని అర్థమయింది.

వ్యాసుడు తన శిష్యులతో కలసి భుజించాలనే వ్రతం కలవాడని అర్థమయింది. శిష్యులను విడిచిపెట్టి తానొక్కడే భుజించాలనే స్వార్థపు ఆలోచన లేనివాడని అర్థమయింది. తనను ఆశ్రయించిన శిష్యుల బాగోగులను పట్టించుకొనేవాడని అర్థమయింది.

2. ఈ పాఠం ఆధారంగా నాటి గురుశిష్య సంబంధం గురించి వివరించండి.

జ. ఈ పాఠం ఆధారంగా చూస్తే నాటి గురుశిష్య సంబంధం విడదీయరానిదని తెలుస్తోంది. శిష్యులు ఎల్లప్పుడూ గురువుని ఆశ్రయించి ఉండేవారు. గురువులతో పాటు శిష్యులు కూడా భిక్షాటనం చేసి లభించిన ఆహారాన్ని అందరూ కలసి భుజించేవారు. ఒకవేళ సూర్యాస్తమయం లోపల భిక్ష లభించకపోతే ఆ రోజు ఉపవాసం ఉండేవాళ్ళు. గురువు మాటను శిష్యులు అతిక్రమించేవారు కాదు. గురువు తనకంటె ముందుగా శిష్యుల బాగోగులను గురించి పట్టించుకొనేవాడు.

**ఇవి చేయండి**

**అవగాహన – ప్రతిస్పందన**

1. **కింది పద్యం చదవండి. శ్రీనాథుడు తన గురించి తాను ఏమని చెప్పుకున్నాడో తెల్పండి.**

**సీ॥ వచియింతు వేములవాడ భీమన భంగి**
**నుద్దండ వీల నొక్కొక్క మాటు**
**భాషింతు నన్నయభట్టు మార్గంబున**
**నుభయ వాక్ప్రౌఢి నొక్కొక్క మాటు**
**వాకృత్తు తిక్కయజ్వ ప్రకారము రసా**
**భ్యుచిత బంధమున నొక్కొక్క మాటు**
**పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరుని దేవ**
**సూక్తి వైచిత్ర నొక్కొక్కమాటు**
**తే॥గీ॥ నైషధాది మహాప్రబంధములు పెక్కు**
**చెప్పినాడవు మాకు నాశ్రితుడ వనఘ**
**ఇపుడు చెప్పదొడంగిన యీ ప్రబంధ**
**మంకితము సేయు వీరభద్రయ్య పేర. (కాశీ॥ 1-18)**

**జ.** ఈ పద్యం శ్రీనాథుడి కవిత్వ రచనా విధానాన్ని గూర్చి చెపుతోంది.

1) శ్రీనాథుడు వేములవాడ భీమన అనే కవి వలె ఒక్కొక్కసారి ఉద్దండ లీలగా కవిత్వం చెపుతాడు.
2) ఒక్కొక్కసారి నన్నయభట్టు కవి వలె 'ఉభయ వాక్ప్రౌఢి'తో కవిత్వం రాస్తాడు.
3) ఒకసారి తిక్కన గారి వలె రసాభ్యుచిత బంధముగా రాస్తాడు.
4) ఒక్కొక్కసారి ప్రబంధ పరమేశ్వరుడైన ఎఱ్ఱన గారి వలె 'సూక్తి వైచిత్రి'ని చూపిస్తాడు.
5) నైషధము వంటి అనేక ప్రబంధాలు రాశాడు.
6) రెడ్డిరాజులను ఆశ్రయించాడు.

2. 'అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న' అనే అంశంపై తరగతిలో చర్చించండి.

జ. 'దానం' అంటే ఇతరుడికి ఇవ్వడం. దానం చేస్తే పుణ్యం వస్తుందని చెపుతారు. ఈ జన్మలో దానం చేసుకుంటే తరువాతి జన్మలో భగవంతుడు మనకు తిరిగి ఇస్తాడని మన గ్రంథాలు చెపుతున్నాయి.

దశదానాలు, షోడశ మహాదానాలు చేయాలని చెపుతారు. అయితే దానాలు అన్నింటిలోకి 'అన్నదానం' గొప్పది అని పెద్దలు చెపుతారు. ఈ మాట సత్యమైనది. ఎదుటి వ్యక్తికి తృప్తి కలిగేటట్లు అన్నదానం చేయవచ్చు. అన్నదానం చేస్తే తిన్నవాడికి కడుపు నిండుతుంది. మరింతగా పెడతానన్నా అతడు తినలేడు. ఇతర దానాలు ఎన్ని చేసినా ఎంత విరివిగా చేసినా దానం పుచ్చుకున్న వాడికి తృప్తి కలుగదు. మరింతగా ఇస్తే బాగుండు ననిపిస్తుంది.

అన్నదానం చేస్తే తిన్నవాడి ప్రాణం నిలుస్తుంది. కాబట్టి అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న అన్నమట నిజం.

3. శ్రీనాథ కవి గురించి వివరించండి.

జ. శ్రీనాథుడు తెలుగు సాహిత్యంలో పేరు పొందిన పెద్దకవి. ఈయన తల్లిదండ్రులు భీమాంబ, మారయ్యలు, ఈయన కొండవీడును పాలించిన పెద్దకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారిగా ఉండేవాడు.

విజయనగరం చక్రవర్తి ప్రౌఢదేవరాయల ఆస్థానంలో 'గౌడ డిండిమ భట్టు'ను ఓడించి రాయలచే కనకాభిషేకమును, 'కవి సార్వభౌమ' అరు బిరుదును అందుకున్నాడు.

ఈయన శృంగార నైషధం, భీమఖండం, కాశీఖండం, హరవిలాసం, శివరాత్రి మహాత్మ్యం వంటి కావ్యాలు రచించాడు. ఈయన జీవిత విధానాన్ని, చమత్కారాన్నీ తెలిపే పెక్కు చాటు పద్యాలు రచించాడు.

శ్రీనాథుడు సీస పద్య రచనకు ప్రసిద్ధి పొందాడు. ఈయన రాజమహేంద్రవరం రెడ్డిరాజుల కొలువులో ఆస్థానకవిగా ఉన్నప్పుడు కాశీఖండ, భీమఖండములు రచించాడు. ఉద్దండ లీల, ఉభయ వాక్ప్రౌఢి, రసాభ్యుచిత బంధం, సూక్తి వైచిత్రి అనేవి శ్రీనాథుని కవితా లక్షణాలు :

ఈయన 15వ శతాబ్దివాడు. శ్రీనాథుడు చివరి రోజులలో రాజుల ఆశ్రయం లేక బాధలు పడ్డాడు. శ్రీనాథుడు ఆ బాల్య కవి.

4. 'ఆకంఠంబుగ..........శిలోంఛప్రక్రముల్ తాపసుల్!' పద్యానికి ప్రతిపదార్థం రాయండి.

జ.

| | | |
|---|---|---|
| ఇష్టు | = | ఇప్పుడు |
| ఆకంఠంబుగన్ | = | కంఠము దాకా (గొంతు దాకా) |
| మాధుకర భిక్షాన్నంబు | = | మాధుకర రూపమైన భిక్షాన్నాన్ని |
| భక్షింపగాన్ | = | తినడానికి |
| లేకున్నన్ | = | లేకపోయేసరికి |
| కడున్ | = | మిక్కిలి |
| అంగలార్చెదవు | = | అంగలు వేస్తున్నావు (గంతులు వేస్తున్నావు) |
| మేలే | = | మంచిపని యేనా? |
| లెస్స | = | బాగున్నదా? |
| శాంతుండవే | = | నీవు శాంత గుణం కలవాడవేనా! |
| కటకటా | = | అక్కట కటా! |
| నీవార ముష్టింపచుల్ | = | ఏ పూటకు ఆ పూట పిడికెడు నివ్వరి వడ్లు దంచుకొని తినేవారూ |
| శాకాహారులు | = | కాయ కూరలు మాత్రమే తినేవరూ |
| కందభోజులు | = | దుంపలు మాత్రమే తినేవారూ |

శిలోంఛ ప్రక్రముల్;

| | | |
|---|---|---|
| శిల | = | కోత కోసిన వరిమళ్ళలో జారిపడిన కంకులు ఏరుకొని వాటితో బ్రతికేవారూ |
| ఉంఛ ప్రక్రముల్ | = | రచ్చరోళ్ళ వద్ద వడ్లు దంచేటప్పుడు చుట్టూ జారిపడిన బియ్యపు గింజలు ఏరుకొనడమే జీవనంగా కలవారూ అయిన |
| తాపసుల్ | = | తపస్సు చేసుకొనేవారూ (అయిన మునులు) |
| నీకంటెన్ | = | నీ కన్న |
| మతిహీనులే | = | తెలివి తక్కువ వారా? (చెప్పు) |

## వ్యక్తీకరణ - సృజనాత్మకత

**1. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

అ) పాఠంలోని కథను సంక్షిప్తంగా రాయండి.

జ. వ్యాసుడు సకల విద్యలకూ గురువు. ఒకరోజు మధ్యాహ్న వేళలో ఆయన శిష్యులతో కలిసి కాశీ నగరంలో బ్రాహ్మణ వాడలలో భిక్షాటనం కోసం వెళ్ళాడు. ఏవో కారణాలు చెప్పి, ఎవరూ ఆయనకు భిక్ష పెట్టలేదు. ఆ రోజుకు ఉపవాసం ఉండామనీ, మరుసటి రోజు భిక్ష తప్పక దొరుకుతుందనీ, వ్యాసుడు నిశ్చయించాడు.

ఈశ్వరుడి మాయవల్ల మరుసటిరోజున కూడా ఎవరూ ఆయనకు భిక్ష పెట్టలేదు. వ్యాసుడు కోపంతో భిక్షా పాత్రను

నడివీధిలో పగులకొట్టి, కాశీ వాసులకు మూడు తరాల పాటు ధనం, మోక్షం, విద్య లేకపోవుగాక అని శపించబోయాడు.

ఇంతలో పార్వతీదేవి ఒక సామాన్య స్త్రీ రూపంలో ఒక బ్రాహ్మణ గృహం వాకిట్లో ప్రత్యక్షమయి, వ్యాసుని మందలించి తన ఇంటికి భోజనానికి రమ్మని ఆహ్వానించింది.

అప్పుడు వ్యాసుడు "సూర్యుడు అస్తమిస్తున్నాడు. నాకు పదివేలమంది శిష్యులున్నారు. వారు తినకుండా నేను తినను. ఈ రోజు కూడా నిన్నటి లాగే పస్తుంటాను" అన్నాడు.

అప్పుడు పార్వతీదేవి నవ్వి "నీవు శిష్యులందరినీ వెంట తీసుకొని రా! ఈశ్వరుడి దయతో ఎంతమంది వచ్చినా, కావలసిన పదార్థాలు పెడతాను" అని చెప్పింది.

వ్యాసుడు సరే అని, 'శిష్యులతో గంగలో స్నానం చేసి వచ్చాడు. పార్వతీదేవి వారికి ఎదురేగి స్వాగతం చెప్పి భోజనశాలలో వారందరికి భోజనం పెట్టింది.

ఆ) కోపం కారణంగా వ్యాసుడు కాశీ నగరాన్నే శపించాలనుకున్నాడు కదా! "కోపం–మనిషి విచక్షణను నశింపజేస్తుంది". అనే అంశం గురించి రాయండి.

జ. "కోపం వస్తే నేను మనిషిని కాను" అని అంటూ ఉంటారు. అది నిజమే. కోపం వస్తే తనను తాను మరచి, మనిషి రాక్షసుడు అవుతాడు. ఆ కోపంతో తాను ఏమి చేస్తున్నాడో, తెలిసికోలేడు. కోపంలోనే అన్నదమ్ములనూ, అక్క చెల్లెండ్రనూ, చివరకు కట్టుకొన్న భార్యనూ, కన్నపిల్లల్నీ కూడా చంపుతూ ఉంటారు. కాబట్టి కోపం మంచిది కాదు.

ఈ కథలో వ్యాసుడి అంతటి బ్రహ్మజ్ఞాని, రెండు రోజులు భిక్ష దొరకలేదని కాశీ నగరాన్ని శపించబోయాడు. భర్తృహరి నీతి శతకంలో "క్షమ కవచంబు క్రోధమది శత్రువు" అంటాడు. అంటే ఓర్పు కవచం లాంటిది. కోపం శత్రువు లాంటిది అని అర్థం. శత్రువులాంటి కోపాన్ని విడిచిపెట్టాలి.

దుర్యోధనుడికి పాండవులపైన, భీముడి మీద కోపం. అందుకే వారితో తగవు పెట్టుకొని యుద్ధంలో తాను మరణించాడు. దేవతలపై కోపంతోనే, రాక్షసులు అందరూ మరణించారు. "కోపమునను ఘనత కొంచెమైపోవును" అని వేమన కవి చెప్పాడు.

కాబట్టి మనిషి కోపాన్ని అణచుకోవాలి.

కోపము మనిషికి శత్రువు వంటిది. "తన కోపమె తన శత్రువు" అంటాడు సుమతీ శతక కర్త. కాబట్టి కోపం విడిచిపెట్టాలి.

2. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ) వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

జ. వ్యాసుడు అఖిల విద్యలకూ గురువు. ఈయనకు పదివేలమంది శిష్యులు ఉండేవారు. ఈయన కాశీ నగరంలో శిష్యులకు విద్య నేర్పుతూ, భిక్షాటన చేసుకొంటూ జీవించేవాడు.

ఉదయమే లేచి పాపాత్ముడి ముఖం చూడడం వల్లనే తనకు భిక్ష దొరకలేదని వ్యాసుడు అనుకున్నాడు. సూర్యాస్తమయం అయిన తర్వాత, ఆయన ఆ రోజుకు తినేవాడు కాదు. బ్రాహ్మణ గృహాల వద్ద మాధుకర భిక్షతో జీవించేవాడు.

వ్యాసుడు సులభ కోపి. తనకు రెండురోజులు భిక్ష దొరకలేదని కాశీ నగరాన్ని శపించబోయాడు. ఈయన శిష్యులు లేకుండా తాను ఒక్కరూ భుజించననే వ్రతం పట్టిన శిష్య ప్రేమికుడు. నిత్యం పవిత్ర గంగాస్నానం చేసేవాడు. పార్వతీదేవిచేత మందలింపబడి, తన తప్పును గ్రహించిన ఉత్తముడు వ్యాసుడు.

ఆ) "నేడు నిన్నటికి మరునాఁడు నిక్కువంబు" ఈ మాటలు ఎవరు ఎవరితో ఏ సందర్భంలో అన్నారు? వీటి అంతరార్థమేమిటి?

జ. 'నేడు నిన్నటి మఱునాడు నిక్కువంబు' అన్న మాటలు. వేదవ్యాసుడు సామాన్య స్త్రీ రూపంలో కనబడిన పార్వతీదేవితో అన్నాడు. పార్వతీదేవి సామాన్య స్త్రీ రూపంలో కనబడి వేదవ్యాసుని మందలించి, తన ఇంటికి భోజనానికి రమ్మని పిలిచింది. అప్పుడు వ్యాసుడు ఆమెతో పై మాటలను అన్నాడు.

అంతరార్థం : "ఈ రోజు నిన్నటి రోజుకు తరువాతి రోజు అన్నది నిజము" అని ఈ మాటకు అర్థం. అంటే నిన్న ఎలాగైతే భోజనం లేక పస్తు ఉన్నామో అలాగే ఈ రోజు కూడా. నిన్నటిలాగే పస్తు ఉంటామని దీని అంతరార్థం.

3. కింది అంశాల గురించి సృజనాత్మకంగా/ప్రశంసిస్తూ రాయండి.

అ) "కోపం తగ్గించుకోవడం మంచిది" అనే అంశాన్ని బోధిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

జ. విజయవాడ

ది. 20.3.2015

మిత్రుడు రఘునందన్‌కు,

నీ లేఖ అందింది. నేనూ మా తల్లిదండ్రులూ క్షేమంగా ఉన్నాము. నీ లేఖలో, నీకు ప్రియ మిత్రుడైన సీతారామ్‌తో నీకు తగవు వచ్చిందనీ, మీరిద్దరూ దెబ్బలాడుకున్నారనీ రాశావు. మీ ఇద్దరికీ దెబ్బలు తగిలాయని కూడా రాశావు.

నీ ఉత్తరం చూసి నేను చాలా బాధపడ్డాను. సహజంగా నీవు శాంత స్వభావుడవు. నీకు కోపం ఎందుకు వచ్చిందో రాశావు. అయినా దెబ్బలు తగిలే వరకూ మీరు తగవులాడడం బాగోలేదు. 'తన కోపమె, తన శత్రువు' అని సుమతీ శతక కర్త రాశాడు. క్రోధం మనకు శత్రువని భర్తృహరి కూడా చెప్పాడు. అయినా నీకు అన్ని విషయాలు తెలుసు.

కోపం వల్ల చాలా అనర్థాలు వస్తాయి. కోపంతో మనకు వివేకం నశిస్తుంది. సీతారామ్‌తో సీకు వచ్చిన తగవు విషయం, మీ పెద్దలతో చెప్పు. వారు మీ తగవు పరిష్కరిస్తారు. కోపం తగ్గించుకొని శాంతంగా ఉండమని నిన్ను కోరుతున్నాను. త్వరలో నీవూ, సీతారామూ మిత్రులుగా మారుతారని ఆశిస్తున్నా.

ఇట్లు,<br>
నీ ప్రియమిత్రుడు,<br>
అవసరాల వెంకట్రావు,<br>
10వ తరగతి,<br>
మునిసిపల్ హైస్కూలు,<br>
విజయవాడ.

**చిరునామా :**<br>
కె. రఘునందన్,<br>
S/O కె.రాజారావు గారు,<br>
ఇంటి నెం. 4.1.104,<br>
మహారాణీ పేట,<br>
విశాఖపట్టణం,<br>
ఆంధ్రప్రదేశ్.

ఆ) భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, వివక్ష – వంటి పదాలతో ఒక చక్కని భావాన్ని ప్రకటించే కవిత రాయండి.

జ. వచన కవిత :

<u>**ఉపదేశం**</u>

నేనిస్తా మిత్రమా సలహాలు నీకు లక్ష<br>
తోడివారిపై పెంచుకోకు నీవు కక్ష<br>
ఉండాలి మరి మనకు సదా తితిక్ష<br>
మంచిచెడ్డలు మనం చెయ్యాలి సమీక్ష<br>
చెడ్డపనులు చేస్తే తప్పదు శిక్ష<br>
ఉంటుంది మనపై దైవం పరీక్ష<br>
ఉండాలి యోగ్యుడు కావాలనే దీక్ష<br>
మనందరికీ దేవుడే శ్రీరామరక్ష<br>
ఎందుకు మనలో మనకు ఈ వివక్ష<br>
పుట్టించిన దేవుడే వేస్తాడింత భిక్ష

భాషాంశాలు :

పదజాలం

1) కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు పర్యాయపదాలు రాయండి.

అ) <u>ద్వాఃకవాటంబు</u> దెఱవదు <u>వనిత</u> యొకతె.

జ. 1) ద్వాఃకవాటంబు : 1) ద్వారబంధము 2) ద్వారం తలుపు

2) వనిత : 1) స్త్రీ 2) పురంధ్రి 3) అంగన 4) పడతి 5) నారి

ఆ) ప్రక్షాళితంబైన <u>పసిండి</u> చట్టువము.

జ. పసిడి : 1) బంగారము 2) సువర్ణము 3) కనకము 4) హిరణ్యము 5) పైడి

ఇ) <u>పారాశర్యుండు</u> క్షుత్పిపాసా పరవశుండై శపియింపదలంచెను.

జ. పారాశర్యుండు : 1) వ్యాసుడు 2) బాదరాయణుడు 3) సాత్యవతేయుడు

ఈ) ఇవ్వీటి మీద <u>నాగ్రహము</u> తగునె?

జ. ఆగ్రహము : 1) కోపము 2) క్రోధము 3) రోషము 4) కినుక

ఉ) అస్తమింపగ జేసినాడు అహిమకరుడు.

జ. అహిమకరుడు : 1) సూర్యుడు 2) రవి 3) ఆదిత్యుడు 4) భాస్కరుడు

2. కింది పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించి రాయండి.

అ) ద్వాఃకవాటము : (ద్వారము తలుపు)

జ. ద్వాఃకవాటము : దొంగలకు భయపడి, మా ఊళ్ళో అందరూ, రాత్రి తొందరగానే ద్వాఃకవాటములు బిగిస్తున్నారు.

ఆ) వీక్షించు : చూచు

జ. వీక్షించు : నేటి కాలంలో బాలురు సినిమాలను ఎక్కువగా వీక్షిస్తున్నారు.

ఇ) అంగన : స్త్రీ

జ. అంగన : ప్రతి పురుషుడి విజయము వెనుక, ఒక అంగన తప్పక ఉంటుంది.

ఈ) మచ్చెకంటి : (చక్కని ఆడది)

జ. మచ్చెకంటి : తెలుగు సినీ నటీమణులలో శ్రీదేవి చక్కని మచ్చెకంటి.

ఉ) కుందాడుట : నిందించుట

జ. కుందాడుట : గురువులు, శిష్యుల తప్పులను ఎత్తిచూపి, కుందాడుట మంచిది కాదు.

ఊ) భుక్తిశాల : (భోజనశాల)

జ. భుక్తిశాల : పెళ్ళివారు భుక్తిశాలలో ఫలహారాలు తింటున్నారు.

3. కింది వాక్యాలలోని నానార్థాలను గుర్తించి రాయండి.

అ) వీడు ఏ వీడు వాడో గాని దుష్కార్యములను వీడు చున్నాడు.

జ. ఈ వాక్యంలో 'వీడు' అనే పదం మూడు అర్థాలలో వాడబడింది.

1) వీడు (నానార్థాలు) : 1) ఈ మనుష్యుడు 2) పట్టనము 3) వదలుట

ఆ) దేశ భాషలందు తెలుగు లెస్సయని రాయలు లెస్సగా బలికెను.

జ. ఈ వాక్యంలో 'లెస్స' అనే పదం రెండు అర్థాల్లో వాడబడింది.

2) లెస్స (నానార్థాలు) : 1) మేలు 2) చక్కన 3) మంచిది

ఇ) గురుని మాటలు విన్న ఇంద్రుడు కర్ణుని గురుడైన సూర్యుని కలిసి గురు యోజన చేయసాగినాడు.

జ. పై వాక్యంలో 'గురుడు' అనే మాట మూడు అర్థాలలో వాడబడింది.

3) గురుడు (నానార్థాలు) : 1) ఉపాధ్యాయుడు 2) తండ్రి 3) బలీయం

4. కింది ప్రకృతి పదాలకు సరైన వికృతి పదాలను ఎంపిక చేయండి.

అ) విద్య ( ట )

క) విదియ చ) విజ్జ ట) విద్దె త) విధ్య

ఆ) భిక్షము ( త )

క) బత్తెము చ) బచ్చు ట) బిచ్చు త) బిచ్చము

ఇ) యాత్ర ( చ )

క) యతర చ) జాతర ట) జైత్ర త) యతనము

ఈ) యత్స్యము ( ట )

క) మచ్ఛీ చ) మత్తియము ట) మచ్చెము త) మత్తము

ఉ) రత్నము ( క )

క) రతనము చ) రచ్చు ట) రచ్చుము త) రత్తము

ఊ) పంక్తి ( ట )

క) పంతులు చ) పత్తి ట) బంతి త) పంకు

**వ్యాకరణాంశాలు**

**1. కింది పాదాల్లోని సంధులను గుర్తించి, సంధి సూత్రాలను రాయండి.**

అ) పుణ్యాంగనయు భిక్ష యిడదయ్యెఁగటా!

జ. 1. పుణ్యాంగన = పుణ్య + అంగన = సవర్ణదీర్ఘసంధి

2. భిక్షయిడదయ్యె = భిక్ష + ఇడదయ్యె = యడాగమసంధి

3. ఇడదయ్యె = ఇడదు + అయ్యె = ఉత్వసంధి

4. ఇడదయ్యెఁగటా = ఇడదయ్యెన్ + కటా = సరళాదేశసంధి (లేక) ద్రుతప్రకృతిక సంధి

ఆ) కాశి; యివ్వీటి మీద నాగ్రహము దగునే.

1. కాశి; యివ్వీటి మీద = కాశి + ఇవ్వీటి మీద = యడాగమ సంధి

2. ఇవ్వీటి మీద = ఈ + వీటి మీద = త్రికసంధి

3. ఆగ్రహము దగునె = ఆగ్రహము + తగునె = గసడదవాదేశసంధి

4. అగునె = అగును + ఏ = ఉత్వసంధి

ఇ) ఓ మునీశ్వర! వినవయ్య యున్నయూరు.

1. మునీశ్వర = ముని + ఈశ్వర = సవర్ణదీర్ఘసంధి

2. వినవయ్య యున్నయూరు = వినవయ్య + ఉన్న = యడాగమసంధి

3. ఉన్నయూరు = ఉన్న + ఊరు = యడాగమసంధి

**2. కింది పద్యపాదాల్లోని ఏయే ఛందాలున్నాయో గుర్తించి సమన్వయం చేయండి.**

అ) మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా

జ.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| ము న వ | ర నీ వు | శి ష్య గ | ణ ముం గొ | ని చ య్య | న ర మ్ము | వి శ్వ నా |
| న | జ | భ | జ | జ | జ | ర |

1. పై పద్యపాదంలో "న జ భ జ జ జ ర" అనే గణాలు వరుసగా వచ్చాయి. కాబట్టి ఇది "చంపకమాల" పద్యపాదం.

2. మొదటి అక్షరానికి, 11వ అక్షరానికి యతిస్థానం. "ము – ముం".

ఆ) య్యాదిమ శక్తి: సంయమివరా! యిటురమ్మని పిల్చె హస్త సం

జ.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| ము న వ | ర నీ వు | శి ష్య గ | ణ ముం గొ | ని చ య్య | న ర మ్ము | వి శ్వ నా |
| న | జ | భ | జ | జ | జ | ర |

1. పై పద్యపాదంలో "భ ర న భ భ ర వ" అనే గణాలు వరుసగా వచ్చాయి. కాబట్టి ఇది "ఉత్పలమాల" పద్యపాదం.

2. మొదటి అక్షరానికి 'య్యా'కు, 10వ అక్షరం 'రా'కు, యతిస్థానం. (రా = ర్ + ఆ)

3. వేదోక్త శివధర్మ విధి బసవనికి

జ.

| తగణం | సలము | సలము | నగణం |
|---|---|---|---|
| U U I | I I U I | I I I I | I I I |
| వే దో క్త | శి వ ధ ర్మ | వి ధి బ స | వ ని కి |
| **ఇంద్ర** | **ఇంద్ర** | **ఇంద్ర** | **సూర్య** |

1. ఇది 'ద్విపద' పద్యపాదం. దీనిలో వరుసగా మూడు ఇంద్రగణాలు, తరువాత ఒక సూర్యగణం ఉంది. కాబట్టి ఇది "ద్విపద" పద్యపాదం.

2. మొదటి గణంలో మొదటి అక్షరానికి మూడవ గణంలో మొదటి అక్షరానికి యతి మైత్రి. (వే – వి)

**3. కింది వాక్యాలను చదవండి.**

అ) శివాజీ కళ్యాని దుర్గాన్ని సాధించాడు.

వీరులకు సాధ్యము కానిది లేదు కదా!

ఆ) గొప్పవారితో ఉన్న సామాన్యులనూ గౌరవిస్తారు.

పూవులతో పాటు దారాన్ని గూడా సిగనెక్కిస్తారు.

**గమనిక :** ఈ రెండు వాక్యాల్లో ఒక విషయాన్ని మరో విషయంతో సమర్థిస్తున్నాం కదూ!

**మొదటి వాక్యంలో :**

శివాజీ కళ్యాణి దుర్గాన్ని సాధించడం – (విశేష విషయం)

వీరులకు సాధ్యంకానిది లేదు కదా! – (సామాన్య విషయం)

అంటే ఇక్కడ విశేష విషయాన్ని, సామాన్య విషయంతో సమర్థన చేయటం జరిగింది.

**ఇంక రెండవ వాక్యంలో**

గొప్పవారితో పాటు సామాన్యులను గౌరవించడం – (సామాన్య విషయం)

పూవులతో పాటు దారం సిగనెక్కటం – (విశేష విషయం)

అంటే ఈ ఉదాహరణలో, సామాన్య విషయాన్ని విశేష విషయంతో సమర్థించడం జరిగింది. ఇలా విశేష సామాన్య విషయాలను పరస్పరం సమర్థించి చెప్పినట్లయితే, అటువంటి అలంకారాన్ని "అర్థాంతరన్యాసాలంకారం" అంటారు.

**1. కింది లక్ష్యాలకు సమన్వయం రాయండి.**

**అ) హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు.**

**మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా!**

**జ.** సమన్వయం : పై వాక్యాలలో "అర్థాంతరన్యాసాలంకారం" ఉంది. ఇందులో "హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు" అన్నది విశేష విషయం. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా" అన్న వాక్యం. ఇక్కడ సామాన్య వాక్యంచే, విశేష వాక్యం సమర్థింపబడింది. కాబట్టి ఈ వాక్యాలలో "అర్థాంతరన్యాసాలంకారము" ఉంది.

**ఆ) మేఘుంబుధికి పోయి జలంబు తెచ్చి ఇస్తాడు.**

**లోకోపకర్తలకిది సహజగుణము**

**జ.** సమన్వయం : పై వాక్యాలలో 'అర్థాంతరన్యాసాలంకారం' ఉంది. ఇందులో "మేఘుడంబుధికి పోయి జలంబు తెచ్చి ఇస్తాడు" అన్నది విశేష వాక్యం. "లోకోపకర్తలకిది సహజ గునము" అనేది సామాన్య వాక్యం. ఇక్కడ సామాన్యముచే విశేష విషయం సమర్థింపబడింది. కాబట్టి ఇక్కడ "అర్థాంతరన్యాసాలంకారం" ఉంది.

**భాషాకార్యకలాపాలు / ప్రజెక్టు పని**

**శ్రీనాథుడు సీస పద్య రచనకు ప్రసిద్ధి, శ్రీనాథుడు రచించిన ఏవైనా 5 పద్యాలు (వేర్వేరు గ్రంథాల నుండి) సేకరించండి. వాటిని రాయండి. తరగతిలో పాడి వినిపించండి. గోడ పత్రికలో ప్రదర్శించండి.**

<u>శ్రీనాథుని సీస పద్యాలు</u>

**జ. 1. గుణనిధికి తల్లి చెప్పిన హిత వచనాలు శ్రీనాథుని "కాశీఖండము" నుండి.**

సీ॥ సచ్ఛ్రోత్రియులు ననూచానులు సీమసీ థులునైన కులము పెద్దలఁ దలంచి
రాజమాన్యుడు సత్యరతుడు వినిర్మలా చారవంతుండు నైన జనకు దలచి
భాగ్యసంపదఁ బుణ్యపతి దేవతల లోన నెన్నంగఁ దగియెడు నన్నుదలచి
వేదశాస్త్ర పురాణ విద్యానిరూఢులై వాసికెక్కిన తోడివారిఁ దలచి
తే॥ చెడ్డయింటి చెదారమై శివుని కరుణ నివ్వటిలు నిర్వదేనేండ్ల నిన్ను దలచి
పదియు నార్వత్సరంబుల భార్యఁదలచి గోరతనములు మానురా! గొడుకుఁగుఱ!

(కాశీ॥ 4. ఆ. 91 ప)

**2. పార్వతీదేవి చిరుతొండనంబి భార్య తిరువేంగనాంబి**

**వద్దకు, పచ్చిబాలెంతరాలు వేషంలో వచ్చుట**

సీ॥ ఫాల పట్టిక యందు భస్మత్రిపుండ్రంబుఁ గర్ణంబులను రాగి కమ్మదోయి
కంఠమందిత్తడి కంబంపుఁ గంటియ ఘన కుచంబుల మీఁదఁ గావిగంత
కటి మండలంబునఁ గరకంచఁ బుట్టంబు కుడి సంది గిరి పెండ్లికొడుకుఁ గుబ్జ
కేలు దామరయందుఁ గేదారవలయంబు జడకుచ్చుమీఁదఁ బచ్చడపుఁ గండ
తే॥ సంతరించి పదాఱు వర్షముల వయసుఁ బచ్చి బాలెంతరాలు తాపసపురంధ్రి
నంబి బామినిఁ దిరువెంగనాంబిఁ జేరి పాలు వోయింపు డమ్మ పాపనికి వనియె.

(హర విలాసం – 2 ఆ. 94 ప)

**3. భీమేశ్వర పురాణములోని పద్యం.**

సీ॥ **శ్రీ భీమనాయక శివనామధేయంబు చింతింపనేర్చిన జిహ్వ జిహ్వ**
దక్షవాటీ పురాధ్యక్షమోహన మూర్తి చూడంగ నేర్చిన చూపు చూపు
దక్షిణాంబుధి తటస్థాయి పావన కీర్తి చే నింపనేర్చిన చెవులు చెవులు
తారక బ్రహ్మ విద్యాదాత యౌదల విరులు పూన్పగ నేర్చుకరము కరము
గీ॥ ధవళకర శేఖరునకు ప్రదక్షిణంబు నర్థిఁదిరుగంగనేర్చిన యడుగులడుగు
లంబికానాయక ధ్యాన హర్షజలధి మధ్యమునఁ దేలియాడెడి మనసు మనసు.

(భీమఖండం – 2 ఆ. 198 ప)

**4. శృంగార నైషధం 2వ ఆశ్వాసం–49 పద్యం.**
**(హంస, నల మహారాజుకు తన వృత్తాంతం చెప్పడం)**

సీ॥ నవిన సంభవు సాహిణము వారువంబులు కులము సాములు మాకుఁ గువలయాక్షి
చదలేటి బంగారు జలరుహంబుల తూండ్లు భోజనంబులు మాకుఁ బువ్వు బోణి
సత్యలోకము దాక సకల లోకంబులు నాటపట్టులు మాకు నబ్జవదన
మధురాక్షరములైన మామాటలు వినంగ నమృతాంధసులె యోగ్యులనుంపమాంగి
తే॥ భారతీదేవి ముంజేతి పలుకు జిలుక సమదగజయాన సబ్రహ్మచారిమాకు
వేదశాస్త్ర పురాణాది విద్యలెల్ల దరుణి! నీయాన ఘంటాపథంబు మాకు.

(శృంగార నైషధం – 2 ఆ. 49 ప)

**5. శ్రీనాథుడు మరణించే సమయంలో చెప్పిన చాటు పద్యం**

సీ॥ కవిరాజు కంఠంబు కౌగిలించెను కదా పురవీధి నెదురెండఁ బొగడదండ
సార్వభౌముని భుజాస్తంభ మెక్కెను గదా నగరి వాకిట నుండు నల్లగుండు
ఆంధ్ర నైషధకర్త యంఘ్రి యుగ్మంబునఁ దగిలి యుండెను గదా నిగళయుగము
వీరాభద్రారెడ్డి విద్వాంసు ముంజేత వియ్యమందెను గదా వెదురు గొడియ
తే॥ కృష్ణవేణమ్మ కొనిపోయె నింత ఫలము బిలబలాక్షులు తినిపోయెఁదిలలు పెసలు
బొడ్డు పల్లెను గొడ్డేటి మోసపోతి నెట్లు చెల్లింతు దంకంబు లేదు నూర్లు. (చాటువు)

**అదనపు సమాచారం**

**1. సంధులు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | బీఁతెండ | = | బీఁటు | + | ఎండ | = | ఉత్వసంధి |
| 2. | రమ్మని | = | రమ్ము | + | అని | = | ఉత్వసంధి |
| 3. | పట్టపగలు | = | పగలు | + | పగలు | = | ద్విరుక్తటకారసంధి |
| 4. | నట్టనడుము | = | నడుము | + | నడుము | = | ద్విరుక్తటకారసంధి |
| 5. | కట్టనుగు | = | కడు | + | అనుగు | = | ద్విరుక్తటకారసంధి |
| 6. | భిక్షాటనంబు | = | భిక్షా | + | అటనంబు | = | సవర్ణదీర్ఘసంధి |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7. | పాయసాపూపములు | = | పాయస | + | అపూపములు | = | సవర్ణదీర్ఘసంధి |
| 8. | బ్రాహ్మణాంగనలు | = | బ్రాహ్మణ | + | అంగలు | = | సవర్ణదీర్ఘసంధి |
| 9. | పుణాంగన | = | పుణ్య | + | అంగన | = | సవర్ణదీర్ఘసంధి |
| 10. | పాపాత్ముని | = | పాప | + | ఆత్ముని | = | సవర్ణదీర్ఘసంధి |
| 11. | కోపావేశము | = | కోప | + | ఆవేశము | = | సవర్ణదీర్ఘసంధి |
| 12. | శాకాహారులు | = | శాక | + | ఆహారులు | = | సవర్ణదీర్ఘసంధి |
| 13. | మునీశ్వర | = | ముని | + | ఈశ్వర | = | సవర్ణదీర్ఘసంధి |
| 14. | కమలానన | = | కమల | + | ఆనన | = | సవర్ణదీర్ఘసంధి |
| 15. | అభీప్సితాన్నము | = | అభీప్సిత | + | అన్నము | = | సవర్ణదీర్ఘసంధి |
| 16. | బింబాస్య | = | బింబ | + | ఆస్య | = | సవర్ణదీర్ఘసంధి |
| 17. | శాలాంతరము | = | శాలా | + | అంతరము | = | సవర్ణదీర్ఘసంధి |
| 18. | సంజ్ఞాదరలీల | = | సంజ్ఞా | + | ఆదరలీల | = | సవర్ణదీర్ఘసంధి |
| 19. | శిఖాధిరూఢ | = | శిఖా | + | అధిరూఢ | = | సవర్ణదీర్ఘసంధి |
| 20. | కటకాభరణంబులు | = | కటకం | + | ఆభరణంబులు | = | సవర్ణదీర్ఘసంధి |
| 21. | శిలోంఛప్రక్రముల్ | = | శిల | + | ఉంఛప్రక్రముల్ | = | గుణసంధి |
| 22. | కట్టివెట్టి | = | కట్టి | + | పెట్టి | = | గసడదవాదేశ సంధి |
| 23. | పూజచేసి | = | పూజ | + | చేసి | = | గసడదవాదేశ సంధి |
| 24. | అమ్మహాసాధ్వి | = | ఆ | + | మహాసాధ్వి | = | త్రికసంధి |
| 25. | అయ్యాదిమశక్తి | = | ఆ | + | ఆదిమశక్తి | = | యడాగమ త్రికసంధులు |
| 26. | ముత్తైదువ | = | ముత్త | + | ఐదువ | = | అత్వసంధి |

**2. ఈ పాఠములోని కింది సమాసాలకు విగ్రహవాక్యములు రాసి, సమాసనామములు రాయండి.**

| | సమాసపదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|---|
| 1. | మతిహీనులు | – మతి చేత హీనులు | – తృతీయ తత్పురుష |
| 2. | భిక్షాపాత్రంబు | – భిక్ష కొరకైన పాత్రము | – చతుర్థీ తత్పురుష |
| 3. | భిక్షాటనము | – భిక్ష కొరకు అటనము | – చతుర్థీ తత్పురుష |
| 4. | భోజనశాల | – భోజనము కొరకు శాల | – చతుర్థీ తత్పురుష |
| 5. | విప్రగృహవాటికలు | – విప్రగృహముల యొక్క వాటికలు | – షష్ఠీ తత్పురుష |
| 6. | విద్యాగురుడు | – విద్యలకు గురువు | – షష్ఠీ తత్పురుష |
| 7. | ద్వారకవాటము | –ద్వారము యొక్క కవాటము | – షష్ఠీ తత్పురుష |
| 8. | బ్రాహ్మణాంగనలు | – బ్రాహ్మణుల యొక్క అంగనలు | – షష్ఠీ తత్పురుష |
| 10) | బ్రాహ్మణమందిరములు | – బ్రాహ్మణుల యొక్క మందిరములు | – షష్ఠీ తత్పురుష |
| 10) | కోపావేశము | – కోపము యొక్క ఆవేశము | – షష్ఠీ తత్పురుష |
| 11) | శాలాంతరాళము | – శాల యొక్క అంతరాలము | – షష్ఠీ తత్పురుష |
| 12) | బీఱెండ | – బీఱు అయిన ఎండ | – విశేషణ పూర్వపద కర్మదారయం |
| 13) | అనుగుజెలులు | – ప్రియమైన చెలులు | – విశేషణ పూర్వపద కర్మదారయం |
| 14) | పుణ్యాంగన | – పుణ్యమైన అంగన | – విశేషణ పూర్వపద కర్మదారయం |
| 15) | అభీప్సితాన్నములు | – అభీప్సితమైన అన్నములు | – విశేషణ పూర్వపద కర్మదారయం |
| 16) | వనజనేత్ర | – వనజముల వంటి నేత్రములు గలది | – బహుప్రీహి సమాసం |
| 17) | లేవీగె బోడి | – లేదీగ వంటి శరీరము గలది | – బహుప్రీహి సమాసం |
| 18) | అహిమభానుడు | – వేడి కిరణములు గలవాడు | – బహుప్రీహి సమాసం |
| 19) | ముక్కంటి | – మూడు కన్నులు గలవాడు | – బహుప్రీహి సమాసం |
| 20) | మచ్చకంటె | – మత్స్యము వంటి కన్నులు గలది | – బహుప్రీహి సమాసం |
| 21) | శాకాహారులు | – శాకములు ఆహారముగా గలవారు | – బహుప్రీహి సమాసం |

| | | |
|---|---|---|
| 22) కందభోజులు | – కందములు భోజనంగా కలవారు | – బహుబ్రీహి సమాసం |
| 23) చిగురుబోడి | – చిగురువంటి శరీరము గలది | – బహుబ్రీహి సమాసం |
| 24) కమలాసన | – కమలము వంటి ఆసనము గలది | – బహుబ్రీహి సమాసం |
| 25) కాశికానగరము | – కాశి అనే పేరు గల నగరము | – సంభావనా పూర్వపద కర్మధారయం |
| 26) వేదపురాణ శాస్త్రములు | – వేదములును, పురాణములును, శాస్త్రములును | – బహు ద్వంద్వము |
| 27) ఇందు బింబాస్య | – ఇందు బింబము వంటి ఆస్యము కలది | – బహుబ్రీహి సమాసం |
| 28) అర్ఘ్యపాద్యములు | – అర్ఘ్యమును, పాద్యమును | – ద్వంద్వ సమాసం |
| 29) పుష్ప గంధంబులు | – పుష్పమును, గంధమును | – ద్వంద్వ సమాసం |
| 30) క్షుత్పిపాసలు | – క్షుత్తు, పిపాస | – ద్వంద్వ సమాసం |
| 31) మధ్యాహ్నము | – అహ్నము యొక్క మధ్యము | – ప్రథమా తత్పురుషం |
| 32) మోక్షలక్ష్మి | – మోక్షము అనెడు లక్ష్మి | – రూపక సమాసం |
| 33) మూడుతరములు | – మూడైన తరములు | – ద్విగు సమాసం |
| 34) కాశికా పట్టణము | – కాశి అనే పేరు గల పట్టణం | – సంభావనా పూర్వపద కర్మధారయం |

**3. <u>ప్రకృతి – వికృతులు</u>**

| ప్రకృతి | - | వికృతి | ప్రకృతి | - | వికృతి |
|---|---|---|---|---|---|
| శిష్యుడు | – | చట్టు, సిసువుడు | ముఖము | – | మొగము |
| గృహము | – | గీము | బ్రాహ్మణుడు | – | బాపడు |
| విద్య | – | విద్దె | రాత్రి | – | రాతిరి |
| కార్యము | – | కర్జము | లక్ష్మి | – | లచ్చి |
| పుష్పము | – | పూవు, పువ్వు | పట్టణము | – | పట్నము |
| గంధము | – | గందము | వేషము | – | వేసము |
| స్వర్ణము | – | సొన్నము | ఆహారము | – | ఓగిరము |
| పాయసము | – | పాసెము | తపస్వి | – | తపసి, తబిసి |
| బహు | – | పెక్కు | రూపము | – | రూపు |
| భక్తి | – | బత్తి | పంక్తి | – | బంతి |
| విశ్వాసము | – | విసువాసము | శాల | – | సాల |

**<u>నానార్థాలు</u>**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కాయ | : | 1) చెట్టు కాయ | 2) బిడ్డ | 3) అరచేతిలో రాపిడివల్ల ఏర్పడిన పొక్కు |
| 2. | ఇల్లు | : | 1) గృహము | 2) కుటుంబము | 3) స్థానము |
| 3. | గృహము | : | 1) ఇల్లు | 2) భార్య | 3) రాశి |
| 4. | గురుడు | : | 1) తండ్రి | 2) ఉపాధ్యాయుడు | 3) బృహస్పతి |
| 5. | ముఖము | : | 1) మోము | 2) ఉపాయము | 3) ముఖ్యమైనది |
| 6. | బంతి | : | 1) కందుకము | 2) ఒక జాతి పువ్వులచెట్టు | 3) పంక్తి |
| 7. | రూపు | : | 1) ఆకారము | 2) దేహము | 3) కన్నె మెడలో బంగారు నాణెము |
| 8. | గంధము | : | 1) చందనము | 2) గంధకము | 3) సువాసన |
| 9. | కరము | : | 1) చేయి | 2) తొండము | 3) కిరణము |
| 10. | ఫలము | : | 1) పండు | 2) ప్రయోజనం | 3) లాభం |
| 11. | వీధి | : | 1) త్రోవ | 2) వాడ | 3) నాటక భేదము |
| 12. | లక్ష్మి | : | 1) రమ | 2) సిరి | 3) మెట్టదామర |

**<u>పర్యాయపదాలు:</u>**

1. అంగన : 1) వనిత 2) స్త్రీ 3) మహిళ

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2. | ఇల్లు | : | 1) గృహము | 2) భవనము | 3) మందిరము |
| 3. | పుష్పము | : | 1) పువ్వు | 2) కుసుమము | 3) ప్రసూనము |
| 4. | గంధము | : | 1) చందనము | 2)మలయజము | 3) గంధసారము |
| 5. | నెయ్యి | : | 1) ఆజ్యము | 2) ఘృతము | 3) నేయి |
| 6. | ముఖము | : | 1) వదనము | 2) ఆననము | 3) మొగము |
| 7. | గొడుగు | : | 1) ఛత్రము | 2) ఆతపత్రము | 3) ఖర్పరము |
| 8. | బ్రాహ్మణుడు | : | 1) భూసురుడు | 2) విప్రుడు | 3) ద్విజుడు |

**<u>వ్యుత్పత్త్యర్థాలు:</u>**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | వనజనేత్ర | (వ్యు) | : | పద్మముల వంటి కన్నులు కలది. (స్త్రీ) |
| 2. | లేఁదీగ బోడి | (వ్యు) | : | లేత తీగ వంటి శరీరం కలది. (స్త్రీ) |
| 3. | అతిథి | (వ్యు) | : | తిథి సమయములు లేకుండా వచ్చేవాడు. (అతిథి) |
| 4. | పురంధ్రి | (వ్యు) | : | గృహమును ధరించునది. (గృహిణి) |
| 5. | అహిమభానుడు | (వ్యు) | : | చల్లనివి కాని కిరణములు గలవాడు. (సూర్యుడు) |
| 6. | ముక్కంటి | (వ్యు) | : | మూడు కన్నులు కలవాడు.(శివుడు) |
| 7. | పంచజనుడు | (వ్యు) | : | ఐదు భూతములచే పుట్టబడేవాడు. (మనిషి) |
| 8. | పార్వతి | (వ్యు) | : | పర్వతము యొక్క పుత్రిక. (గౌరి) |
| 9. | పారాశర్యుడు | (వ్యు) | : | పరాశర మహర్షి యొక్క కుమారుడు. (వ్యాసుడు) |
| 10. | వ్యాసుడు | (వ్యు) | : | వేదములను విభజించి ఇచ్చినవాడు. (వ్యాసమహర్షి) |

* * *